www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 30 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ వైశాఖ బహుళ ఏకాదశి

15-21 మే 2023

వెల : ₹15/-



## మన్ కీ బాత్

# మోదీ గుండె లయ


వంద ప్రసారాలు పూర్తి చేసుకున్న ఈ కార్యక్రమం ప్రధాని దృష్టిలో ఓ ఆధ్యాత్మిక ప్రయాణం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక




# వేసవి వెన్నెల



దేవభూమిగా చెప్పే కేరళలో సంప్రదాయాలకు, ఆలయ కళా సంపదకు లోటు ఉంటుందా! అక్కడ జరిగే ప్రతి ఉత్సవం ఒక అద్భుతం. ఏప్రిల్, మే మాసాలలో జరిగే పూరమ్ ఉత్సవం కూడా అలాంటిదే. పూరమ్ అంటే ఆలయం. ఈ ఉత్సవం త్రిసూర్‌లోని వదుక్కనాథన్ స్వామి ఆలయంలో నిర్వహిస్తారు. వేసవికాల కోతల పండుగ అని కూడా అంటారు. ఒక వారం పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఆలయంతో పాటే చుట్టుపక్కల ఉండే మరొక పది ఆలయాలలో కూడా ఉత్సవాలు నిర్వహిస్తారు. అక్కడి ప్రజానీకం రెండు బృందాలుగా ఏర్పడి ఏనుగుల ప్రదర్శన, బాణసంచా పేలుళ్లు పోటాపోటీగా నిర్వహిస్తారు. ఈ పండుగను భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా కూడా చెబుతారు. పండుగ హిందువులదే అయినా అన్ని మతాలవారు పాల్గొంటారు.






ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక
మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.
రండి.. జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా చేరుదాం! చేర్పిద్దాం!!

## పాఠకుల విన్నపం మేరకు

## జాగృతి చందా పెంపు ముందు ప్రకటించినట్లు

## 2023 ఏప్రిల్ 1 నుండి కాకుండా 2023 జూన్ 1 నుండి అమలులోకి వస్తుంది. కనుక ఏప్రిల్, మే మాసాలలో జాగృతి చందా కట్టేవారికి పాత రేట్లే (1 సం. రూ. 650/-, 5 సం.ల రూ. 3000/-) వర్తిస్తాయి.

ఇట్లు:
కుర్రా దుర్గారెడ్డి,
అసోసియేట్ ఎడిటర్

జూన్ 1 నుండి..

| ఒక సంవత్సర చందా | విడి ప్రతి | ఐదు సంవత్సరాల చందా |
|---|---|---|
| రూ.850/- | రూ.20/- | రూ.4000/- |

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyd- 27. Ph : 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : సిహెచ్. కుమార్

వేదిక ఏదైనా కశ్మీర్ సమస్యను లేవనెత్తడం పాకిస్తాన్‌కు ఉన్న దీర్ఘరోగం. ఆ ధోరణి అంతర్జాతీయ దౌత్య మర్యాదలకు వ్యతిరేకమే అయినా సిగ్గుపడదు. కశ్మీరీల హక్కులను భారత్ కాలరాస్తున్నదని గగ్గోలు పెట్టడమే దాని ధ్యేయం. తాజాగా 370 అధికరణ రద్దు మహాపరాధం అంటూ కొత్త పల్లవి అందుకుంది. మే 4,5 తేదీలలో గోవాలో జరిగిన షాంఘై సహకార వ్యవస్థ సమావేశాలలోనూ పొరుగు దేశానిది ఇదే పోకడ. ఇదే అదనుగా భారత విదేశ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ పాక్ 'చేదు వాస్తవాలను గమనించేటట్టు' చేశారు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ ముఖం వాచేటట్టు ఆ ప్రతిస్పందన ఉంది. 'పాకిస్తాన్‌తో భారత్ చర్చించే విషయం ఏదైనా ఉన్నదీ అంటే, అదొక్కటే- ఆక్రమిత కశ్మీర్ నుంచి పాకిస్తాన్ ఎప్పుడు ఖాళీ చేస్తుంది? అసలే పాకిస్తాన్ విశ్వసనీయత ఆ దేశ విదేశీ మారక నిల్వల కంటే వేగంగా తరిగిపోతోంది' అనీ చురక వేశారు జైశంకర్.

మోదీ మీద బిలావల్ నోరు పారేసుకోవడం వల్ల 2020లో ఇక్కడ తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమైనాయి. కాబట్టి బిలావల్‌తో దౌత్యం అంటే పాకిస్తాన్ పిల్లిని చంకనపెట్టుకుని వచ్చినట్టే. గోవా సమావేశాల సమయంలోనే రాజౌరీలో భద్రతాదళాల మీద ఉగ్రవాద దాడి జరిగింది. ఐదుగురు జవాన్లు అమరులయ్యారు. ఇవన్నీ భారత విదేశాంగమంత్రి దృష్టిని దాటి పోవు. కరచాలనం సహా పాకిస్తాన్ విదేశాంగమంత్రితో జైశంకర్ ఆచితూచి వ్యవహరించారు. 370 అధికరణ రద్దు ఇక చరిత్ర పుటలలో అంశమని జైశంకర్ బల్లగుద్ది చెప్పారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్ అంతర్భాగమేనని పునరుద్ఘాటించారు. కాస్త మేలుకొని చేదెక్కుతున్న వాస్తవాలను గమనించుకుంటే మంచిదని కూడా బిలావల్‌కు జైశంకర్ చెంప చెళ్లుమనే విధంగానే తగిలించారు. ఉగ్రవాదానికి బలైనవారు ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్నవారితో ఉగ్రవాదం గురించి చర్చించలేరని తీవ్రంగానే హెచ్చరించారు. జి20 సమావేశాలు జమ్ములో నిర్వహించడం గురించి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పడం ఏమిటి? జమ్ముతో ఆ దేశానికేమిటి సంబంధం? అని కూడా జైశంకర్

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ వైశాఖ బహుళ ఏకాదశి

**లోపలి పేజీలలో...**




ముఖపత్ర కథనం
**మన్ కీ బాత్**
**మోదీ గుండె లయ**
6లో



జాతీయం
**పట్టుతప్పిన పవార్ 'రాజీనామా'స్త్రం**
12లో



ధారావాహిక నవల
**వరాహమిహిర** (ముగింపు)
– పాలంకి సత్య
21
20లో

# జాగృతి

## సంపాదకీయం

నిలదీశారు. గోవా సమావేశాలు ముగిసిన వెంటనే చైనా విదేశాంగ మంత్రి కిన్ గంగ్ పాకిస్తాన్‌లో వాలిపోయారు. కశ్మీర్ సమస్యను ఐక్యరాజ్య సమితి చార్టర్ మేరకు పరిష్కరించుకోవాలని అక్కడ నుంచి ఒక ఉచిత సలహా పడేశారు. ఇది చాలు, జైశంకర్ ప్రకటన ఆ రెండు దేశాలను ఎంత కుదిపిందో చెప్పడానికి.

కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడం, 370 అధికరణను పునరుద్ధరించడం వంటి చర్యలు చేపడితే తప్ప పాకిస్తాన్ భారత్‌తో చర్చలకు అంగీకరించలేదని బిలావల్ ఈ సమావేశాలలో చెప్పడం వింతల్లో కెల్లా వింత. 2011లో నాటి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి హీనా రబ్బాని ఖర్ భారత్‌కు వచ్చారు. ఆమె

# పదునెక్కవలసిన ప్రశ్న

వచ్చిన పుష్కరం తరువాత జరిగిన బిలావల్ పర్యటన ఆ లోటును కాస్త కూడా తీర్చేదిగా లేదు. పొరుగు దేశంతో భారత్ చర్చలకు ప్రతిపాదించినదెప్పుడు? అందుకే బిలావల్ అధిక ప్రసంగానికి మన విదేశాంగమంత్రి జైశంకర్ అంత దీటుగా స్పందించవలసి వచ్చింది. సరిహద్దు తీవ్రవాదంతో సహా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ప్రతిఘటిస్తేనే భారత్ చర్చల గురించి ఆలోచిస్తుందని మళ్లీ స్పష్టం చేయవలసి వచ్చింది.

కశ్మీర్ అంశం లేవనెత్తితే పాకిస్తాన్‌లో ఇరకాటంలో పడక తప్పని పరిస్థితిని కొద్దికాలం క్రితమే మన ప్రభుత్వాధినేతలు సిద్ధం చేసుకున్నారు. 1947 తరువాత జరిగిన తప్పిదాలను సరిదిద్దడం తమ ప్రభుత్వ ప్రాథమ్యాలలో అగ్రస్థానంలో ఉన్నదని బీజేపీ–ఎన్డీయే ప్రభుత్వం బాహాటంగానే ప్రకటిస్తున్నది. అందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి భారత్‌లో అంతర్భాగం చేయడం కూడా ఒకటి. ఈ అంశానికి మోదీ సర్కార్ 2.0లో మరింత ప్రాధాన్యం కనిపిస్తుంది. 2019 నుంచి కూడా పలువురు కేంద్రమంత్రులు ఆ విషయం మీద స్వరం పెంచారు కూడా. 2019 సెప్టెంబర్‌లో ఐక్య రాజ్యసమితి సమావేశాలకు కాస్త ముందు మన విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ విషయం చెప్పారు. ఏదో ఒకరోజు ఆక్రమిత కశ్మీర్ భారత్ అధికార పరిధిలోకి వస్తుందని అన్నారు. ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనన్న మన వైఖరిలో మార్పేమీ లేదని తెగేసి చెప్పారు. తరువాత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా ఇదే అంశాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. ప్రధాని కార్యాలయ వ్యవహారాల సహాయమంత్రి జితేంద్ర సింగ్ మే నెల ఒకటో తేదీన ఈ విషయం పునరుద్ఘాటించారు. ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవడం, భారత్‌లో విలీనం చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రాథమ్యాల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పారు. లండన్‌లో ఉన్న కశ్మీరీ విద్యార్థులు, సామాజిక బృందాలను ఉద్దేశించి అక్కడ మాట్లాడుతూ ఈ విషయం చెప్పారాయన. ఆ ముహూర్తం ఎంతో దూరంలో లేదని కూడా ఆయన తేల్చి చెప్పడం గమనించదగిన అంశమే. దీనిని జితేంద్రసింగ్ తన అధికార పర్యటనలో చెప్పడం విశేషం. 370 అధికరణ రద్దుతో కశ్మీరీలమన్న భావన స్థానికులలో అంకురించిందని, సమానావకాశాలు అందుబాటులోకి వచ్చాయని కూడా ఆయన చెప్పారు.

ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగం చేయడంతో మాత్రమే సర్దార్ పటేల్ సంస్థానాల విలీనం మహా యజ్ఞానికి పరిపూర్ణత చేకూరుతుంది. ఐక్య రాజ్యసమితి నిస్సహాయత, కొన్ని మన రాజకీయ పార్టీల బుజ్జగింపు ధోరణి ఆ సమస్యను ఏడున్నర దశాబ్దాలుగా నానబెడుతూ వచ్చాయి. ఖండిత కశ్మీర్ నుంచి భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికై వచ్చిన శాసనసభ్యుల కోసం జమ్ముకశ్మీర్ శాసనసభలో అట్టేపెట్టిన స్థానాలు త్వరలోనే భర్తీ అవుతాయని మనసారా ఆశిద్దాం. అందుకే ఆక్రమిత కశ్మీర్ నుంచి పాకిస్తాన్ ఎప్పుడు ఖాళీ చేస్తుందన్న ప్రశ్న ఇంకా పదునెక్కాలి. ★

15 మే 2023, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**రాతిలో విత్తు**

– భమిడిపాటి గౌరీశంకర్





| | | |
|---|---|---|
| జీవోల గుట్టు...నిధులు హాంఫట్ (తెలంగాణ) | – | 14 |
| అటకెక్కిన హామీ.. ఏరులై పారుతున్న మద్యం (వేదిక) | – | 16 |
| ప్రగతి పల్లవిస్తే ఉగ్రవాదం ఉదాయిస్తుంది (అంతర్జాతీయం) | – | 24 |
| 'పవని' కథన కుతూహలం (మహిళ) | – | 26 |
| 'ది కేరళ స్టోరీ' కథ కాదు, వాస్తవం (వివాదం) | – | 28 |
| బ్యాలెట్ మాటున హిందూత్వ మీదకి బులెట్లు (చర్చ) | – | 34 |
| మల్ల'యుద్ధమా'? రాజకీయమా? (క్రీడ) | – | 43 |
| రొటీన్ పోలీస్ డ్రామా 'ఉగ్రం'! (సినిమా) | – | 50 |



**దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమం ప్రధాని నరేంద్రమోదీ ఆకాశవాణి ప్రసంగం 'మన్ కీ బాత్' (మనసులో మాట). గత ఏప్రిల్ 30 నాటికి వందో ఎపిసోడ్ పూర్తిచేసుకోవడం ప్రతి ఒక్కరికి ఆసక్తి కలిగించే అంశం. నిజం చెప్పాలంటే మోదీ నిర్వహించిన ఈ కార్యక్రమం సమైక్యంగా ముందుకు సాగడం వల్ల కలిగే ఆత్మవిశ్వాసాన్ని ప్రజలకు తెలియజేయడమే కాదు 'కలిసి ముందుకు సాగడం' అనే జాతి ధర్మాన్ని గుర్తుచేసింది. 'చరైవేతి... చరైవేతి' (నిరంతరం ముందుకు సాగడం) అనేది మన స్వధర్మం. ఉమ్మడిగా ముందుకు సాగితే సాధ్యంకానిది ఏమీ ఉండదనేది భారతీయ సనాతన ధర్మం చెబుతున్న సత్యం.మన్ కీ బాత్ ప్రధాని దృష్టిలో ఒక 'ఆధ్యాత్మిక ప్రయాణం'.**



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

భగవంతుడిని పూజించినప్పుడు ఆయన పాదాల వద్ద ప్రసాదాన్ని ఉంచుతాం. అదేవిధంగా 'జనతా–జనార్దన్' అనే భగవానుడి పాదాల వద్ద ఈ 'మన్ కీ బాత్' ప్రసాదం వంటిదే అన్నది మోదీ అభిప్రాయం! వ్యష్టి జీవనశైలిలో ఆధ్యాత్మికత, సుస్థిరతల సాధనకు అవసరమైన సాంస్కృతిక నేపథ్యం ఇందులో ఇమిడి ఉంది. మన సాంస్కృతిక మూలాలను 21వ శతాబ్దంలో పునరుజ్జీవింపజేసిన శక్తిమంతమైన సాధనంగా దీన్ని చెప్పవచ్చు. ప్రధాని మాటల్లో చెప్పాలంటే మన్ కీ బాత్ ఒక దండలోని దారం వంటిది. పూసలను, పూలను ఒక్కటొక్కటి గుచ్చడానికి దారమే ఆధారం. ఆయన ప్రతి ఎపిసోడ్‌లో వివరించిన సేవా స్ఫూర్తి, దేశంలోని పౌరుల సామర్థ్యాలు ఆ దండలోని పూసలు! ఆరోగ్యకరమైన, సౌభ్రాత్రంతో కూడిన దృఢమైన సమాజం కోసం ప్రధాని ఎంచుకున్న మార్గమిది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఎపిసోడ్‌ల ద్వారా నరేంద్ర మోదీ కేవలం ఒక ప్రధానిగా కాకుండా ఒక కుటుంబ పెద్దగా భావాలు పంచుకుంటున్నట్టు, విషయావగాహన కలిగిస్తున్నట్టు ఉంటుంది. ఈ ఎపిసోడ్లలో ఎంచుకున్న అంశాలు సమాజాన్ని చైతన్య పూరితం చేయడానికి దోహదం చేసేవే. ఇన్ని

# మన్ కీ బాత్

# మోదీ గుండె లయ

ఎపిసోడ్‌లలోనూ మోదీ ఎప్పుడూ రాజకీయాలను, సున్నితమైన అంశాలను ప్రస్తావించకపోవడం ఆయనలోని రాజనీతిజ్ఞతకు నిదర్శనం.

## ఐక్యరాజ్య సమితిలో ప్రసారం

ఈ వందో ఎపిసోడ్‌ను న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితిలో ప్రత్యక్ష ప్రసారం చేయడం నిజంగా చరిత్రాత్మకం. సమితి ట్రస్టీషిప్ కౌన్సిల్ ఛాంబర్‌లో దీన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. భారత్‌లోనే కాకుండా 150 దేశాల్లో ఇది ప్రసారమైంది. మన్‌కీ బాత్‌ను 52 భాషల్లో అనువదించడానికి ప్రసారభారతి చర్యలు తీసుకుంది. మన దేశంలో ఆకాశవాణితో పాటు దూరదర్శన్ 34 ఛానళ్లు, మరో వంద ప్రైవేటు ఛానళ్లు దీన్ని ప్రత్యక్ష ప్రసారం చేశాయి. మన్ కీ బాత్ ప్రారంభం నుంచి దేశ సమైక్యత, సమగ్రతను పెంపొందించేందుకు ఉపయోగపడిందనే చెప్పాలి. నరేంద్ర మోదీ చెప్పినట్టు ఇది కేవలం విశ్వాసం, ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాదు ఇతరులలోని మంచి లక్షణాలను తెలుసుకొనే ఉత్తమ మాధ్యమం కూడా.

## సరికొత్త నాయకత్వ శైలి

ప్రజాస్వామ్య సుస్థిరతకు ఇటీవల 'సోషల్ కేపిటల్' భావన ముందుకు వచ్చింది. ఇది ఎంతగా ముందుకు వచ్చిందంటే ఇప్పటివరకు ప్రజాస్వామ్య పనితీరుకు ప్రధానమైందిగా పరిగణిస్తున్న 'లీడర్‌షిప్ కేపిటల్'ను కూడా వెనక్కి నెట్టేసింది. లీడర్‌షిప్ కేపిటల్ అంటే నాయకుల్లోని సామాజిక సమస్యలను పరిష్కరించే సామర్థ్యం. అయితే మన్ కీ బాత్ ద్వారా నరేంద్ర మోదీ అనుసరిస్తున్న పరస్పర ప్రభావశీలక రాజకీయ నాయకత్వ శైలి ఇతరత్రా రాజకీయ నాయకత్వ నమూనాలకు భిన్నం. ముఖ్యంగా మీడియా అత్యంత చురుగ్గా ఉన్న నేటికాలంలో, ప్రజాకర్షక విధానాలకే ప్రాధాన్యమిస్తున్న రాజకీయ నమూనాలను తోసిరాజన్న వినూత్న పద్ధతి ఇది. అంతేకాదు 'ప్రేరణాత్మక భాషా సిద్ధాంతాన్ని' (ఎంఎల్‌టీ– మోటివేటింగ్ లాంగ్వేజ్ థియరీ)ను మోదీ ఉపయోగిస్తున్న తీరుకు మన్ కీ బాత్ అద్భుతమైన ఉదాహరణగా నిలిచిపోతుంది. ఈ ప్రేరణా భాషను సమయానుకూలంగా ఎప్పటికప్పుడు అవసరమైన రీతిలో వివిధ కోణాల్లో ఉపయోగించడానికి మన్ కీ బాత్ నరేంద్రమోదీకి ఒక గొప్ప ఉపకరణంగా మారింది. ఇక్కడ మాత్రమే కాదు, అవసరమైన ప్రతిచోట ఆయనలోని ఈ నైపుణ్య ప్రయోగ సామర్థ్యం ఒక మహత్వ ఉత్ప్రేరకంగా పనిచేసి సమర్థుడైన జాతీయ నాయకుడిగా నిలబెట్టింది.




మన్నవ వారి ఆహ్వానాన్ని మన్నించి చి.ల.సౌ. అపరాజిత, చి. ధీరజ్‌ల వివాహానికీ,
మేమిచ్చిన విందుకూ హాజరై నవదంపతులను అక్షితలతో, ఆశీఃప్రసూనాలతో
నిండైన మనసుతో దీవించిన బంధువులకు, పెద్దలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
అందరికీ మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు..

మన్నవ శ్రావణ్‌కుమార్, త్రివేణి
న్యాయవాది
రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ మజ్దూర్‌సంఘ్, ఆం.ప్ర.



కేసీ మోహన్
తమిళనాడు



ఎస్‌కే మంజు
కేరళ



చంద్రకిశోర్ పాటిల్
మహారాష్ట్ర



రవిదాస్
జార్ఖండ్



జావెద్ అహ్మద్
కశ్మీర్

# సామాన్య ప్రజల

దేశ నిర్మాణం, సమాజ పురోగతిలో సాధారణ ప్రజల భాగస్వామ్యాన్ని మోదీ తన కార్యక్రమంలో తప్పనిసరిగా ప్రస్తావించి ప్రశంసించేవారు. వ్యక్తులు, బృందాలు సాధించిన ఎన్నో విప్లవాత్మకమైన విజయాలను ఆయన ఇందులో పరిచయం చేశారు. ఆయన ప్రస్తావించిన తరువాత ఆ విజయాలు ఎంత ఘనమైన దేశ ప్రజలకు మరింత స్పష్టంగా తెలిసేవి. తమిళనాడులో వెల్లూరు దగ్గర నాగ్ అనే నదిని క్షాళన చేయడానికి స్థానికులు చేసిన కృషినే కాదు, 2021లో జేలం జిల్లాలోని నూన్ నదిని క్షాళన చేయడానికి గ్రామస్థులు చేసిన కృషిని కూడా దేశం దృష్టికి తీసుకువెళ్లారు. తంజావూరు బొమ్మలు అక్కడి పేదల కష్టాలను ఎలా తీర్చాయో ఒకసారి పరిచయం చేశారు. తమిళనాడుకు చెందిన కేసీ మోహన్ ఒక సెలూన్ అధిపతి. కరోనా కాలంలో ఆయన తన జేబులో నుంచి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి బాధితుల ఆకలి బాధ తీర్చారు. గోదావరిలో చెత్తను తొలగించే పనిని చేపట్టిన నాసిక్ వాసి చంద్రకిశోర్ పాటిల్‌ను, కశ్మీర్‌లోయలో పిల్లల చదువుల కోసం కృషి చేసిన జావెద్ అహ్మద్‌ను, నీటి సంరక్షణ కోసం పాటు పడిన హజారీబాగ్ సామాజిక సేవా కార్యకర్త దిలీప్ కుమార్ రవిదాస్‌ను మోదీ తన కార్యక్రమంలో ప్రశంసించారు.

ప్రజల కోసం 100 మరుగుదొడ్లు నిర్మించిన దిలీప్ సింగ్ మాలవీయను ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. దినసరి కూలితో బతికే దిలీప్

## మొదటి 'మనసులో మాట' 2014లో

'మనసులో మాట'ను మొట్టమొదటిసారి ఆకాశవాణి ద్వారా వినిపించింది అక్టోబర్ 3, 2014న. ఆరోజు విజయదశమి పర్వదినం. అప్పటినుంచి ఇప్పటివరకు మన్‌కీ బాత్ ప్రతి నెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమవుతూ వస్తోంది. ప్రధాని తన వరుస ప్రసంగాల్లో ప్రత్యేక నైపుణ్యాలు, సామర్థ్యాలు కలిగిన 500 మంది భారతీయుల గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం 'మన్ కీ బాత్' దేశంలోని 23 భాషల్లో, 29 మాండలికాల్లో అనువాదం అవుతున్నదంటే ఇది జన బాహుళ్యంలోకి ఎంతగా చొచ్చుకుపోయిందో చెప్పాల్సిన పనిలేదు. ఈ మన్ కీ బాత్‌లో ప్రజలకే ప్రాధాన్యం. దేశంలో విస్తారమైన సామాజిక వేదికను చేరడానికి ఉపయోగ పడిన 'బ్రహ్మాస్త్రం'! ఒక్కమాటలో చెప్పాలంటే ఒక దేశ నాయకుడు ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించే 'నివేదిక'! ప్రభుత్వం కాలానుగుణంగా తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, అందుకు కారణాలను ప్రజలకు వివరించడానికి మన్ కీ బాత్ ఒక మాధ్యమంగా ఉపయోగపడింది. మన్ కీ బాత్ ఇంతగా విజయం సాధించడానికి కారణం, వివిధ రంగాల్లో వ్యక్తులు సాధించిన విజయాలను వివరించడం ద్వారా మోదీ ప్రజల్లో ప్రేరణ కలిగించడానికి యత్నించడం. ఇది మన జాతి శ్రేష్ఠత స్థాయి ఏ విధంగా ఉన్నదనేది ప్రజల్లో అవగాన కలిగించింది. ఇందులోని మరో ముఖ్యాంశం– ప్రాంతీయ క్రీడలు, పర్యాటకం, వ్యవసాయం, పురస్కారాలను ప్రస్తావించి, మన్నించడం. దీనివల్ల నిర్లక్ష్యానికి గురైన ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించడానికి వీలుకలిగింది. మన్ కీ బాత్‌లో ప్రధాని పండుగలు, కళారూపాలు, వారసత్వం, ప్రదేశాలు, ప్రజలు, గొప్ప వ్యక్తుల గురించి ప్రస్తావించడం ద్వారా సాంస్కృతిక ఔన్న త్యాన్ని తెలియజెప్పడానికి యత్నించారు. తన వందో ఎపిసోడ్ లో లక్షద్వీపాలకు చెందిన కుమ్మెల్ సోదరుల ఛాలంజెర్స్ క్లబ్, కర్ణాటకలో కావెంశ్రీ కళాచేతన మార్చ్‌ల గురించి ప్రస్తావించారు. మన్ కీ బాత్‌ల్లో 300 సార్లు సాంస్కృతిక అంశాల ప్రస్తావన ఉంది.




ప్రజల జీవనశైలి, వ్యాధులు, వాతావరణ మార్పులు, ఆహార నిర్వహణ, నైరాశ్యం, మానసికా రోగ్యం, డిజిటల్ ఎకానమీ, స్వచ్ఛభారత్ మిషన్,


దిలిప్‌సింగ్ మాలవీయ
మధ్యప్రదేశ్


సేంజె షెర్పా
సిక్కిం


వికాస్ ఠాకూర్
హిమాచల్ ప్రదేశ్



సాయి ప్రణీత్
ఆంధ్రప్రదేశ్


కామె గౌడ
కర్ణాటక

# అసామాన్య సేవలకు ప్రశంస

వృత్తికి తాపీ మేస్త్రి. ఎవరైనా ఇటుకలు, సిమెంట్ వంటివి సమకూర్చుకుంటే ఉచితంగా మరుగుదొడ్డిని నిర్మించి ఇచ్చాడు. సిక్కింలోని సోంగో సరస్సును శుభ్రం చేసే పనిని చేపట్టిన సేంజె షెర్పాను, కేవలం వాతావరణ సూచనను అందరికీ తన వెబ్‌సైట్ ద్వారా నిత్యం అందించిన సాయి ప్రణీత్ (ఆంధ్రప్రదేశ్), తన గ్రామంలో బహిరంగ మల విసర్జన లేకుండా చేసిన జవాన్ వికాస్ ఠాకూర్ (హిమాచల్ ప్రదేశ్)ను కూడా ప్రధాని తన కార్యక్రమంలో పరిచయంచేశారు. వికాస్ గ్రామ పంచాయతీలతో మాట్లాడి మరుగు దొడ్లు నిర్మింప చేశారు. తన వంతుగా రూ. 57,000 విరాళం కూడా ఇచ్చాడు. కర్ణాటకలోని మాండ్యా ప్రాంత వాసి కామె గౌడ ఏనిమిది పదుల వయసు ఉన్న రైతు. ఇతడు పశువులను మేతకు తీసుకువెళ్లి అవి మేత మేస్తుండగా చిన్న చిన్న చెరువులు తవ్వే పని చేసేవాడు. అతడు తవ్విన 16 చెరువులతో అక్కడ నీటి కొరత తీరింది. ఈయన గురించి కూడా ప్రధాని మన్ కి బాత్‌లో ప్రస్తావిం చారు. వీరందరూ సామాన్య ప్రజలు. ఉన్నత విద్యావంతులు కాదు. కోటీశ్వరులు అసలే కాదు. అయినా సమాజం పట్ల తమ బాధ్యతను నిస్వార్థంగా చేశారు. అదే ప్రధాని మనసును దోచింది. ★

ఆత్మనిర్భర్ భారత్, ఆజాదీకా అమృత్ మహోత్సవ్, బాలికల విద్య, సాధికారత, సాంకేతికతలో యువత పాత్ర, నీటి సంరక్షణ, పరీక్షల వత్తిడిని అధిగ మించడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, రోడ్డు భద్రత, మత్తు మందుల నిరోధం, ఆర్థిక సమ్మిళితత్వం, విభిన్న ప్రభుత్వ పథకాలు, విధానాల వంటి అంశాలను ఎంపిక చేసుకున్నారు. సాధారణ భారతీయులు సాధించిన అద్భుత విజయాలను ప్రస్తావిస్తూ, సామాజిక చైతన్యం కలిగించడమే ప్రధాన లక్ష్యంగా ఇది సాగింది.మన్ కీ బాత్ ఎపిసోడ్‌లలో 15% నుంచి 20% వరకు సమయం సాంస్కృతిక అంశాల ప్రస్తావనే ఉండటం గమనార్హం. రోజువారీ జీవన అంశాల ద్వారా పౌరులతో అనుసంధాన మయ్యేం దుకు, వారిలో తమ సాంస్కృతిక మూలాల విష యంలో ఆసక్తిని పునరుజ్జీవింపజేసేందుకు ఇదెంత గానో ఉపయోపడింది. ఇంతేకాదు, శ్రోతలను జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాల్లో ప్రజలను భాగస్వాములను చేయడం ఆయన ప్రత్యేకత. అంతే కాదు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడంలో ఇదొక మూలస్తంభంగా మారిందంటే అతిశయోక్తి కాదు.

**ప్రస్తావించిన అంశాలు**

మన్ కీ బాత్‌లో ప్రస్తావించిన అంశాలు ఎంచుకొన్న తీరు మోదీ నైశిత్యం, వైశాల్యం చాటుతాయి. మహిళలు, యువత, రైతులు వంటి అన్ని రకాల సామాజిక వర్గాలను ప్రస్తావించారు. త్రిపురలోని పనస పండు ప్రత్యేకత గురించి (77వ ఎడిషన్ మే30, 2021), తమిళనాడుకు చెందిన గిరిజన మహిళలు పర్యావరణ హితమైన మట్టి కప్పులను తయారుచేస్తున్న అంశాన్ని (94వ ఎడిషన్ అక్టోబర్ 30, 2022), యూరప్‌లో ఆంటోనియట్టా రోజీ ఏవిధంగా యోగాను బహుళ ప్రచారంలోకి తీసుకొచ్చిందీ (54వ మన్ కీ బాత్ ఎపిసోడ్)లో మోదీ వివరించారు. జపాన్‌కు చెందిన ప్రముఖ చలనచిత్ర నిర్మాతలు కెన్‌జి యోషీ–జీ, మాట్సువో–జీలు జపాన్ భాషలో రామాయణంపై పలు ప్రకారం



## ‘మోదీ మాటతో పునరంకితమవుతున్నాను’

పడిలేస్తున్న ఏటికొప్పాక లక్కబొమ్మల పరిశ్రమ స్థిరంగా ఉండాలంటే పూర్తిస్థాయి హస్తకళల శిక్షణాలయం అవసరం. దీనివల్ల ఆదరణతోపాటు కొత్త తరానికి జీవనోపాధి లభిస్తుంది. నైపుణ్యం పెరుగుతుంది. ప్రపంచ పటంలో భారతీయత సత్తాచాటుకోవచ్చు. ఇప్పటికే మేం ‘సృజన’ పేరిట ఏడాదికి ఒకసారి వర్క్‌షాప్‌ను నిర్వహించుకుంటున్నాం. భారతీయ కళలను తర్వాత తరానికి పరిచయం చేయాలంటే ప్రభుత్వాల సహకారం అవసరం. కులవృత్తులను గౌరవించే సంప్రదాయం పటిష్టం కావాలి. బొమ్మల విక్రయాలు 2007లో మందగించడంతో సంతోషంగా ఉన్న కళాకారులు కొంత డీలా పడ్డారు. ఇప్పుడు ఆన్‌లైన్ అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ నాతో మాట్లాడడంతో కొండంత ధైర్యం వచ్చింది. నాలుగైదు తరాల నుంచి ఇక్కడి కళాకారులకు కూడుపెడుతున్న లక్కబొమ్మల పరిశ్రమను ఎలాగైనా నిలుపుకోవాలని దృఢ నిశ్చయానికి వచ్చాను.

**– చింతలపాటి వెంకటపతిరాజు (ఏటికొప్పాక), జాగృతి 2020 దీపావళి ప్రత్యేక సంచిక నుంచి**

# పేరు ఎలా పెట్టారు?



'మనసులో మాట' చరిత్ర సృష్టించింది. మాటల కందని విజయమైంది. తనకు ఆకాశవాణి మధ్యమం ద్వారా సాటి భారతీయులతో మాటామంతీ జరపాలన్న ఒక కోరికను నరేంద్ర మోదీ ప్రధాని పదవిని చేపట్టిన కొన్ని వారాలకే వ్యక్తం చేశారు. సెప్టెంబర్‌లో ఆయన మదిలోకి వచ్చిన ఆలోచనకు ఆకృతిని ఇవ్వడానికి గుజరాత్ నుంచి వచ్చి ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఒక బృందం నడుం కట్టింది. మొదట ఎలాంటి పేరు పెట్టాలన్న మథనం జరిగింది. అది దేశమంతటినీ కదిలించాలి. పీఎంకే సాథ్, వార్తా మోదీ, మోదీ వాణి ఇలా కొన్ని పేర్లు అనుకున్నారు. కానీ తృప్తి కలిగించలేదు. ఆఖరికి మోదీనే సంప్రతించాలని అనుకున్నారు. చాలా ప్రశాంతంగా దాని కోసం అంత ఆలోచన ఎందుకు సాధారణమైన పేరు పెడితే చాలు అన్నారు. అలా అటు ప్రధాని హోదాని గాని, ప్రభుత్వ జాడ గాని లేకుండా మన్ కీ బాత్ అన్న పేరు వచ్చింది. మళ్లీ వారంలో ఏ రోజున ఏ సమయానికి ప్రసారం కావాలన్న అంశం మీద చర్చ జరిగింది. అంతిమంగా ఆదివారం, ఉదయం 11 గంటలకు ప్రసారం చేయాలని అనుకున్నారు. అలాగే నెలకి ఒకసారి మాత్రమే అని కూడా నిర్ణయించారు. అన్నీ నిర్ణయించాక అనుకున్నట్టు ఆ సెప్టెంబర్‌లో తొలి మన్ కీ బాత్ ప్రసారం కాలేదు. చైనా అధ్యక్షుడి పర్యటన ఖరారు కావడం వల్ల, మోదీ అమెరికా పర్యటనల కారణంగా అంతా హడావిడి అయింది. అంతిమంగా అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ ఆరంభమైన తరువాత మరునాడు విజయదశమికి మన్ కీ బాత్ మొదటి కార్యక్రమం ప్రసారమైంది. ఈ కార్యక్రమాన్ని 2018-2020 మధ్య ఆరు నుంచి 14 కోట్ల మంది విన్నారు. 2014లో ఈ కార్యక్రమం ఆరంభమైన తరువాత ఆకాశవాణికి లభించిన ఆదాయం రూ. 33.16 కోట్లు. ఈ కార్యక్రమం కోసం చేసిన వ్యయం 7.29 కోట్లు. 2017-18 మధ్య మన్ కి బాత్‌తో అత్యధికంగా 10.64 కోట్ల రూపాయల ఆదాయం లభించింది.

తన తొలి కార్యక్రమంలో మోదీ ఖాదీ ధరించవలసిందని దేశానికి విజ్ఞప్తి చేయడం విశేషం. దేశంలో కొవిడ్ 19 వంటి మహమ్మారి విజృంభించినప్పుడు, ఇతర దారుణ వైపరీత్యాలు సంభవించినప్పుడు మోదీ ఈ కార్యక్రమం ద్వారా సాంత్వన వచనాలు పలకడమే కాదు, ధైర్యం చెప్పేవారు. బాధితులు నిరాశకు లోనుకాకుండా తన వంతు ప్రయత్నం చేసేవారు. బధిరుల కోసం మన్ కీ బాత్‌ను సంకేతాల ద్వారా వివరించిన కేరళ వాసి ఎస్‌కె మంజును కూడా ప్రధాని అభినందించారు.

చిత్రాలను నిర్మించిన సంగతిని తన 89వ ఎపిసోడ్‌లో ప్రస్తావించారు. 75వ ఎపిసోడ్‌లో అస్సాంకు చెందిన సికారీ టిస్సో, కర్బీ భాషకోసం ఏవిధంగా తన జీవితకాల పర్యంతం కృషిచేసింది తెలియజెప్పారు. ఛత్తీస్‌గడ్‌లోని దియోర్ గ్రామంలోని స్వయం సహాయక గ్రూపు మహిళలను ప్రస్తావించారు. గ్రామంలో రోడ్లు, దేవాలయాలు, కూడళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై చేస్తున్న ప్రచారాన్ని ఆయన ప్రశంసించారు. తమిళనాడులో 20వేల మంది మహిళలు వెల్లూరులోని నాగ్ నదిని పునరుద్ధరించడానికి ముందుకు రావడం వంటి మహిళల సంఘటిత శక్తిని ప్రతిబింబించే అంశాలకు 'మన్ కీ బాత్' వేదికగా నిలిచింది. దేశంలో గత 40ఏళ్లుగా పడావు భూముల్లో, కొండలపైన మొక్కలను నాటే కార్యక్రమం కొనసాగిస్తున్న వారు ఎందరో ఉన్నారు. మూడు దశాబ్దాలుగా నీటి సంరక్షణ కోసం దిగుడుబావులను, కుంటలను ఎంతోమంది తవ్వకాలు కొనసాగిస్తున్నారు. గత 25-30 ఏళ్లుగా గ్రామాల్లో ఎంతో మంది బలహీన వర్గాల పిల్లలకు చదువులు చెబుతూ వస్తున్నారు. మరికొందరు నిరుపేదలకు వైద్యచికిత్సలు అందిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులు నిస్వార్థంగా చేపట్టే పనులు మన్ కీ బాత్‌లో చోటుచేసుకున్నాయి. ప్రస్తావించిన ప్రధానిని, వింటున్న శ్రోతలను భావోద్వేగానికి గురిచేసిన అంశాలివి. అందుకే మన్ కీ బాత్‌కు ఇంతటి ప్రాధాన్యత, ప్రాచుర్యం!



### ప్రజల భాగస్వామ్యం

మన్ కీ బాత్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలనుంచి వారి లోని ఆలోచనలు, సలహాలు, సూచనలు కోరడం మరో కోణం. దీనివల్ల ప్రజలు తమ సందేశాల ద్వారా ప్రధానమంత్రి కార్యాలయంతో పారదర్శకతను పెంచుకోవడం సానుకూల పరిణామం. ఇది నిజంగా ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యానికి ఒక గొప్ప ఉదాహరణ. మొదటి పదిహేను మన్ కీ బాత్ ఎపిసోడ్‌లకు వెబ్‌సైట్ ద్వారా 61వేల అభిప్రాయాలు, 1.43లక్షల ఆడియో రికార్డులు అందాయి. ప్రతినెల కొన్ని ఎంపిక చేసిన అంశాలు ప్రసారంలో భాగం చేశారు. జూన్ 2,2017 నుంచి ఈ మన్ కీ బాత్‌ను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తెచ్చారు. సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజలకు చేరువ కావాలన్నదే దీని ముఖ్యోద్దేశం. రోహతక్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సర్వే




ప్రతినెల మన్ కీ బాత్ ప్రేక్షకులు లేదా వీక్షకుల సంఖ్య 23 కోట్లు! దేశం మొత్తం మీద కనీసం ఒక్కసారైనా మన్ కీ బాత్ విన్నవారి సంఖ్య వందకోట్లు! మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఎక్కువగా మెట్రోపాలిటన్ నగరాల్లోని ప్రజలు ఆస్వాదించారు. ఈ కార్యక్రమంపై 2014లో ముంబై, చెన్నై వంటి ఆరు నగరాల్లో సర్వే నిర్వహించగా 66.7% జనాభా మన్ కీ బాత్‌ను విన్నట్టు తేలింది. అయితే 2017లో నిర్వహించిన సర్వే ప్రకారం గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో వింటుండగా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో దీనిపై తక్కువ అవగాహన కలిగివున్నారు. మన్ కీ బాత్ 50వ ఎపిసోడ్ 2018, నవంబర్ 25న ఆకాశవాణిలో ప్రసారమైంది. సరిగ్గా ఇది ప్రసారం కావడానికి వారం ముందు ఆకాశవాణి టెలిఫోన్ ద్వారా ఒక సర్వే నిర్వహించింది. దీని ప్రకారం ప్రేక్షకులపై అత్యంత ప్రభావం కలిగించినవి 'సెల్ఫీ విత్ డాటర్', 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా', 'ఫిట్ ఇండియా', 'సందేశ్ టు సోల్జర్స్' అని తేలింది. ఇక గుర్తుంచుకోదగ్గ ముఖ్యమైన అంశాలుగా 'ప్రొమోషన్ ఆఫ్ ఖాదీ', 'డ్రగ్ ఫ్రీ ఇండియా', 'టీమ్ తరిణి' (ఇది భారత నేవీకి చెందిన రెండో సెయిల్ బోట్. దీన్ని గోవాలోని అక్వారియస్ షిప్‌యార్డ్‌లో నిర్మించారు) నిలిచాయి. మన్ కీ బాత్ 60వ ఎపిసోడ్ తర్వాత డిసెంబర్ 29, 2019న 'హిందుస్తాన్ టైమ్స్' ఇందులో ఉపయోగించిన పదాలపై ఒక అధ్యయనం చేసింది. ఆ ఏడాది మన్ కీ బాత్‌ల్లో ఎక్కువగా ఉపయోగించిన పదాలు "ఇండియా", "నేషన్". అదేవిధంగా 'వాటర్' పదాన్ని 73 సార్లు, 'యూత్','యంగ్' పదాలను వరుసగా 30, 54 సార్లు ఉపయోగించినట్టు ఈ అధ్యయనం పేర్కొంది.

**సానుకూల ప్రభావం**

ఏప్రిల్ 26న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో 'మన్‌కీ బాత్ -100'పై ప్రముఖ బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్, ఐ.పి.ఎస్. ఆఫీసర్ కిరణ్‌బేడీ, భారతీయ బాక్సర్ నిఖత్ జరీన్‌లు మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు ఏవిధంగా దేశ ప్రజలపై సానుకూల ప్రభావం చూపుతున్నదీ చక్కగా వివరించారు. 'టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం' (టీఓపీఎస్), ఖేలో ఇండియా కార్యక్రమాలు అథ్లెట్స్ విషయంలో ఏవిధంగా గేమ్ ఛేంజర్‌గా మారిందీ నిఖత్ జరీన్ చక్కగా వివరించారు. ఈ పథకం వల్ల అథ్లెట్లు నిధుల కోసం బెంగపడకుండా కేవలం తమ క్రీడానైపుణ్యం పైనే దృష్టి కేంద్రీకరించే వాతావరణం ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు. టీఓపీఎస్, ఖేలో ఇండియా పథకాలను కేంద్ర ప్రభుత్వం 2014, 2018ల్లో ప్రవేశపెట్టింది. ప్రధాని తనతో 'చాయ్ పే చర్చ' గురించి మాట్లాడినప్పుడు, అంగవైకల్యం కలిగిన వారిని 'దివ్యాంగులు'గా వ్యవహరించాలని ప్రజలను కోరిన సంగతిని ఆమె గుర్తు చేసుకున్నారు. దీనిపై అప్పట్లో సోషల్ మీడియాలో ప్రతిస్పందన తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు ఆయన చెప్పింది ఒక్కటే "వైకల్యాన్ని అధిగమించి ఉన్న సామర్థ్యాలను" గుర్తించాలని! అమీర్‌ఖాన్ మన్ కీ బాత్‌ను ఒక ప్రజా ఉద్యమంగా పేర్కొంటూ, ప్రతినెల ప్రధాని తన ప్రసంగాల ద్వారా దేశ ప్రజలతో విశ్వసనీయ సంబంధాన్ని బలీయంగా ఏర్పరచుకోగలిగారన్నారు. విశ్వాసం అనేది ఒక్కసారిగా కలిగేది కాదు... క్రమంగా నిర్మించుకోవాలి అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఈ 'మన్‌కీ బాత్ 100' ఉత్సవాల్లో, ప్రధాని తన 99 ఎపిసోడ్‌లలో ప్రస్తావించిన 500 మందిలో 105 మందిని ఆహ్వానించారు. మన్ కీ బాత్‌కు సంస్మరణగా ఒక తపాలా బిళ్లను, ఒక నాణేన్ని విడుదల చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మాటల్లో చెప్పాలంటే మన్ కీ బాత్ ఆకాశవాణికి కొత్త జీవితాన్నివ్వడమే కాకుండా, దాన్ని యువజనుల్లోకి తీసుకెళ్లింది. 2015లో ఆకాశవాణి సాధారణ ప్రకటనల స్లాట్లు పది సెకండ్లకు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉంటే మన్ కీ బాత్‌కు మాత్రం పదిసెకండ్ల స్లాట్‌కు రూ.2లక్షలుగా ఉండటం దీనికున్న ప్రజాదరణకు నిదర్శనం.

**అతిథిగా బరాక్ ఒబామా**

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా జనవరి 27, 2015న మన్ కీ బాత్ నాలుగో ఎపిసోడ్‌లో అతిథిగా పాల్గొన్నారు. అప్పట్లో ఆయన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 29, 2019న ప్రముఖ గాయని లతామంగేష్కర్ అతిథిగా పాల్గొన్నారు. ఈ షో సందర్భంగా మోదీతో మాట్లాడటానికి డాక్టర్లు, ప్రేక్షకులను అతిథులుగా ఆహ్వానించారు కూడా. ఇక మన్ కీ బాత్ విషయంలో ప్రశంసలు, విమర్శలు రెండూ ఉన్నాయి. ప్రజలతో ప్రధాని అనుసంధానమవడానికి ఇది ఉపయోగపడిందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. కాకపోతే ఇది ఏకపక్షంగా జరిగిందనేది విమర్శకుల మాట. కొద్దిమందికి మాత్రమే ఇది చేరుకున్నదని, చర్చించిన అంశాలపై విశ్వసనీయ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనేది కూడా విమర్శకులు ఎత్తి చూపుతున్న అంశం. సంక్లిష్టమైన అంశాలపై మరింత లోతుగా చర్చించే అవకాశం కల్పించలేదనేది కూడా మరో విమర్శ. పరిమిత సమయంలో జరిగే ఇలాంటి కార్యక్రమాల వినిపించిన ఈ విమర్శలు పేలవంగానే ఉన్నాయి. వీటి మాట ఎలా ఉన్నా, ప్రభుత్వ అజెండాను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్ల గలిగిందన్నది మాత్రం అక్షర సత్యం. ★



నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్ష పదవికి శరద్‌పవార్ రాజీనామా, వెనక్కి తీసుకోవడం ప్రహసనాన్ని తలపిస్తోంది. పవార్ ఇంతటి తీవ్ర నిర్ణయం ఎందుకు తీసుకున్నారో, మళ్లీ ఎందుకు వెనక్కి తగ్గారో ఎవరికీ అర్థం కాదు. సాధారణంగా పార్టీలో తమ మాట చెల్లుబాటుకాని పరిస్థితుల్లో, తమ అస్థిత్వానికి ముప్పు ఏర్పడుతున్న తరుణంలోనో, వేరొక నాయకుడి నుంచి ప్రతిఘటన ఎదురవుతుందన్న అనుమానం కలిగినప్పుడో... అధినేతలు ఇటువంటి ఎత్తుగడలు ప్రయోగిస్తుంటారు. చివరికి వందిమాగధుల వీరాభిమానం, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్న తీర్మానాలు, సీనియర్ నేతల విజ్ఞప్తులు, వినతులు వచ్చినప్పుడు పార్టీ ప్రయోజనాల కోసమంటూ అధినేతలు వెనక్కి తగ్గుతుంటారు. ఇది దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల్లోను జరిగే తంతే. ఇప్పుడు పవార్ పార్టీలోనూ ఇదే పరిస్థితి. తరువాత హడావిడి సద్దుమణిగింది. ఇది ఊహించని పరిణామం ఏమీ లేదు.

# పట్టుతప్పిన పవార్ 'రాజీనామా'స్త్రం

ఇటీవల కొంతకాలంగా పార్టీలో తెరవెనుక అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మేనల్లుడు అజిత్‌పవార్, కన్నకూతురు సుప్రియా సూలే రూపంలో ఇద్దరు రాజకీయ వారసులు ఉన్నారు. ఇద్దరు పార్టీ పగ్గాలు కావాలని కోరుకుంటున్నారు. 'నీటి కన్నా రక్తం చిక్కనిది' అన్నది సామెత. సహజంగానే పవార్ చూపంతా కూతురు సుప్రియ సూలే పైనే ఉంది. అజిత్ పవార్‌కు పగ్గాలు అప్పగించాలన్న ఆలోచన లేదు. 1969లో జన్మించిన సుప్రియ సూలే తొలుత రాజ్యసభ సభ్యురాలిగా రాజకీయ అరంగ్రేటం చేశారు. ప్రస్తుతం ఆమె 'బారామతి' ఎంపీ. ఆ నియోజకవర్గం పవార్ కుటుంబానికి పెట్టని కోట వంటిది. ఆమె అక్కడి నుండి లోక్‌సభకు రెండుసార్లు ఎన్నికయ్యారు. అక్కడి నుంచి పలుమార్లు నెగ్గిన పవార్ తన స్థానాన్ని కూతురికి వారసత్వంగా కట్టబెట్టారు. ఆమె ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పార్టీలో కొంతకాలంగా తెరవెనుక జరుగుతున్న పరిణామాలను తండ్రి, తనయ గమనిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా అజిత్‌పవార్ కుట్రలు, ఎత్తుగడపై ఒక కన్నేసి ఉంచుతున్నారు.

వీటిని దృష్టిలో ఉంచుకునే ఇటీవల సుప్రియా సూలే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో, ముంబయిలో త్వరలో రెండు రాజకీయ పేలుళ్లు జరుగుతాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. అజిత్ పవార్‌ను దృష్టిలో పెట్టుకునే ఆమె ఆ ప్రకటన చేశారనే వాదన రాజకీయవర్గాల్లో వినపడుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని తన 'ఆత్మకథ' ఆవిష్కరణ సందర్భంగా పవార్ 'రాజీనామా' అంటూ సంచలన ప్రకటన చేశారన్న వాదనలు వినపడుతున్నాయి.



అజిత్ పవార్



సుప్రియాసూలే

ఇక్కడ అజిత్‌పవార్ గురించి చెప్పుకోవలసి ఉంది. పుణెకు చెందిన ఆయన మరాఠా రాజకీయాల్లో తలపండిన నేత. అపరచాణక్యుడు. ఎత్తులకు పైఎత్తులు వేయడంలో దిట్ట. రాజకీయ వ్యూహ రచనలో మామ పవార్‌ను మించిన ఘనుడు. 8 సార్లు రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవశాలి. ఆర్థిక, ప్రణాళిక వంటి అనేక కీలకశాఖలకు సారథిగా పనిచేసిన దీటైన నాయకుడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించాలన్నది ఆయనది చిరకాల వాంఛ. ఇప్పటి వరకు ఆ పదవి కోసం అనేకసార్లు ప్రయత్నించి చివరి క్షణంలో విఫలమయ్యారు. ఇక మేనమామ మాదిరిగా ఆయనకు సిద్ధాంతపరమైన బాదరబందీ అంటూ ఏమీ లేదు. పూర్తి ఆచరణాత్మకవాది. అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా పావులు కదపడంలో దిట్ట. పార్టీలోని మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు దన్నుగా ఉన్నారు. పవార్ నీడలో తాను రాజకీయంగా ఎదగలేనన్న భావన ఉంది. పవార్ తన కుమార్తె రాజకీయ జీవితానికే ప్రాధాన్యమిస్తారు తప్ప తన గురించి ఆలోచించరన్నది అజిత్‌పవార్ అభిప్రాయం. అందుకే పవార్ రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించగానే ఉపసంహరించుకోవాలని పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో కోరినా, అజిత్‌పవార్ మాత్రం మౌనంగా ఉండిపోయారు. పార్టీలోని మెజార్టీ ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకుని బీజేపీ మద్దతుతో ముఖ్యమంత్రి పదవి చేపట్టాలన్నది ఆయన ఆలోచన. ఆయన ఏడు పదుల వయస్సుకు దగ్గరలో ఉన్నారు


శరద్ పవార్


రాజకీయంగా అనామకులైన ఎంతోమంది అనూహ్యంగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన సందర్భాలు రాష్ట్ర చరిత్రలో ఉన్నాయి. ఇప్పటి ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే తన కన్నా గొప్ప నాయకుడు ఏమీ కాదని ఆయన అభిప్రాయం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే అజిత్‌పవార్ రాజకీయంగా పావులు పార్టీలు కదిపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఎత్తుగడ ఫలించినట్లు లేదు. దీంతో ఆయన తాత్కాలికంగా వెనక్కి తగ్గారు.

అజిత్ పవార్ రాజకీయ వ్యూహాలను గమనించే పవార్ ముందుజాగ్రత్తగా రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారన్న వాదన వినపడుతోంది. ఎనిమిది పదుల వయసు దాటిన శరద్ పవార్ రాజకీయాల్లో అపర చాణక్యుడు. పూర్తిగా ఆచరణవాది. తనకు రాజకీయంగా ప్రయోజనం కలుగుతుందని అనుకుంటే ఎలాంటి అడుగులు వేయడానికైనా వెనుదీయని వ్యక్తి. మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా, పీవీ నరసింహారావు మంత్రివర్గంలో రక్షణ మంత్రిగా, 2004లో యూపీఏ పాలనలో మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో వ్యవసాయ మంత్రిగా, అనంతరం భారత క్రికెట్ నియంత్ర మండలి (బీసీసీఐ)కి అధ్యక్షుడిగా పని చేశారు. అయితే రాజకీయంగా ఎంత మాత్రంగానూ నమ్మదగ్గ వ్యక్తి కాదన్న పేరుంది. 1999లో సోనియాగాంధీ విదేశీవనిత అంటూ అభ్యంతరం వ్యక్తంచేసి పార్టీని వీడి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ పేరిట సొంత కుంపటి పెట్టారు. అప్పటి నుంచి మళ్లీ ముఖ్యమంత్రి కాలేకపోయారు. రాష్ట్ర రాజకీయాల్లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ప్రభావం చూపలేక, ఉప ప్రాంతీయ పార్టీగానే మిగిలి పోయింది. 1999 నుంచి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్పటికీ రెండో స్థానానికే పరిమిత మవుతోంది. దీంతో ఉప ముఖ్య మంత్రి పదవితోనే సరిపెట్టు కోవలసి వస్తోంది.

ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడైన శరద్‌పవార్‌కు రాజకీయంగా భారీ ఆశలే ఉన్నాయి. ఏనాటికైనా ప్రధాని కావాలన్నది ఆయన చిరకాల వాంఛ. సమీప భవిష్యత్తులో ఆ కల నెరవేరే అవకాశం లేదని ఇప్పుడు స్పష్టంగా అర్థమైంది. అయితే 2024 ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ప్రధాని పదవికి తన పేరు ప్రక టిస్తారన్న ఆశ ఎక్కడో మారుమూల దాగి ఉంది. లేనట్లయితే కనీసం రాష్ట్రపతి పదవికైనా తన పేరు పరిశీలిస్తారన్న ఆశ ఉంది. అందుకనే ఇటీవల కాలంలో విపక్షాల ఐక్యత గురించి అదేపనిగా హడావిడి చేస్తున్నారు. అయితే విపక్షాలు మాత్రం ఆయన విశ్వసనీయత గురించి అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అవినీతి వ్యవహారాల గురించి కాంగ్రెస్ అధినేత రాహుల్ అదేపనిగా ప్రచారం చేస్తూండగా, పవార్ ఇటీవల అదానితో భేటి కావడం అనేక అనుమానాలకు ఆస్కారమిచ్చింది.

అలాగే, అదానీపై ఆరోపణ గురించి జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) గురించి కాంగ్రెస్ డిమాండ్ చేస్తుండగా, దానివల్ల పెద్ద ప్రయోజనం ఉండబోదని పవార్ చేసిన వ్యాఖ్యలు గందరగోళం సృష్టించాయి. గతంలో బోఫోర్స్ వ్యవహారంపై కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకుడు శంకరానంద్ నాయకత్వంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పీవీ హయాం 1992లో చోటు చేసుకున్న హర్షద్ మెహతాపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ నాయకుడు రామ్‌నివాస్ మీర్ధా నాయకత్వంలో జేపీసీ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇవన్నీ తెలిసినప్పటికీ అదానీ వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ చాలంటూ పవార్ చేసిన వ్యాఖ్యలు ఆయన విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేశాయి. తాజాగా రాజీనామా ఎత్తుగడ కూడా కూతురు సుప్రియా సూలే రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేసిందేనన్న వ్యాఖ్యలు వినపడుతున్నాయి. ఇక అదే సమయంలో రాజీనామా ప్రకటన కూడా మేనల్లుడు అజిత్ పవార్ దూకుడును అడ్డుకునేందుకేనన్న వాదన రాజకీయ వర్గాల్లో వినబడుతోంది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**





# జీవోల గుట్టు... నిధులు లూటి

**ప్రభుత్వ ఉత్తర్వు. గవర్నమెంట్ ఆర్డర్ (జీవో). ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తీసుకునే నిర్ణయాధికారాలకు సంబంధించి జారీచేసే ఈ ఉత్తర్వులకు భయపడ వలసిన అవసరం లేదు. అదే సమయంలో వాటిని దాచవలసిన అవసరం అంతకన్నా లేదు. ప్రజాప్రభుత్వం అంటేనే ప్రజల బాగోగుల బాధ్యతను గుర్తెరిగి వ్యవహరించేది. అలాంటిది, ఇప్పుడు ప్రభుత్వ తీరు గోప్యమవుతోంది. ధైర్యంగా బయటకు చెప్పాల్సిన అంశాలు కూడా చాటున ఉండి పోతున్నాయి. అంటే... తాము తీసుకునే నిర్ణయాలు అసంబద్ధం, స్వార్థంతో కూడుకున్నవని, కేవలం కొన్ని ప్రయోజనాల కోసమేనని అంగీకరించి నట్లవుతోంది. ఈ ఉత్తర్వులు బహిర్గతమైతే తన స్వార్థపూరిత చర్యలు బయటపడతా యన్న భయం ప్రభుత్వంలో కనిపిస్తోంది. రాష్ట్ర ఖజానాకు గండికొట్టే జీవోలపై విపక్షాలు, ప్రజా సంఘాలు మండి పడుతున్నాయి**

ప్రజాస్వామ్యం అంటే ప్రజలే ప్రభువులు అని చదువుకున్నాం. రాజ్యాంగంలోనూ అదే ఉంది. ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వు అయినా ప్రజలకు తెలియవలసి ఉంది. వారు చూడడానికి, పరిశీలించ డానికి అవి అందుబాటులో ఉండాలి. కానీ.. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రస్తుత జీవోలను అప్‌లోడ్ చేసే వెబ్‌సైట్.. ఒక డార్క్ వెబ్‌సైట్ మాదిరిగా తయా రైంది. ప్రభుత్వం జారీ చేసే ప్రతి ఉత్తర్వు అందులో కనపడాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వానికి ఏ ఇబ్బందీ కలిగించని, సాధారణ జీవోలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో కనిపిస్తున్నాయి. బదిలీలు, ఉద్యోగాల క్రమబద్ధీకరణ, కొన్ని పదవులకు సంబంధించిన నియామ కాలు లాంటి కీలక ఉత్తర్వులు అందులో కనిపించడం లేదు. వాటి అవసరం ఉన్నవారికి మాత్రమే అవి వెళుతున్నాయి. మిగతావాళ్లకు కనీస సమాచారం కూడా తెలియడం లేదు.

ఇప్పుడే కాదు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇదే తీరు. ప్రభుత్వ పథకాలు, భూసేకరణ, ఫీజు రీయింబర్స్‌మెంట్, బదిలీలు, నియామకాలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ నిధుల విడుదల...లాంటి కీలకాంశాల జీవోలను ప్రభుత్వం దాచి పెడుతోంది. వాట్సాప్ గ్రూపుల్లో , లేదంటే ముఖ్యమంత్రి కార్యాలయానికి సంబంధించిన వాట్సాప్ గ్రూపు ద్వారా మాత్రమే వాటిని సర్క్యులేట్ చేస్తోంది. అదీ, ప్రభుత్వానికి ఇబ్బందులు లేవనుకునే ఉత్తర్వులను మాత్రమే. కేసీఆర్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి.

పారదర్శక పరిపాలన లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉత్తర్వులను చాలాకాలం నుంచి వెబ్‌సైట్‌లలో పెట్టడం ప్రారంభించాయి. ఈ కోవలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా జీవోలను అప్‌లోడ్ చేయడం ద్వారా ప్రజలందరికీ అందు బాటులో ఉంచేందుకు 'http://goir.telangana.gov.in' అనే వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఈ వెబ్‌సైట్‌లో 32 శాఖలకు సంబంధించిన జీవోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ శాఖలన్నింటి నుంచీ యేటా 6వేల నుంచి 8 వేల దాకా ఉత్తర్వులు వెలువడుతుంటాయి. వీటిలో.. ప్రభుత్వ పథకాలు, నిధుల మంజూరు, ఉద్యోగుల పదోన్నతులు, సర్వీసు మార్పులు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పదవీ విరమణలు, ముఖ్యమైన నియామకాలు, వివిధ కమిషన్ల ఏర్పాటు, ఐఏఎస్‌లు/ ఇతర అధికారుల బదిలీలు, పదవీ బాధ్యతల అప్పగింత, వివిధ రకాల అనుమతులు, అంశాలకు సంబంధించిన ఉత్తర్వులు ఉండాలి. కానీ, కొన్ని ముఖ్యమైన జీవోలు ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కావడం లేదు.

ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్రసమితి–టీఆర్ఎస్ (నేటి భారత రాష్ట్ర సమితి–బీఆర్ఎస్) మొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రెండోసారి కూడా అధికారాన్ని చేజిక్కించుకుంది. నాటినుంచి వివాద రహితమైన, సాధారణ పరి పాలనకు సంబంధించిన ఉత్తర్వులను మాత్రమే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తోంది.

ఈ క్రమంలోనే పేరాల శేఖర్‌రావు అనే సామాజిక కార్యకర్త 2019లో రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. 'తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన జూన్ 2, 2014 నుంచి ఆగస్టు 15,2019 వరకు మొత్తం లక్షా 4 వేల 171 ఉత్తర్వులు జారీకాగా, వాటిలో 43వేల 462 జీవోలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాలేదని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ పిల్‌ను విచారించిన హైకోర్టు తీవ్రంగా స్పందిస్తూ, 'ప్రజలకు తెలియాల్సిన ప్రభుత్వ ఉత్తర్వులను ఎందుకు దాచిపెడుతున్నారు?'అని అడ్వొకేట్ జనరల్(ఏజీ)ని ప్రశ్నించింది. ఆ ఐదేళ్లలో కనిపించకుండా పోయిన జీవోలన్నిటిని జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యపెట్టలేదు. దీంతో 'వాచ్ వాయిస్ ఆఫ్ పీపుల్' అనే స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అభ్యంతరకరమని వాదించింది. కేసీఆర్ తన

సుజాత గోపగోని, 6302164068



# హోంఫట్

మానస పుత్రికగా చెప్పుకునే, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే దళితబంధు పథకానికి సంబంధించిన జీవో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాలేదంటూ ఆ సంస్థ ఆరోపించింది. ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, దళితబంధు జీవోను 24 గంటల్లోగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలంటూ 2021 ఆగస్టులో ఆదేశించింది. అయినా ప్రభుత్వ తీరులో ఎలాంటి మార్పూ కనిపించలేదు.

ఇక, తాజా పరిణామాలు గమనిస్తే.. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు (35 రోజుల్లో) బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 250 ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. వాటిలో వివాదరహితం, ఎవరికీ ఇబ్బంది కలిగించని, సాధారణమైనవి 163 మాత్రమే వెబ్‌సైట్‌లో కనిపిస్తు న్నాయి. విపక్షాలు, సామాజిక సంస్థలు, ప్రజల నుంచి ఎలాంటి విమర్శలు, ఆరోపణలు వచ్చే అవకాశం లేదని నిర్ధారించుకున్న ఉత్తర్వులను మాత్రమే వెబ్‌సైట్‌లో పొందుపరిచి చేతులు దులుపుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో గత రెండేళ్ల కాలంలో వేల సంఖ్యలో జీవోలు జారీకాగా, వెబ్‌సైట్‌లో పదుల సంఖ్యలోనే దర్శనమిస్తున్నాయి. రవాణా శాఖకు సంబంధించి ఒక్క కీలక జీవో కూడా కనిపించడం లేదు. సాధారణ పరిపాలన, ఆర్థిక, విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ముఖ్యమైన శాఖలకు సంబంధించిన కీలక జీవోలు కూడా అప్‌లోడ్ కావడం లేదు. రాష్ట్రంలో 80,039 పోస్టులను నేరుగా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఆర్థిక శాఖ ఇప్పటి వరకు దాదాపు 62 వేలకు పైగా పోస్టుల భర్తీకి అనుమతులు మంజూరు చేసింది. కానీ. వీటికి సంబంధించి చాలా జీవోలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో కాంట్రాక్టుపై సేవలు అందిస్తున్న 11,103 మందిని క్రమబద్ధీక రిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ వేదికగా చేసిన ప్రకటన మేరకు పది శాఖలకు సంబంధించి 5,544 మంది సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరిం చింది. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ఏప్రిల్ 30వ తేదీన జీవో నంబర్ 38ను జారీ చేసింది. అయితే ఇదీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కనిపించడం లేదు.

ఐఏఎస్ అధికారులు కోరెం అశోక్‌రెడ్డి, బి.గోపి, ఆశిష్ సంగ్వాన్‌లను బదిలీ చేస్తూ , కె.హైమావతి, ఎం.సత్యశారదా దేవి సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలంటూ సాధారణ పరిపాలన శాఖ ఏప్రిల్ 28న జారీ చేసిన ఉత్తర్వు (జీవో నంబర్ 613) కూడా వెబ్‌సైట్‌లో గల్లంతయ్యింది. మహారాష్ట్రకు చెందిన శరద్ మర్కడ్‌ను ముఖ్య మంత్రికి ప్రైవేటు సెక్రటరీగా నియమిస్తున్నట్లు మే 2వ తేదీన జీవో (నంబర్ 647) జారీ కాగా మే 5వ తేదీన వాట్సప్ గ్రూపుల ద్వారా బయటకు వచ్చింది. ఈ జీవో ప్రకారం.. అతనికి నెలకు లక్షా యాభైవేల వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుంది.

ఉత్తర భారత్‌కు చెందిన సంజయ్‌కుమార్ ఝా అనే వ్యక్తిని సరిగ్గా యేడాది క్రితం సీఎం కేసీఆర్ పీఆర్‌ఓగా నియమించారు. అందుకు సంబంధించి జీవో (నెంబర్ 601) గత ఏడాది ఏప్రిల్ 6న జారీ అయ్యింది. ఆయనకు నెలకు రెండు లక్షలరూపాయల జీతంతో పాటు ప్రభుత్వ ఖర్చులతో ఢిల్లీలో బంగ్లా, కారు సమకూర్చారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా నివ్ దుంగే గ్రామానికి చెందిన శరద్ మర్కడ్ అనే యువకుడు ఏప్రిల్ 1న బీఆర్ఎస్‌లో చేరారు. ఏడాదికి రూ.18 లక్షల జీతంపై అతనిని ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రైవేటు సెక్రటరీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నెల (మే) 2న జీవో జారీచేశారు (మర్కడ్ అప్పటికే అక్కడ ఉద్యోగి). అదే ఇప్పుడు రాష్ట్రంలో అగ్గిని రాజేసింది. నిజానికి, సీఎం కేసీఆర్ దగ్గర ఇప్పటికే నలుగురు పీఏలు, ముగ్గురు పీఆర్వోలు పని చేస్తు న్నారు. మరొకరిని నియమించుకోవడం ముఖ్య మంత్రి విచక్షణాధికారమే అయినప్పటికి, మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు చూసే వ్యక్తికి తెలంగాణ ప్రభుత్వ ఖజానానుంచి జీతాలు చెల్లించడంపై విమర్శలు వస్తున్నాయి. ఒకవైపు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుండగా, పార్టీకి పనిచేసే వాళ్లకు ప్రభుత్వం నుంచి జీతం ఎలా చెల్లిస్తారని ప్రధానంగా నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి జీవోలు ఇవి మచ్చుకు మాత్రమే. వెలికి చూడని అంశాలు ఇంకెన్నెన్నో! ఎన్నెన్నో ఇలాంటి జీవోలు గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర ఖజానాకు చిల్లులు పెడుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. నీళ్లు, నిధులు, నియామకాలు... అనే మూడుఅంశాలపైనే తెలంగాణ ఉద్యమంనడిచింది. కానీ, ఆ కీలక లక్ష్యాలు కను మరుగైపోయాయన్న వాదనలు ఎక్కువయ్యాయి. ఉ ద్యమ సమయంలో మన కొలువులు మనకేనని చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో స్థానికులను విస్మరించి ఇప్పటికే కొలువులున్న మహారాష్ట్రవాసులకు మరిన్ని అవకాశాలు కల్పి స్తున్నారని, ప్రజాధనాన్ని పార్టీ కార్యకలాపాల కోసం వాడుతున్నారని విపక్ష నేతలు మండిపడుతున్నారు.

సొంత రాష్ట్రంలో కొలువులు భర్తీ చేయని సీఎం.. పక్క రాష్ట్రం వారికి ఉద్యోగాలు ఇస్తూ, బీఆర్ఎస్ విస్తరణ కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఉత్తర్వులను రహస్యంగా ఉంచడం వెనుక మర్మం ఏమిటి? అని నిలదీస్తున్నారు. జీవోలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని హైకోర్టు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. దీనిపై నిరుద్యోగులకు కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీలో చేరినందుకు నజరానాగా శరద్ మర్కడ్‌కు ఉద్యోగం ఇచ్చిన కేసీఆర్.. టీఎస్‌పీఎస్సీలో ఉద్యోగ నియామక ప్రశ్నపత్రం లీకేజీతో నష్టపోయిన లక్షలాది మంది నిరుద్యోగులకు ఏం చెబుతారని ప్రశ్నిస్తున్నారు.

జీవోలను ప్రజలకు తెలియకుండా దాచి పెట్టడం వారి హక్కులను కాలరాసినట్లేనని రాజకీయ, ఆర్థిక నిపుణులు అంటున్నారు. అధికారిక రహస్యాల చట్టం పరిధిలోకి వచ్చే అంశాలకు సంబంధించిన జీవోలను మాత్రమే రహస్యంగా ఉంచాలని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వంలో ఏం జరుగుతోందో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని, లేదంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ)ను ఉల్లంఘించ డమే అవుతుందని పేర్కొంటున్నారు. సమాచార హక్కు చట్టంలోని చాప్టర్ 2, సెక్షన్ 2, 4 నిబంధనల ప్రకారం ప్రతి అంశాన్నీ తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని, ప్రభుత్వం విధిగా సమాచారాన్ని వెల్లడించాలని ఘంటాపథంగా చెబుతున్నారు. కానీ.. హైకోర్టు ఆదేశించినా, చట్టాలు ఘోషిస్తున్నా, ప్రతి పక్షాలు విమర్శిస్తున్నా, ప్రజలు అడుగుతున్నా. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తనదైన పంథాలోనే సాగిపోతోందని, తన ధోరణిని మాత్రం మార్చు కోవట్లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

అధికారం కోసం ప్రజలకు వైసీపీ లెక్కలేనన్ని హామీలిచ్చింది. అందులో ముఖ్యమైనది సంపూర్ణ మద్యపాన నిషేధం. 'మద్యపానం కాపురాల్లో చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు ధ్వంసమైపోతున్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం. మద్యాన్ని 5 స్టార్ హోటల్స్‌కి మాత్రమే పరిమితం చేస్తాం' – 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ఇచ్చిన హామీ ఇది. ఆ హామీని నమ్మి ఓటేసి గెలిపించినందుకు అక్రమ సంపాదన కోసం మాట తప్పి, తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి, అమ్ముతూ తమ కుటుంబాలను నట్టేట ముంచాడని మహిళలు ఆరోపిస్తున్నారు. తమ పిల్లల నోటి కాడ కూడు లాగేసుకుంటున్నారని, తమ పుస్తెలనే తెంచుతున్నారని మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. ప్రభుత్వ అక్రమాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ నిర్వహిస్తున్న ఛార్జిషీట్ కార్యక్రమంలో అభియోగాలు నమోదుచేస్తున్నారు.



# అటకెక్కిన హామీ.. ఏరులై పారుతున్న

**అ**ధికారం సాధిస్తే ఇక సంపాదనకు లైసెన్సు ఇచ్చినట్లే అన్నట్లు వైసీపీ ప్రభుత్వం భావిస్తోంది. నాలుగేళ్ల పాలనను చూస్తే ఈ విషయం ఎవరికైనా ఇట్టే అర్థం అవుతుంది. ఈ నాలుగేళ్లలో పాలన మాట పక్కనపెట్టేసి సొంత ఆదాయం సంపాదించే పనిలో పడిందనేది రాష్ట్రవ్యాప్తంగా తెలిసిన విషయమే. ముఖ్యంగా మద్యం అమ్మకాలకు ఉన్న డిమాండ్‌ను ఆధారంగా చేసుకున్న వైసీపీ ప్రభుత్వం దానిని తమ సొంత ఆదాయ వనరుగా మార్చుకుంది.




**వల్లూరు జయప్రకాష్ నారాయణ**

ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ


**నిరంతర ఆదాయ వనరు**

ప్రస్తుత కాలంలో మద్యం వ్యాపారం నిరంతర ఆదాయ వనరుగా మారింది. ఏ వ్యాపారానికి అయినా నష్టాలుంటాయి కాని మద్యం వ్యాపారానికి మాత్రం నష్టాలు రావు. ఈ విషయం అందరికీ తెలిసిందే. అందువల్ల దీనినే ఆయుధంగా చేసుకుని డబ్బు సంపాదించాలని వైసీపీ నాయకులు భావించారు. బ్రాండెడ్ మద్యం అమ్మితే కొంత వాటా మాత్రమే దక్కుతుంది. కాబట్టి తామే డిస్టిలరీలు నడపాలని, రాష్ట్రంలో మద్యం దుకాణాలు మొత్తం తమ ఆధ్వర్యంలోనే ఉండాలని వైసీపీ అనుకుని ఈ విధమైన నిర్ణయం తీసుకుంది.

**అంతా దోపిడీ**

గెలవగానే ఏడాదికి కొన్ని చొప్పున మద్యం దుకాణాలు రద్దుచేస్తామని ప్రభుత్వం మద్యం పాలసీని ప్రకటించింది. మద్యం దుకాణాలు, బార్ల లైసెన్సులు రెన్యూవల్ చేయలేదు. మద్యం తామే అమ్ముతామని ప్రకటించింది. తొలిరోజు దుకాణాలకు వెళ్లిన మందుబాబులు హతాశులయ్యారు. అక్కడున్న బ్రాండ్లు, ధరలు చూసిన వారికి కళ్లు బైర్లు కమ్మాయి. గతంలో లభ్యమైన బ్రాండ్లు లేవు. ఏపీలోనే తయారుచేసినట్లు తెలిపే లేబుళ్లలో కొత్త కంపెనీలు, కొత్త బ్రాండ్లతో రెండు రెట్లు అధిక ధరలతో మద్యం బాటిళ్లు కనిపించాయి. ఏ బ్రాండు అడిగినా లేదని ఇవే ఉన్నాయని, వేరేవి రావని చెప్పడంతో వినియోగదారులు చేసేది లేక వాటినే కొనుగోలు చేశారు.

**నాణ్యత లేని సరుకు**

ప్రభుత్వం అమ్మే దుకాణాల్లోని మద్యంలో నాణ్యత లేదని వినియోగదారులు విమర్శిస్తున్నారు. చీప్ లిక్కర్ తయారుచేసి దానిని రెండు రెట్లు అధిక ధరకు అమ్ముతున్నారని విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బ్రాండెడ్ క్వార్టర్ బాటిల్ మద్యాన్ని రూ.200ల నుంచి దుకాణాల్లో అమ్మితే, ఈ ప్రభుత్వం తమ దుకాణాల్లో నాసిరకం మద్యాన్ని రూ.300ల నుంచి ఇంకా హెచ్చుధరలకు అమ్ముతున్న విషయం తెలిసిందే. ఈ నాసిరకం మద్యం తాగిన వారు అతి కొద్ది రోజుల్లోనే అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మద్యంలో విషరసాయనాలు ఉన్నట్టు చెన్నైలోని ఎస్‌జీఎస్ ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైనట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వైసీపీ నాయకుల ధనదాహంవల్ల తమ కుటుంబాలు బజారున పడుతున్నట్లు నాసిరకం మద్యం తాగి మరణించిన వారి కుటుంబ సభ్యులు శాపనార్థాలు పెడుతున్నారు. మద్యం ధరలు అమాంతం పెంచడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో నాటుసారా తయారీ భారీగా జరుగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెంలో ఇలా నాటుసారా తాగి

# మద్యం

మరణించిన వారి కుటుంబాలు అనాథలైపోయాయి. ఈ నాటుసారా తయారీదారులు కూడా వైసీపీ నాయకులేనని బాధితులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక మద్యం మత్తులో జరుగుతున్న అత్యాచారాలు, గ్యాంగ్ రేప్‌లు, హత్యలకు కొదవేలేదు.

**ఇక అమ్మఒడి పథకానికి వైసీపీ ఎంత ప్రచారం చేసిందో నాన్న బుడ్డి పేరుతో దీనికి వ్యతిరేకంగా ప్రజలు ప్రచారం చేస్తున్నారు. అమ్మఒడి పేరుతో ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం రూ.14 వేలే ఇస్తోంది. అది కూడా ఈ నాలుగేళ్లలో ఇప్పటికి మూడు సార్లు మాత్రమే ఇచ్చింది. కాని అంతకు కొన్ని రెట్ల డబ్బును మద్యం తాగే కుటుంబాల నుంచి లాగేసింది. ప్రభుత్వం అమ్మే మద్యం దుకాణంలో ఒక్కో వ్యక్తి తాగే క్వార్టర్ బాటిల్ మద్యంపై కనీసం రూ.వంద నుంచి రూ.150 వరకు అదనపు భారం వేశారు. అంటే ఒక్కో కుటుంబంపై నెలకు రూ.3 వేల నుంచి రూ.4,500 వరకు అదనపు భారం పడింది.**


**డిస్టిలరీల ద్వారా మద్యం తయారీ**

బ్రాండెడ్ మద్యం కంపెనీల నుంచి భారీగా కమీషన్‌ను అడిగితే వారు ఇవ్వలేమని చెప్పడంతో తామే మద్యం తయారు చేసి అమ్ముకునేందుకు వైసీపీ నిర్ణయించుకున్నట్లు రాష్ట్రం మొత్తం కోడైకూస్తోంది. ఆ పార్టీ నేతలు ఇక్కడున్న డిస్టిలరీల యాజమాన్యాలను ఏదొక రీతిలో లొంగదీసుకుని వాటిని తామే అద్దెకు తీసుకుని నాసిరకం మద్యం తయారు చేస్తున్నారని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో డిస్టిలరీల నుంచి ఒక క్వార్టర్ మద్యం బాటిల్‌ను రూ. 7.30కి కొంటే నేడు వైసీపీ ప్రభుత్వం సరాసరి రూ. 33కి కొంటోందని సమాచారం. అంటే రూ. 25.70 పెంచింది. ఇలా కొంటున్నందుకు సగానికి పైగానే కమీషన్ రూపంలో అధినేత జేబుల్లోకి వెళ్లిపోతుందనేది ప్రధాన ఆరోపణ. నాసిరకం మద్యాన్ని ఎందుకు మూడేసి రెట్లు అధిక ధరకు అమ్ముతున్నారని విపక్షాలు వేసిన ప్రశ్నలకు ఈ ప్రభుత్వం వద్ద సమాధానం లేదు.

**అంతా సొంత జేబులోకే**

ప్రస్తుతం రాష్ట్రంలో మద్యంషాపులు 2,934. మద్యం మాల్స్ 300. మొత్తం కలిపి 3,234 నడుస్తున్నాయి. వీటితో పాటు మొబైల్ బెల్ట్ షాపులు 3 లక్షలకు పైగా ఉన్నాయి. ఇవన్నీ వైసీపీ నేతలు నడుపుతున్నారని ఆయా ప్రాంతాల్లోని ప్రజలు చెబుతున్నారు. గ్రామాల్లో రోజుకు ఒక వైన్ షాపులో లక్ష రూపాయలు, పట్టణాల్లో రూ. 3 లక్షలు, నగరాల్లో రూ. 5 లక్షలకు తగ్గకుండా అమ్మకాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అంటే ఒక్కో మద్యం షాపు ద్వారా ఒక రోజుకు సగటున 3 లక్షల రూపాయల విలువ గల మద్యం విక్రయిస్తున్నారని భావించవచ్చు. దీనిని బట్టి రాష్ట్రంలో ఉన్న 2,934 షాపుల ద్వారా ఒక ఏడాది మద్యం విక్రయాల విలువ రూ. 31,687 కోట్లుగా ఉంటుందని విపక్షాలంటున్నాయి. కానీ, ప్రభుత్వం చూపుతున్న విక్రయాల విలువ మాత్రం సగటు రూ. 24 వేల కోట్లు మాత్రమే ఉంది. రూ. 7 వేల కోట్ల విక్రయాలు బయటకు తెలీనివ్వడం లేదంటున్నారు. ఈ అమ్మకాల డబ్బును నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కు పంపుతున్నట్లు ఎందరు ఆరోపణలు చేసినా వారు మాత్రం పెదవి విప్పడం లేదు. వైసీపీ పాలనలో 1 జూన్ 2019 నుంచి మార్చి 2023 వరకు ఏడాదికి రూ. 24 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో రూ. 94,240 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ప్రభుత్వ లెక్కల్లో చూపారు. అమ్మకాలు చూపని రూ. 7 వేల కోట్లు కలిపితే ఏడాదికి రూ. 31 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లకు రూ. 1,22,000 కోట్లు విలువ కలిగిన మద్యం అమ్మినట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఒక క్వార్టర్‌పై రూ. 25 చొప్పున కమీషన్ తీసుకుంటూ ఈ నాలుగేళ్లలో 40 వేల కోట్లకు పైగా వెనకేసుకున్నట్లు ప్రధాన పార్టీలు ఆరోపిస్తున్నాయి. నాలుగేళ్ల నుంచి ఈ ప్రభుత్వంపై విపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా పెదవి విప్పడం లేదు. దీనిని బట్టి నిజంగానే పార్టీ అధినేతలు కమీషన్‌లకు కక్కుర్తిపడి ఈ తతంగాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజలు నమ్ముతున్నారు.

ఇక అమ్మఒడి పథకానికి వైసీపీ ఎంత ప్రచారం చేసిందో నాన్న బుడ్డి పేరుతో దీనికి వ్యతిరేకంగా ప్రజలు ప్రచారం చేస్తున్నారు. అమ్మఒడి పేరుతో ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం రూ. 14 వేలే ఇస్తోంది. అది కూడా ఈ నాలుగేళ్లలో ఇప్పటికి మూడు సార్లు మాత్రమే ఇచ్చింది. కాని అంతకు కొన్ని రెట్ల డబ్బును మద్యం తాగే కుటుంబాల నుంచి లాగేసింది. ప్రభుత్వం అమ్మే మద్యం దుకాణంలో ఒక్కో వ్యక్తి తాగే క్వార్టర్ బాటిల్ మద్యంపై కనీసం రూ. వంద నుంచి రూ. 150 వరకు అదనపు భారం వేశారు. అంటే ఒక్కో కుటుంబంపై నెలకు రూ. 3 వేల నుంచి రూ. 4,500 వరకు అదనపు భారం పడింది. అంటే ఏడాదికి రూ. 36 వేల నుంచి రూ. 50 వేలను పేదల నుంచి ఈ ప్రభుత్వం లాగేసుకుంటోంది. అమ్మఒడి పేరుతో ఇచ్చేది ఏడాదికి రూ. 14 వేలు. తీసుకునేది మాత్రం దానికి మూడింతలు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం నాలుగేళ్ల అమ్మకాలు 94,240 కోట్లు, అనధికార అమ్మకాల ప్రకారం అయితే రూ. 1,22,000 కోట్లు ప్రజల జేబులు ఖాళీచేసి వసూలు చేసినవే. ★



❋ రామాయణంలోని పాత్రలు ❋

# ఉదాత్త మాత సుమిత్ర

సుమిత్ర దశరథుని భార్య. కాశీరాజ్యపు రాకుమారి. పుత్రకామేష్టి యాగం చేసిన తరువాత యజ్ఞఫలం మూలంగా ఈమెకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు జన్మించారు. ఈమె కుమారుడైనందు వల్లే లక్ష్మణునికి ‘సౌమిత్రి‘ అని పేరు వచ్చింది.

మంచికి మారుపేరుగా విరాజిల్లింది సుమిత్ర. అసలామె పేరులోనే ఎంతటి అర్థముందో! సుమిత్ర అంటే మంచి మిత్రురాలు అని. రూపంలో ఆమె తెల్లటి పద్మం వంటిదని, గుణంలో శాంత స్వభావి అని, సంయమనానికి మారు పేరని వాల్మీకి సహా కవులందరూ వర్ణించారు. అగ్రజుడైన రాముడంటే తనకు ప్రాణమనీ, ఆయన లేకుండా తాను ఉండలేననీ, రాముడి వెంట తాను కూడా అడవులకు వెళతానని చెప్పిన లక్ష్మణుడిని ఆమె వారించలేదు. ‘సవతి కొడుకుతో నీవెందుకు వెళతావు’ అని అనలేదు. ఈ సందర్భంగా ఆమె చెప్పిన శ్లోకం రామాయణంలో (అరణ్యకాండ 40వ సర్గలో) ఉత్తమమైన శ్లోకంగా వాసికెక్కింది.



రాముడు అరణ్యాలకి వెళుతున్నట్లు తెలిసి లక్ష్మణుడు ఆయనను అనుసరిస్తూ, తల్లి ‘సుమిత్ర’ ఆశీర్వాదం కోరినప్పుడు సుమిత్ర..

‘రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్.

అయోధ్యామటవీం విద్ధి గచ్ఛ తాత! యథాసుఖమ్॥’ అని దీవించింది.

ఈ శ్లోకానికి మొదటి అర్థం:

రామ=రాముడు: దశరథం=దశరథుడు: విద్ధి=అనుకో: మామ్=నేనే; జనకాత్మజ=జనకుని కూతురు; విద్ధి=అనుకో; అయోధ్యా=అయోధ్య; మాటవీం=అడవి; విద్ధి=అనుకో; గచ్ఛ=వెళ్లు; తాత=పుత్ర; యథా సుఖమ్=సుఖంగా

లక్ష్మణా! రాముడే దశరథుడు అనుకో,

ఆధ్యాత్మికం

❋ ‘మొక్క’బడి ❋

# రాళ్లను పిండి చేసే ‘కొండపిండి’

ఎన్నో ఔషధ గుణాలు కలిగిన కొండపిండి ఆకు.. నీరు, తేమ ఉన్న ప్రదేశాలలో ఎక్కువగా పెరుగుతుంది. ఈ ఆకును సంస్కృతంలో బధ్ర లేదా పాషాణ భేది అంటారు. కొంతమంది దీనిని పిండితొండ లేదా తెలగపిండి కూర అంటారు. ఈ ఆకు ఇళ్లలో కంటే పొలాలలోనే ఎక్కువగా పెరుగుతుంది. తమిళనాడులో పొంగల్ (సంక్రాంతి పండుగ)కు ఇంటిని ఈ మొక్కతో అలంకరిస్తారు. కాండం మొత్తం గుంపులుగా కనిపించే తెల్లని పువ్వులతో ఈ మొక్కను సులువుగానే గుర్తించవచ్చు. దీనిని ఇంటి పెరట్లో కూడా పెంచుకోవచ్చు.

**లక్షణాలు**

ఇది బహువార్షిక మొక్క. ఇది సుమారు 75 సెంటీమీటర్ల వరకు ఎత్తు పెరుగుతుంది. కొండపిండి ఆకులు గుండ్రంగా లేదా కోడిగుడ్డు ఆకారంలో కణుపుకి ఒకటి చొప్పున వస్తుంటాయి. దీని పూలు చిన్నవిగా తెల్లటి రంగులో ఉంటాయి. ఈ ఆకు కషాయాన్ని రోజుకి రెండుసార్లు తీసుకుంటే మూత్రం లో రాళ్లు కరిగిపోతాయి. కషాయం చేసేటపుడు ఒక స్పూను ఉలవలు పొడి చేరిస్తే ఇంకా త్వరగా మంచి ఫలితం వస్తుంది.

కొండపిండి ఆకులోని అన్ని భాగాలలో ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను పశువులు, కోళ్లు కూడా చాలా ఇష్టంగా తింటాయి. ఈ ఆకును పప్పుగా, కూరగా, పచ్చడిగా చేసుకోవచ్చు.

**ఆరోగ్య ప్రయోజనాలు**

మూత్రం సాఫీగా రానప్పుడు నాలుగు లేదా ఐదు ఆకులు కడిగి నమలండి. ఈ ఆకు చేదు ఉండదు ఎవరైనా తినగలరు. ఇది తిన్న గంటలోపే మూత్రం విసర్జన జరుగుతుంది. ఈ ఆకు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది.

ఇది ఉబ్బసం చికిత్సకు ప్రభావవంతంగా పని చేస్తుంది. ఆస్తమా నిరోధక లక్షణాలు కలిగి ఉంది. రక్తంలో చక్కర స్థాయిలను నియంత్రిస్తుంది. శరీర బరువు తగ్గడాన్ని నివారిస్తుంది. దీని కషాయం

## దోర్బల పూర్ణిమాస్వాతి

సీతనే నేను (సుమిత్ర) అనుకో, అడవినే అయోధ్య అనుకో, సుఖంగా వెళ్లిరా!

రెండవ అర్థం:

రామ = రాముడు: (దశ = పక్షి) దశరథం = పక్షిని రథంగా కలిగిన వాడు, విష్ణువు; మామ్ = లక్ష్మీదేవి; జనకాత్మజ = జనకుని కూతురు; అయోధ్యా= శతదుర్భేద్యమయినది (వైకుంఠం); మాటవీం=అడవి; విద్ధి=అనుకో; గచ్ఛ = వెళ్లు; తాత=పుత్ర; యథా సుఖమ్=సుఖంగా.

ఓ పుత్రా! ఈ రాముడే శ్రీమహావిష్ణువు, సీతే శ్రీ మహాలక్ష్మి, వారిద్దరూ ఎక్కడ ఉంటే అదే వైకుంఠం అనుకుని సుఖంగా వెళ్లి రా!

మూడవ అర్థం:

రామ= రాముడు: దశరథం = దశరథుడు: విద్ధి=వలెనే: మామ్ = నీ తల్లి (కైకను ఉద్దేశించి); జనకాత్మజ = జనకుని కూతురు; విద్ధి = వలెనే; అయోధ్యా = అయోధ్య; మాటవీం = అడవి; విద్ధి=వలెనే; గచ్ఛ = వెళ్లు; తాత = పుత్ర; యథా సుఖమ్ = వీలయినంత సుఖంగా.

ఓ పుత్రా! నీ తండ్రి దశరథుడు భార్యమాటని విని, అత్యంత అమూల్యమయిన రాముని సాంగత్యం పోగొట్టుకుని ఎలా దుఃఖిస్తాడో, సీత మాట విని రాముడు కూడా అతనికి అమూల్యమయిన సీతను చేజార్చుకుని దుఃఖాన్ని పొందుతాడు.

రాముడు లేక అయోధ్య ఎలా శోకిస్తుందో అలాగే అరణ్యం కూడా సీత జాడ లేక శోకిస్తుంది. కనుక వీలయినంత ధైర్యం చెప్తూ రాముని చెంత ఉండు..అని లక్ష్మణునికి చెప్పినట్లే, బిడ్డల వనవాస గమనం వల్ల దుఃఖిస్తున్న కౌసల్యను సుమిత్ర ఓదార్చింది. తండ్రిని సత్యవాదిని చేయడానికే రాముడు అడవులకు వెళ్లాడని, ముల్లోకాలలోనూ గొప్పవాడైన రాముడు తప్పక తిరిగి వచ్చి నీ పాదాలు సేవిస్తాడని అనునయించింది.

ఈ విధంగా ఆమె పాత్ర నిడివి తక్కువే అయినా, ఎంతో ఉదాత్త పాత్రగా ప్రసిద్ధి కెక్కింది. ★



విరేచనాలకి విరుగుడుగా పని చేస్తుంది. క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగి ఉంది. ఈ ఆకు అద్భుతమైన నెఫ్రాలజీ రక్షణ లక్షణాలను కలిగి ఉంది.

తెలగపిండి ఆకును తీసుకోవడం వలన రక్తపు యూరియా, సీరం క్రియేటినిన్ అదుపులో ఉంటాయి. మూత్ర పిండాల వ్యాధులతో బాధ పడే వ్యక్తులకు ఇది మంచిది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నట్లయితే వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే ఈ ఆకును తీసుకోవడం మంచిది. గర్భిణులు, గర్భం కోసం ప్రయత్నం చేసే వారు కొండ పిండి ఆకు తీసుకోకూడదు. ★

❄ తాత్వి'కత' ❄

# మితంలోని హితం

మనుషులకు మొదట్లో ఏవిధమైన రోగాలూ, నొప్పులూ ఉండేవి కావట. ప్రకృతితో మమేకమై హాయిగా ఉంటూ వచ్చారు. మరణం అనేది లేకపోవడంతో దేనికీ భయపడకుండా బతుకుతూ వచ్చారు. ఓ మారు దేవుడు భూమ్మీదకు వచ్చాడు. అప్పుడు ఓ మనిషి 'మీరు మాకన్నా ఎందులో గొప్పవారో తెలీలేదు. మీకెందుకు మేము మొక్కాలి... పూజించాలి... ఆరాధించాలి?' అని ప్రశ్నలు సంధించాడు. ఆ మాటల్లో ఒకింత గర్వం కనిపించింది. దీంతో దేవుడికి కోపం వచ్చింది. అంతేకాదు, మనుషులు తమను గుర్తించాలన్న కారణంగా వారికి



జబ్బులు, బాధలు, మరణం వంటివి కల్పిస్తూ శపించాడు. ఆ తర్వాతే మనుషులకు కష్టాలు మొదలయ్యాయి. జబ్బులు పడ్డారు. బాధలు అనుభవించారు. తప్పులు చేయసాగారు. కష్టాలు పడ్డారు. మరణించారు. కనుకే మనుషులు జబ్బులు పడ్డప్పుడు దేవుడి కాళ్లమీద పడి తమను ఆదుకోమని వేడుకుంటుంటారు. జీవితం కొందరికి జబ్బుల ద్వారానే అనుభవాన్ని నేర్పుతుంది. జబ్బులు వచ్చినప్పుడు వాటిని తగ్గించుకోవడానికి, అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై మనిషి దృష్టి పెట్టవలసి వచ్చింది. జబ్బుల నుంచి బయటపడేందుకు దేవుడిని పూజించడానికి రకరకాల కథలు ఉన్నాయి. జబ్బు నుంచి కోలుకున్న తర్వాత దేవుడి పట్ల కృతజ్ఞతాపూర్వకంగా ఎలా ఉండాలో కూడా చెప్పడానికి అనేక కథలు ఉన్నాయి.

'నోరు కట్టుకో' అని పెద్దలు అనుభవజ్ఞులు చెబుతుంటారు. అది కేవలం అతిగా తినేవారిని ఉద్దేశించి చెప్పే మాట కాదు. మాట్లాడడంలోనూ జాగ్రత్తగా ఉండాలని. ఎదుటివారిని చిత్తమొచ్చినట్లు మాట్లాడడం తగదని కూడా చెబుతుంది. ★





21

అనేక రాజ్యాలలో నివసించిన కాలంలో, అప్పుడు ప్రయాణాలలో జరిగిన పొరపాట్లకూ, తప్పనిసరై చేసిన అపరాధాలకూ ప్రాయశ్చిత్త కర్మ చేసుకున్న తరువాత వరాహమిహిరుడు విక్రమాదిత్య చక్రవర్తిని దర్శించాడు. తాను నేర్చుకున్న విద్యల గురించి నిండు సభలో సంక్షిప్తంగా చెప్పి, తాను రచించిన పంచ సిద్ధాంతిక గ్రంథాన్ని సార్వభౌముని ముందుంచాడు. ఆ గ్రంథాన్ని భూర్జపత్రాలపై రాసేందుకు లేఖకులను నియమించిన తర్వాత విక్రముడు మిహిరుని తన వెంట ప్రాసాదానికి తీసికొని వెళ్లాడు.

స్నేహితుల మధ్య అనేక విషయాల మీద సంభాషణ జరిగింది. మిహిరుడు తాను చదివిన గ్రీక్, రోమ్, ఈజిప్టు చరిత్రలను విక్రమునకు చెప్పాడు. పిరమిడ్ల గురించి విన్న విక్రమాదిత్యుడు వరాహమిహిరుని వలెనే స్పందించాడు.

"వ్యక్తి మరణించినా ఆత్మ శరీరాన్ని వీడదా? ఆ సిద్ధాంతం నిజమని అంగీకరించెదము గాక! కానీ అటువంటి ఆత్మకై విశాలమైన, ఎత్తైన కట్టడాలా? అందుకోసం నరబలులా? ఏలికలలో అంతటి స్వార్థ పరులుంటారా? మరణించిన వారిని పూజించేందుకు పురోహితులా? ఇదేమి సంస్కృతి?"

"నేను కూడా నీవనుకున్నట్టే అనుకున్నాను. భగవంతుడిని పూజించడం, ఆలయాలు నిర్మించడం ధర్మం. విద్య కోసం వెళ్లినాను కానీ మ్లేచ్ఛుల మధ్య, అనార్యుల మధ్య నివసించడం కష్టమని అనేక సందర్భాలలో అనిపించింది".



పాలంకి సత్య

"అనాగరిక జీవనం నుండి ప్రజలను రక్షించడం నా కర్తవ్యంగా భావించి, దేవాలయాలూ, విద్యాలయాలూ నిర్మించాను" అంటూ విక్రముడు తాను ఎడారి ప్రాంతంలో ప్రజల కోసం కల్పించిన సౌకర్యాల గురించి వివరించాడు.

"ఆ సమయంలో నీవు నా వెంట ఉంటే బాగుండు ననుకున్నాను. ఆలయ నిర్మాణానికీ లింగ ప్రతిష్టకూ ముహూర్తం నీవు నిర్ణయించి ఉంటే నాకు తృప్తిగా ఉండేది".

"అదేమి మాట? శాస్త్రజ్ఞులెందరో నీతో ఉన్నారు కదా!"

మిహిరుని మాటలతో తృప్తి చెందని విక్రముడు ఆలయ నిర్మాణ ముహూర్తం చెప్పి, ముహూర్తబలం ఎంతటిదో అడిగాడు. మిహిరుడు ఆలయమెక్కడ ఉన్నదో తెలుసుకుని, లెక్కలు కట్టి, బాగానే ఉన్నదన్నాడు.

"విక్రమా! నేను కొంత శాస్త్రజ్ఞానం కలిగిన వాడనే కానీ సర్వజ్ఞుడను కాను. భవిష్యత్తును కొంతవరకే దర్శించగలను. సూర్యోదయం అన్ని చోట్లా ఒకేసారి జరగదు. ఆ విషయం తెలియకనో, లేక మరిచిపోయో ముహూర్తం ఉజ్జయినిలో సూర్యోదయ సమయమాధారంగా నిర్ణయించినారు."

"అందువలన...."

"ఆరు లేదా ఏడువందల సంవత్సరాల వరకూ అక్కడ దేవతా పూజలు జరగగలవు. ఆపైన దేవుడొక్కడే అని చెప్పి, ఆ దేవునకు ఒక పేరు పెట్టి ఆరాధించే ధర్మం ఉద్భవిస్తుంది. ఆ దేవుని పేరనే అక్కడ ప్రార్థన జరుగగలదు. నీవు ప్రతిష్ఠించిన లింగం మాత్రం శాశ్వతంగా నిలిచి ఉండగలదు".

"ఏ రూపంలో ఆరాధించినా పరమాత్మకే చేరుతుందని భరతభూమి వాసుల నమ్మకం. భగవన్నిర్ణయం ఎలా ఉంటే అట్లే అగును గాక" అని విక్రమాదిత్యుడు మహాకాళుని ఆలయం వైపు తిరిగి నమస్కరించాడు.

* * *

వరాహమిహిరునికి సమయం చక్కగా గడచిపోతోంది. నూతన గ్రంథ రచనలో, ముందు రాసిన వాటికి మెరుగులు దిద్దడంలో లీనమైన అతని వద్దకు కుమారుడు పృథుయశస్సు వచ్చి నమస్కరించి, "నాన్నగారూ! ఎవరైనా మరణించినప్పుడు మొదటి సంవత్సరం మాత్రమే నెలకొకసారి పితృదేవతార్చన ఎందుకు చేస్తామో తెలుసునా?" అని అడిగాడు.

పుత్రుని చూసి ముచ్చట పడిన వరాహమిహిరుడు "నువ్వే చెప్పు!" అన్నాడు.

"పితృదేవతలు ఒక సంవత్సరం పాటు చంద్రలోకంలో ఉంటారు. చంద్రుని గమనిస్తే ఒక కుందేలు ఎల్లవేళలా కన్పిస్తుంది. ఎందుకంటే చంద్రుడు తన చుట్టూ తాను తిరిగే సమయమూ, భూమి చుట్టూ తిరిగే సమయమూ ఒక్కటే. చంద్ర భ్రమణం ఒక నెల కాబట్టి, చంద్రునికి ఒక దినం భూమిపై నెలతో సమానం. మనం ప్రతిదినం భుజించినట్లే పితృదేవతలకు కూడా ప్రతిదినం ఆహారమర్పించాలి. అంటే నెలకొకసారి పితృదేవతార్చన చేస్తే సరిపోతుంది."

"ఈ విషయాలు ఎవరు నేర్పించారు తండ్రీ!"

"అమ్మ నేర్పించింది. అమ్మకు అన్ని విద్యలూ తెలుసు!" అంటూ వెళ్లిపోయాడు.

అక్కడే నిలబడిన ఖనా "తండ్రిగారికి ప్రపంచమంతటికీ విజ్ఞానబోధ చేయడానికి ఉన్న ఆసక్తి కుమారుడికి బోధించటంలో లేదు" అన్నది.

"నీకు మాత్రమే నేర్పవలసినది రచిస్తున్నాను. వచ్చి చూడు!" అని దగ్గరకు పిలిచి రాస్తున్న శ్లోకం చూపించాడు.

"ఇదివరలో రచించిన దానికి మెరుగులు దిద్దినట్లున్నది."

"మన ప్రేమైక జీవితానికి కూడా మెరుగులు దిద్దుతునే ఉన్నాను కదా!" అన్నాడతడు. ఖనా సిగ్గు, కోపం, ప్రేమ సమపాళ్లలో ప్రదర్శించింది.

* * *

విక్రముని కోరికపై వరాహమిహిరుడు రాజ

ప్రాసాదానికి వెళ్లాడు. భటుడు దారి చూపగా లోనికి వెళ్లి స్నేహితుని వద్ద కూర్చున్నాడు.

“నేపాల రాజ్యం నుండి వార్త వచ్చింది. నేను అక్కడకు రెండుసార్లు వెళ్లాను. మొదటిది దిగ్విజయ యాత్రా సంరంభంలో జరిగింది. పసిబాలుడు మానదేవుడు చిత్రంగా సంధి కోరాడు. అతనిపై కలిగిన సోదర భావంతో అతని ఆహ్వానం అంగీకరించి మరొకసారి వెళ్లాను. నా రాకను పురస్కరించుకుని నేను నేపాలంలో అడుగుపెట్టిన రోజునుంచి కాల గణనను జరుప నిశ్చయించానని అతడు వార్త పంపినాడు. ఈ విషయమై నీ అభిప్రాయ మేమి?”

“కలియుగాది నుండి కానీ, ధర్మరాజు పట్టాభిషేకం నుండి కానీ కాలగణన జరిగేది. ఆ తర్వాత అనేకమంది రాజులు, రాజవంశాలు తమ పేరును చిరస్థాయిగా నిలబెట్టు కొనడానికి తమ కాలం నుండి కాలగణనచేయమని ఆదేశించారు. రోమ్ నగర నిర్మాణ సమయమే రోమ్ వాసుల కాలగణనకు ఆరంభం.”

‘‘నీవు కలి యుగాది నుండి కానీ, యుధిష్టిరుని పట్టాభిషేకం నుండి కాని కాలగణన నీ గ్రంథాలలో చేయ లేదు కదా!”

“నా కాలగణన ఆంధ్ర శాతవాహన చక్రవర్తి మేఖస్వాతి పట్టం కట్టుకున్న రోజు నుండి చేశాను. కానీ ఆ శకం నేటికీ తక్కువమంది వాడుతు న్నారు. నీ పేరున ఉన్న శకం శాశ్వతం కావడానికి నీవు శకకర్త యుధిష్టిరుని ఉద్దేశించి పూజలు చేయడం మంచిది”.



“ఆ పూజ పాండవ రాజధాని ఇంద్రప్రస్థంలోనే జరుగుగాక. నేడే సన్నాహాలు ప్రారంభిస్తాను”.

(విక్రమ శకం క్రీస్తుపూర్వం 57వ సంవత్సరంలో ప్రారంభమైనదని అందరకూ తెలుసు. చక్రవర్తికి నిజ అనే భార్య ద్వారా కలిగిన పుత్రుడు ప్రతిష్టాన రాజ్యానికి దత్తుడైనాడు. నిజకూ విక్రమునికీ ప్రపౌత్రుడైన శాలివాహనుని పేర ఆరంభమైన శకం దక్షిణ భారతంలో ప్రసిద్ధం. అదే జాతీయశకం)

* * *

జూలియస్ సీజర్‌కు క్లియోపాత్రా మీద వ్యామోహం తీరకముందే అతనికి రోమ్ నుండి సంకేతాలు చేరినాయి. చిరకాలం రాజధానిని వదలి ఉండటం శ్రేయోదాయకం కాదు. తప్పనిసరి పరిస్థితులలో రోమ్‌కు తిరిగి వచ్చిన సీజర్ తాను ఈజిప్టులో సాధించిన విజయాలకు గుర్తుగా ఉత్సవాలు జరపాలని నిర్ణయించాడు. ప్రత్యేకంగా ఏం చేయాలని ఆలోచిస్తుండగానే అతనికి వెర్సింజి టోరిక్స్ గుర్తుకు వచ్చాడు. తాను గాలియాను జయించే ప్రయత్నంలో ఉన్నప్పుడు వెర్సింజిటోరిక్స్ అన్ని తెగల సైనికులనూ సమీకరించి తనపై యుద్ధం

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ప్రారంభించాడు. తాను సామాన్య ప్రజలను ఊచకోత కోయిస్తూ ఉండగా అతడు భరించలేక లొంగి పోయాడు. ప్రస్తుతం కారాగారంలో ఉన్న వెర్సింజిటోరిక్స్ విజయోత్సవంలో భాగమగుగాక. సీజర్ పెదవులపై నవ్వు కదలాడింది.

చెరసాలలో ఉన్న వెర్సింజిటోరిక్స్‌ను నగర మంతా తిప్పి, అందరూ చూస్తూ ఉండగానే శిరచ్ఛేదం చేశారు. దీనితో తాను రెండు విషయాలను జన సమూహాలకు తెలియచెప్పానని సీజర్ అనుకున్నాడు. శత్రుశేషం అనే పదం సీజర్ నిఘంటువులో లేదు. ప్రభువు తన విజయం గురించి ఆలోచించాలి కానీ ప్రజల ప్రాణాలు ముఖ్యమనుకొనరాదు. అలా ఆలోచిస్తే వెర్సింజిటోరిక్స్‌కి పట్టిన గతి ఎంతటి వీరునికైనా తప్పదు.

కానీ ప్రభువు తలచినట్లుగా ప్రజలు తలచలేదు. జన సమూహంలో అసంతృప్తి మొదలయింది. రోమ్‌లో అనేక వందల సంవత్సరాలుగా ప్రజాపాలన సాగుతున్నది. నేడు నియంత పాలన మొదలు కావడమే కాదు ప్రజా సంక్షేమం వెనుక పడింది. ఈ నియంతృత్వాన్ని కొనసాగనీయరాదు.

అనేక సమావేశాలు జరిగాయి. సీజర్‌ను ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా చంపాలో నిర్ణయమైంది. పాలనా మందిరంలో వరుసగా అనేకులు కత్తితో పొడిచారు. చివరగా పొడిచినది మార్కస్ బ్రూటస్.

సీజర్ ఆశ్చర్యంగానూ, ఆవేదనతోనూ చూశాడు. ఈతడు తన పుత్రుడు కాదా? తన పుత్రుడేనని ఇతనికి తెలియదా? తెలిసి కూడా తనను చంపడానికి పూనుకున్నాడా?

మరణించే జూలియస్ సీజర్ నోట వచ్చిన చివర మాటలు "బ్రూటస్, నువ్వు కూడా...

ఏమనదల్చుకున్నాడు సీజర్?

''బ్రూటస్, నువ్వు కూడా నన్ను చంప సమకట్టావా?" అన్న ఆశ్చర్యమా? లేక, "బ్రూటస్, నువ్వు కూడా నావలెనే హత్యకు గురి అవుతావు" అన్న శాపమా?

ఎవరికి ఎరుక?

✻ ✻ ✻

పూజకు ఇంద్రప్రస్థంలో సర్వం సన్నద్ధమైనదన్న వార్త వచ్చిన తర్వాత విక్రమాదిత్యుడు తన పట్టమహిషితో, సంతానంతో, పరివారంతో తరలి వెళ్లినాడు. ముందుగా యోగమాయాదేవి దర్శనం కోసం వీరలక్ష్మీదేవితో కలసి వెళ్లి, దేవిని పూజించి, వెలుపలకు వచ్చి, ఉపస్థితుడైనాడు.

"వీరా! చాలా ఏళ్లకు ముందు ఈ చెట్టు క్రింద కూర్చుని ఉండగా నా పాదాల వద్ద అశోక పుష్పాలు పడినాయి. శిరసు మీద పారిజాతాలు వర్షించాయి. ఎలా జరిగిందో! ఆ రహస్యమేమో నేటికీ తెలియలేదు."

విక్రమునిపై అలక ప్రదర్శిస్తూ అతని ప్రియసతి "నాలో నిద్రాణమైన స్త్రీత్వాన్ని మేలు కొలిపి, మీ దాసిగా చేసికొన్నారు. లేకపోతే నేనే భరత ఖండమంతటికీ ఏలికనై ఉందునేమో! వీరవిద్యలనూ, రాజనీతినీ నేర్చిన దానను" అన్నది.

"నీవు దాసివా? నా ఏలికవు. భరతభూమికీ ఏలికవే"

"మాటలలో మిమ్ము మించగలనా?"

పురోహితుడు, పండితులు వచ్చి చక్రవర్తికి యాగారంభ సమయమైందని తెలిపారు. మూడు రోజులు యజ్ఞయాగాలు జరిగాయి. సార్వభౌముడు అనేక దానాలు చేశాడు. వివిధ రాజ్యాల నుండి రాజులూ, సామంతులూ సామాన్య జనులూ వచ్చి, యాగం తిలకించి, సంతోషించారు.

✻ ✻ ✻

యాగానంతరం విక్రమాదిత్యుడు వరాహ మిహిరునితో కలసి యోగ మాయాదేవి మందిర సమీపంలో నిర్మించిన స్తంభం వద్దకు వెళ్లాడు. ఇరువురి కుటుంబ సభ్యులూ వెంట ఉన్నారు.

"ధర్మరాజు మందిరమీస్థలంలోనే ఉండేదని జనశ్రుతి. అందుకు ఆయనకు గుర్తుగా ఇక్కడ విజయస్తంభం ప్రతిష్ఠించారు. అధర్మం మీద ధర్మం జయిస్తుందనడానికి ఈ స్తంభమే తార్కాణంగా నిలబెట్టాలని ఆకాంక్ష".

వాస్తు శిల్పులు స్తంభం గురించి వివరాలు తెలిపారు. ''చక్రవర్తులు విజయ స్తంభాన్ని నిర్మించమని మాత్రమే ఆదేశించలేదు. అది ఖగోళ శాస్త్రజ్ఞులకు ఉపయుక్తంగా ఉండాలని ఆజ్ఞాపించారు.

మిహిరుని ముఖంలో కృతజ్ఞతా, ఆనందం కలిసి నాట్యమాడేయి. విక్రమాదిత్యుడు "ఈ కట్టడం కోసం వివిధ రాజ్యాల నుండి శిల్పులు వచ్చారు. పారసీక దేశం నుండి ప్రత్యేకంగా కొందరిని రప్పించాం. ఎత్తైన కట్టడాల నిర్మాణంలో వారు సిద్ధహస్తులని నీకు చెప్పనక్కరలేదు. వారి అధిపతి వాస్తు శాస్త్రమే కాదు, ఖగోళశాస్త్రం కూడా అభ్యసించినారట. ఆ వ్యక్తి ఒక స్త్రీ కావడమే విశేషం" అని చెప్పి భటుని పిలిచి ఆమెను రప్పించాడు. మిహిరుడు ఆనందాశ్చర్యాలతో "హెలీనా, నీవా?" అన్నాడు.



ఏడు అంతస్తులతో ఈ కట్టడమున్నది. ఏడు అంతస్తులు వారంలోని ఏడు రోజులకు ప్రతీక. పైవరకూ ఎక్కడానికి మూడు వందల అరవై మెట్లున్నాయి. సంవత్సరానికి పన్నెండు నెలలు, నెలకు ముప్పది తిథులు. అనగా ఏడాదికి మూడువందల అరువది తిథులు. అదే సంఖ్యలో మెట్లు ఉన్నాయి. ప్రతి అంతస్తులోనూ వివిధ రాశులను వివిధ సమయాలలో గమనించే ఏర్పాట్లు చేశారు. స్తంభం చుట్టూ ఇరువది ఏడు నక్షత్రాల కోసం దేవాలయాలు నిర్మించారు" అంటూ వివరించారు.

విక్రముడు వరాహమిహిరుని వంక చూసి "నా మిత్రునికిది చిరు కానుక. ఈ స్తంభం వద్ద శాస్త్రవేత్తల కోసం నివాస గృహాలు కూడా ఉన్నాయి. ఈ ప్రాంతం నీ పేరనే మిహిరావళి అని అంటారు" అన్నాడు.

(నేడు దేశ రాజధానిలో మెహ్రౌలి అని పిలుచుకునే ప్రాంతం ఇదే. కుతుబ్‌మినార్ భారతీయ కట్టడమని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు)

మిహిరుని ముఖంలో కృతజ్ఞతా, ఆనందం కలిసి నాట్యమాడేయి. విక్రమాదిత్యుడు "ఈ కట్టడం కోసం వివిధ రాజ్యాల నుండి శిల్పులు వచ్చారు. పారసీక దేశం నుండి ప్రత్యేకంగా కొందరిని రప్పించాం. ఎత్తైన కట్టడాల నిర్మాణంలో వారు సిద్ధహస్తులని నీకు చెప్పనక్కరలేదు. వారి అధిపతి వాస్తు శాస్త్రమే కాదు, ఖగోళశాస్త్రం కూడా అభ్యసించినారట. ఆ వ్యక్తి ఒక స్త్రీ కావడమే విశేషం" అని చెప్పి భటుని పిలిచి ఆమెను రప్పించాడు.

మిహిరుడు ఆనందాశ్చర్యాలతో ''హెలీనా, నీవా?" అన్నాడు.

"వింతగా ఉన్నదా?"

"వింత ఏముంది? పిరమిడ్ల నిర్మాణ రహస్యం తెలిసినదానవు. ఆర్కిమెడిస్ వంశస్థురాలవు. నీకు ఈ పని సులభమే".

"పారసీక దేశంలో మీ గురువులింట నాకు ఆశ్రయం కల్పించినారు. ఆయన నన్ను పుత్రికవలె ఆదరించడమే కాదు, శిష్యురాలిగా స్వీకరించి ఖగోళశాస్త్రం నేర్పినారు. భరతఖండ చక్రవర్తి పారసీక రాజును శిల్పులను పంపమని కోరినపుడు నేను రావడానికి అవకాశం దొరికింది".

వరాహమిహిరుడు విక్రమాదిత్యునితో తనకు హెలీనాతో పరిచయమెలా జరిగిందో చెప్పి, ఆపైన ఖనాను పిలిచి ఆమెకు హెలీనాను చూపించాడు.

"నీ గురించి వినడమే. ఈనాడు చూడగలిగాను" అంటూ ఖనా హెలీనాకు చిరకాల మిత్రురాలిని వలె కౌగిలించుకుంది.

యవన, పారసీక, సంస్కృత భాషలు మూడింటి లోనూ సంభాషిస్తున్న తన ప్రియసతినీ, ప్రాణ మిత్రురాలినీ చూసి వరాహమిహిరుడు ఆనందించాడు.

✻ ✻ ✻

వైశాఖ పూర్ణిమ.. వేసవి మొదలయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. విక్రమాదిత్య, వరాహమిహిరులు రాత్రి మొదటి జాములో విజయ స్తంభం మీదకు వెళ్లారు. చక్రవర్తి ఆజ్ఞపై భటులు క్రిందనే ఉండి పోయారు.

పున్నమి నాటి చంద్రుడు వెండి వెలుగులను కురిపిస్తున్నాడు. దూరాన ఉన్న నది పైనుండి చల్లని గాలి వీస్తున్నది. ప్రకృతి రమణీయతను చూసి ఆనందిస్తూ మిత్రులు కొంతసేపు ఉండిపోయారు.

రాజులకు ఎల్లవేళలా రాచకార్యాలు మనసులో మెదలుతూనే ఉంటాయి. ఆనాడు ఉదయం చారుడు తెచ్చిన వార్త గుర్తుకు వచ్చిన విక్రముడు "నేడు రోమ్ నుండి వార్తహరుడు వచ్చినాడు. జూలియస్ సీజర్ నియంతృత్వం భరించలేని ప్రజలు తిరగబడి హత్య చేసినారట. అతనిని చంపినవారిలో అతని అక్రమ సంతానం సైతమున్నదట" అన్నాడు.

మిహిరుడు "ప్రభువు ప్రజలను కన్నబిడ్డల వలె కాపాడాలి తప్ప వారి నుంచి పన్నులు స్వీకరించడమే తమ పని అనుకొనరాదు. జయించిన రాజ్యాలలో దోపిడీ చేయరాదు. అక్కడ ప్రజలను మట్ట పెట్టరాదు. వ్యభిచారం నిషిద్ధమని మరువరాదు. అర్థకామాలకు ఇచ్చిన విలువ సీజర్ ధర్మానికి ఇవ్వలేదు".

"ధర్మమే జయిస్తుందన్న దానికి ఇది ఒక తార్కాణమేమో!" అన్న విక్రముడు ఒక క్షణమాగి,



**"మిహిరా, నీవంటి శాస్త్ర విజ్ఞానవేత్త నా స్నేహితుడు కావడం నా అదృష్టం."**
**"విక్రమా! నీవంటి ప్రజాపాలకుడు నా మిత్రుడు కావడం నా పూర్వజన్మ సుకృతం."**
**అప్రయత్నంగా ఇరువురూ ఆలింగనం చేసికొన్నారు. ఇరువరిలో ఒక్కటే ఆకాంక్ష.**

"కవికుల గురువు కాళిదాసు రఘువంశ రాజులను పరిచయం చేస్తూ, యశసే విజిగీషూణాం, ప్రజాయై గృహమేధినాం అని వర్ణించారు. జైత్రయాత్ర కీర్తి కోసమే, వివాహమన్నది సంతాన ప్రాప్తికే అని పాలకులు మరువరాదు" అన్నాడు.

"నీవంటి ప్రభువు భరతభూమి అదృష్టం".

"నాదేముంది! కర్తవ్య పాలన చేస్తున్నాను. అంతే" అన్న విక్రముడు మాట మార్చి "పున్నమి చంద్రుడు విశాఖా నక్షత్రంతో కలసి శోభిస్తున్నాడు" అన్నాడు.

మిహిరుడు "విశాఖ నక్షత్రానికి పూర్వనామం రాధ. అందుకే విశాఖ లేదా రాధ అనే నక్షత్రానికి తర్వాత నక్షత్రం అనూరాధ. విశాఖ అన్న పేరెలా వచ్చిందో తెలుసా? విషు బిందువు ఆ నక్షత్రంలో ఉండేది. వృత్తాన్ని సమానంగా రెండుగా విడగొట్టడం చేతనే విదళిత శాఖ లేదా విశాఖ అన్న పేరు వచ్చింది. విషు చలము..." అంటూ చెప్తున్న మిహిరునితో విక్రముడు పరిహాస పూర్వకంగా" ఇప్పుడు కూడా శాస్త్ర చర్చేనా?" అన్నాడు.

"నీవు పరరాజ్య విషయాలు మాట్లాడలేదా?"

ఇరువురూ నవ్వుకున్నారు.

"మిహిరా, నీవంటి శాస్త్ర విజ్ఞానవేత్త నా స్నేహితుడు కావడం నా అదృష్టం."

"విక్రమా! నీవంటి ప్రజాపాలకుడు నా మిత్రుడు కావడం నా పూర్వజన్మ సుకృతం."

అప్రయత్నంగా ఇరువురూ ఆలింగనం చేసికొన్నారు. ఇరువరిలో ఒక్కటే ఆకాంక్ష.

భరతఖండ శాస్త్ర విజ్ఞానం నలుదిశలా వ్యాపించు గాక!

భరతభూమి ధర్మజ్యోతి సర్వవేళలా వెలుగు చుండుగాక!

**ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః**

**(సమాప్తం)**

**జాగృతి** ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి
**స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక**
'నవలల పోటీ- 2023'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..



1936-2022

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 21 జూన్, 2023**

# ప్రగతి పల్లవిస్తే ఉగ్ర


**ఒకప్పుడు తీవ్రవాదానికి నెలవులుగా ఉన్న ప్రాంతాలలో నేడు అభివృద్ధిపూలు పూస్తున్నాయి. ప్రజలు ఇప్పుడు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇటు జమ్ముకశ్మీర్లో గానీ, అటు ఈశాన్య రాష్ట్రాల్లో గానీ పరిస్థితులు మునుపట్లా లేవు. రెడ్ కారిడార్ పేరుతో ఒకప్పుడు దేశాన్ని సంక్షోభంలోకి నెట్టిన వామపక్ష ఉగ్రవాదం చత్తీస్‌గఢ్‌కు పరిమితమైంది. తీవ్రవాదుల దాడులు, తుపాకుల మోతలు, సైన్యం, పోలీసుల పదఘట్టనలతో సాగిన వారి దైనందిన జీవితంలో ఇప్పుడు ప్రశాంతత వచ్చింది. ఇదంతా ఒక్క రోజులో సాధ్యం కాలేదు. మోదీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో సాధించిన ఘనతగా చెప్పుకోవాలి.**

ఇవాళ్టి ఉగ్రవాదం స్వరూప స్వభావాలు వేరు. స్లీపర్ సెల్స్ వంటి ప్రమాదకర పంథాలు అమలవుతున్నాయి. పొరుగు దేశాల మద్దతుతో సాగే ఉగ్రవాదం మరొకటి. చాలా సైబర్ నేరాలు కూడా ఉగ్రవాదంతో సంబంధం ఉన్నవే. హక్కుల పేరుతో మతం చాటున సాగుతున్న ఉగ్రవాదం కూడా బాగా విస్తరించింది. ఇవన్నీ ఏ ప్రభుత్వానికైనా సవాలే. అయినా దేశ సమగ్రత, భద్రతల విషయంలో రాజీ పడని మోదీ ప్రభుత్వ కఠిన వైఖరితో దేశవ్యాప్తంగా తీవ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. అటువంటి సంఘటనలు తగ్గటంతో పాటు మరణాల రేటు తగ్గటం వంటి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. మే 21 'యాంటీ టెర్రరిజం డే' సందర్భంగా ఆ అంశాలను ఒకసారి సమీక్షించుకోవాలి.

రాళ్లదాడులు, సాధారణ ప్రజల హత్యలు, పండిత్‌ల మీద హత్యాకాండ వార్త వినపడని రోజు జమ్మూకశ్మీర్‌లో కొద్దికాలం క్రితం వరకు లేవు. ఈ నేపథ్యంలో ఆర్టికల్ 370, 35 రద్దు చేయటం చారిత్రక పరిణామం. రాజ్యాంగ సవరణ ద్వారా ఆగస్టు 5, 2019నుంచి జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లకు సమాన ఫెడరల్ హక్కులు లభించాయి. ఒకే జెండా, ఏకైక సిటిజన్ షిప్, ఒకే చట్టం అమల్లోకి వచ్చాయి. ఆర్టికల్ 370 రద్దు ప్రభావం క్షేత్రస్థాయిలో కనిపించింది. తీవ్రవాద కార్యకలాపాలు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, అక్టోబరు2, 2016 నుంచి ఆగస్టు 4, 2019 వరకూ 959 సంఘటనలు చోటు చేసుకుంటే, ఆగస్టు5, 2019 నుంచి జూన్ 6, 2022 వరకూ 654 సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాగే మరణాల సంఖ్య కూడా తగ్గింది. అక్టోబరు2, 2016 నుంచి ఆగస్టు 4,2019 వరకూ 137 మంది చనిపోతే, ఆగస్టు 5, 2019 నుంచి జూన్ 6, 2022 వరకూ 118 మరణాలు సంభవించాయి. తీవ్రవాద సంఘటనల్లో 32 శాతం, మరణాల్లో 14 శాతం తగ్గుదల కనిపించింది. సెక్యూరిటీ సిబ్బంది మరణాల్లో 52 శాతం, కొత్తగా తీవ్రవాదుల చేరికలు 14 శాతం తగ్గాయి. తీవ్రవాద కార్యకలాపాలు, చొరబాట్లు, రాళ్లదాడులు వంటివి కూడా తగ్గిపోయాయి. 2004 నాటితో పోలిస్తే, సెక్యూరిటీ సిబ్బంది మరణాలు 70 శాతం తగ్గటం చెప్పుకోదగ్గ పరిణామం.

ఉగ్రవాదానికి దోహదం చేయగలవన్న కొన్ని పరిస్థితులను కూడా మోదీ ప్రభుత్వం మార్చే ప్రయత్నం చేసింది. ఉగ్రవాద నిర్మూలన, సమస్యల పరిష్కారానికి చొరవ ఈ రెండూ ఉగ్రవాద సమస్యను చల్లార్చడానికి ఉపయోగపడినాయి. జమ్మూకశ్మీర్‌లో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరచటానికి ఇండస్ట్రియల్ డెవలప్మెంటు ప్రాజెక్టును ప్రారంభించారు. టూరిజం పాలసీ-2020ని సవరించారు. టూరిజం డిపార్ట్‌మెంటు 75 ఆఫ్ బీట్ డెస్టినేషన్లను గుర్తించి అక్కడ ప్రాథమిక సౌకర్యాలు కల్పించింది. కొవిడ్ కారణంగా దెబ్బతిన్న టూరిజం సంస్థలకు రూ.17.44 కోట్ల ఆర్థిక సాయం అందించారు. అక్టోబరు 2021లో శ్రీనగర్ నుంచి షార్జాకు ప్రత్యేకంగా విమానాన్ని ప్రారంభించారు. అలాగే కొత్తగా రాత్రి విమానాలను ప్రారంభించారు. దాంతో 2022 మొదటి ఆరునెలల్లోనే 80 లక్షల మంది టూరిస్టులు జమ్ముకశ్మీర్ ను సందర్శించారు. ఒక్క మే నెలలోనే 22 లక్షల మంది సందర్శించటం రికార్డుగా చెప్పుకోవాలి. ప్రధాని డెవలప్‌మెంటు ప్యాకేజీ కింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. రూ. 80వేల కోట్లతో 63 ప్రాజెక్టులు, రూ.58,477 కోట్లతో 53 ప్రాజెక్టులు కొనసాగుతుంటే, 29 ప్రాజెక్టులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. విద్యుదుత్పత్తి ప్రాజెక్టులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే నెట్‌వర్కుల విస్తరణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 28,400 కోట్లతో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. జమ్ముకశ్మీర్ ఇండస్ట్రియల్ పాలసీని ప్రకటించారు. ఇవన్నీ జమ్మూకశ్మీర్ ముఖచిత్రాన్ని మార్చేందుకు దోహదం చేశాయి.

ఈశాన్య రాష్ట్రాల్లో హింస విధ్వంసాల రూపురేఖలు వేరు. ఒకవైపు క్రైస్తవ మిషనరీల వేర్పాటువాదం, మరొక వైపు గిరిజన తెగల మధ్య నిరంతర ఘర్షణలు ఈశాన్యాన్ని రావణకాష్టంగా మార్చాయి. అక్కడి వాతావరణం పూర్తిగా మారి పోయింది. హింస తగ్గుముఖం పట్టింది. 2006-14 మధ్య 8,700 సంఘటనలు చోటుచేసుకుంటే, 2014-22 మధ్య 2773 సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంఘటనల్లో 68 శాతం తగ్గుదల కనిపించింది. మరణాల్లోనూ 60 శాతం తగ్గుదల ఉంది. 2006-14 మధ్య 304 మంది చనిపోతే, 2014-22 మధ్య 123 సంఘ టనలు చోటుచేసుకున్నాయి. పౌరుల మరణాల విషయానికొస్తే, 2006-14 మధ్య 1890 మంది చనిపోతే, 2014-22 మధ్య 317 మంది మరణించారు. తగ్గుదల శాతం 60. ఈశాన్య రాష్ట్రాల్లో జీడీపీని స్వాతంత్ర్యానికి ముందున్న స్థాయికి చేర్చటం, ప్రశాంతతకు నెలవుగా మార్చటం అన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ముందుకెళ్లింది. సాయుధ దళాల ప్రత్యేక చట్టాల పరిధిని కుదించారు. అస్సాంలో 60 శాతం ప్రదేశం, మణిపూర్ లో 15 పోలీసు స్టేషన్లు, 16 జిల్లాలు, అరుణాచలప్రదేశ్‌లో మూడు జిల్లాలు తప్ప మిగిలిన ప్రదేశం, నాగాలాండ్‌లో 7 జిల్లాలోని 15 పోలీసు స్టేషన్ల ప్రాంతం, త్రిపుర, మేఘాలయాల్లో మొత్తం రాష్ట్రం అంతా ఈ పరిధి నుంచి తొలగించారు. 'లుక్ ఈస్ట్ పాలసీ' పేరుతో ఈశాన్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టారు. 2022-23 బడ్జెట్ లో 2014-15తో పోలిస్తే 110 శాతం బడ్జెట్ పెంచారు. నేషనల్ రోప్ వే డెవలప్మెంటు ప్రోగ్రామ్, నేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు, రైలు, విమానయానంల కనెక్టివిటీని పెంచారు. 2014-15 నుంచి రూ.48,575 కోట్లతో 5,695కోట్ల రోడ్లను నిర్మించారు. జిరిబం-ఇంఫాల్ రైల్వే లైన్ ప్రాజెక్టు ప్రారంభించారు. బంగ్లాదేశ్ తో కనెక్టివిటీ పెంచటానికి అగర్తల-అఖావుర ప్రాజెక్టు చేపట్టారు. ఉడాన్ స్కీం కింద



**డాక్టర్ పార్థసారథి చిరువోలు**
సీనియర్ జర్నలిస్ట్

# వాదం ఉడాయిస్తుంది



కొత్తగా 34 విమానయాన రూట్లను ప్రారంభించారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయటానికి త్రిముఖ వ్యూహాన్ని అమలు చేశారు. మొదటిది తీవ్రవాద నియంత్రణ, రెండోది అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, మూడోది రాష్ట్రాల సహకారం. దీనికారణంగా ఎనిమిదేళ్లలో పరిస్థితులు గణనీయంగా మారాయి. సెక్యూరిటీ కవరేజిని పెంచటం, పరిస్థితిని బట్టి క్యాంపులను మార్చటం, నాలుగు కొత్త జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, సీఆర్పీఎఫ్ బలగాలను పెంచటం, తీవ్రవాద ప్రభావిత ప్రదేశాల్లో ఆరు బెటాలియన్ల సెంట్రల్ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయటం వంటి చర్యలు ఫలితమిచ్చాయి. దానితోపాటు కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయటానికి ఎన్ఐఏని పటిష్టం చేశారు.

**జీరో టెర్రరిజం పాలసీ**

ప్రభుత్వం అనుసరించిన 'జీరో టెర్రరిజం' పాలసీలో భాగంగానే మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. 2019 ఆగస్టు2వ తేదీన ఎన్ఐఏ చట్టాన్ని సవరించి, ఈ పరిధిలోకి కొన్ని కొత్త నేరాలను కలిపారు. ఎన్ఐఏ టెరిటోరియల్ జ్యూరిష్ డిక్షన్ను పెంచారు. వ్యక్తిని తీవ్రవాదిగా ప్రకటించటానికి, టెర్రరిజం ద్వారా సంపాదించిన సొత్తునుగానీ, ఆస్తినిగానీ స్వాధీనం చేసుకోవటానికి అవకాశం ఇచ్చారు. టెర్రర్ ఫైనాన్సింగ్ని అదుపు చేయటానికి 25 అంశాల ప్రణాళికను అమలు చేశారు. జిహాద్ టెర్రరిజం, నార్త్ ఈస్టరన్ ఇన్ సర్జన్సీ, వామపక్ష తీవ్రవాదం, కశ్మీర్ తీవ్రవాదం, ఎఫ్ఐసీఎన్, నర్కోటిక్స్ ఫైనాన్సింగ్, హవాలా లావాదేవీలపై ఫోకస్ పెంచారు. బోర్డర్ సెక్యూరిటీని పటిష్టం చేశారు. దేశీయంగా అమలవుతున్న చర్యలు మంచి ఫలితాన్ని ఇస్తున్నాయి.

తీవ్రవాదాన్ని సహించేదిలేదని పాక్కి, దానికి అండగా ఉన్న చైనాకు భారత్ హెచ్చరికలు పంపుతూనే ఉంది.అంతర్జాతీయ వేదికలపైన ఈ విషయం స్పష్టంగా చెబుతోంది. మే మొదటి వారంలో జరిగిన గోవా షాంఘై సహకార సంస్థ సమావేశానికి పాక్, చైనా, రష్యాకు చెందిన విదేశాంగ మంత్రులు విచ్చేశారు. ఈ సమావేశంలోనూ జైశంకర్ పాక్కు పంపవలసిన సందేశాన్ని ఇచ్చేశారు.

**ఉగ్రవాదానికి వ్యతిరేకంగా...**

ఉగ్రవాద చర్యల వెనుక ఉన్న ప్రేరణల ఆధారంగా ఉగ్రవాదాన్ని వర్గీకరించే ధోరణి ప్రమాదకరమని భారతదేశం పేర్కొంది. ఇస్లామోఫోబియా, సిక్కు వ్యతిరేకత, బౌద్ధ వ్యతిరేకతతో ప్రేరేపించినవన్నీ ఉగ్రదాడులే అన్న విషయాన్ని గట్టిగా చెప్పింది. ఉగ్రవాద శాపాన్ని ఎదుర్కోవడంలోని తప్పుడు ప్రాధాన్యతలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం రక్షణగా నిలబడాల్సిన అవసరం ఉందని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఆ మధ్య పేర్కొన్నారు.'ఉగ్రవాద చర్యల వెనుక ఉన్న ప్రేరణల ఆధారంగా దాన్ని వర్గీకరించే ధోరణి ప్రమాదకరం. అన్ని రూపాలు, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఖండించాలి, ఉగ్రవాద చర్యకు ఎలాంటి సమర్థన ఉండదు' అనే ఆమోదిం చిన సూత్రాలకు విరుద్ధంగా ఉంటుంది' అని గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం స్ట్రాటజీపై మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

మంచితీవ్రవాదులు, చెడ్డతీవ్రవాదులు అని వేర్వేరుగా ఉండరు. అలాంటి భావనలు 9/11 ముందు కాలానికి తీసికెళతాయని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే రాష్ట్రాలను పిలిపించి, వారి చర్యలకు జవాబుదారీగా ఉండా లనేది భారతదేశం చెబుతున్న మాట. ఇది ప్రధానంగా పాకిస్తాన్ను ఉద్దేశించి చెప్పిందే.

యూఎన్ గ్లోబల్ కౌంటర్-టెర్రరిజం స్ట్రాటజీ అనేది ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలను మెరుగుపరచడానికి జరిగిన ప్రత్యేకమైన ఏర్పాటు. 2006లో ఏకాభిప్రాయం ద్వారా దీనిని స్వీకరించడం ద్వారా, ఐక్యరాజ్యసమితిలో ఉన్న సభ్యదేశాలన్నీ మొదటిసారిగా తీవ్రవాదంపై పోరుకు ఉమ్మడి వ్యూహాత్మక మరియు కార్యాచరణ విధానానికి అంగీకరించాయి. యూఎన్ జనరల్ అసెంబ్లీ గ్లోబల్ కౌంటర్-టెర్రరిజం స్ట్రాటజీని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమీక్షిస్తుంది.సభ్యదేశాల తీవ్రవాద వ్యతిరేక ప్రాధాన్యతలకు అనుగుణంగా దానిని ఒక జీవన పత్రంగా మారుస్తుంది. జూన్ 7, 2021న జరిపిన సమీక్షలో ఆమోదించిన యూఎన్ జీఏ తీర్మానం ప్రకారం.. "ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో మతపరంగా ఇతర సంఘాల సభ్యులపై ఉన్న వ్యక్తులతో సంబంధం లేకుండా వివక్ష, అసహనం, హింస పెరుగుదలపైన ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్లామోఫోబియా, సెమిటిజం, క్రిస్టియానోఫోబియా, ఏదైనా ఇతర మతం లేదా విశ్వాసం ఉన్న వ్యక్తులపై పక్షపాతంతో నమోదైన కేసులు ఇందులోకి వస్తాయి.

తీవ్రవాదం వ్యాప్తికి అనుకూలమైన పరిస్థితులను నివారించడం, తీవ్రవాదాన్ని నిరోధించడానికి చర్యలు, రాష్ట్రాల సామర్థ్యాన్ని పెంపొందించటం, ఆ విషయంలో ఐక్యరాజ్యసమితి వ్యవస్థ పాత్రను బలోపేతం చేయటం, టెర్రరిజంపై పోరాటానికి ప్రాథమిక ప్రాతిపదికగా అందరికీ మానవ హక్కులను గౌరవించేలా చర్యలు తీసుకోవటం అనే దిశగా భారత్ వేగంగా ముందుకు వెళుతోంది.

ప్రతి సంవత్సరం మే 21వ తేదీని యాంటీ టెర్రరిజం డేగా గుర్తించాలని కేంద్రహోంశాఖ నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలిచ్చింది. యువత తీవ్రవాదం వైపు మళ్లకుండా చూడాలని సూచించింది. ఇందుకోసం తీవ్రవాదం వల్ల సామాన్య జనం ఎదుర్కొనే సాధకబాధకాలను యువతకు పరిచయం చేయాలి. అది జాతి ప్రయోజనాలకు ఎలా భంగం కలిగిస్తోందో అవగాహన కల్పించాలి. ★



మంచితీవ్రవాదులు, చెడ్డతీవ్రవాదులు అని వేర్వేరుగా ఉండరు. అలాంటి భావనలు 9/11 ముందు కాలానికి తీసికెళతాయని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే రాష్ట్రాలను పిలిపించి, వారి చర్యలకు జవాబుదారీగా ఉండా లనేది భారతదేశం చెబుతున్న మాట. ఇది ప్రధానంగా పాకిస్తాన్ను ఉద్దేశించి చెప్పిందే.



ఇది 65 ఏళ్లనాటి ప్రచురిత కథా వివరం. పేరు 'అభిమాన సినీతార'. అప్పట్లో ప్రయాణం రైల్లోనే. ఓ జంట అందులో వెళ్తుంటారు. గమ్యం చేరినంత వరకు ఏం జరిగిందన్నదే కథాంశం. పత్రికలో రెండు పేజీలుగా వచ్చిన ఆ రచన నాడు సాహితీవేత్తలు, కళాకారుల్లో ఆసక్తి రగిలించింది! ఆ దంపతుల్లోని మహిళను చలనచిత్ర కథానాయికగా భావించి, అనేక మంది రైల్వేస్టేషన్‌కి చేరుకుంటారు. అంతా కిక్కిరిసిపోతుంది. కొద్దిసేపటికీ, అదే ఫస్ట్‌క్లాస్ కంపార్టు మెంటు చుట్టూ ఇసకవేస్తే రాలనంతగా జనం గుమికూడతారు. ఆ ఇద్దరూ బోగీ తలుపు దగ్గరికి వచ్చి తమకు కనిపించేదాకా ఊరుకోరెవరూ. అంతలో భర్త – 'ఈమె మీరనుకుంటున్న హీరోయిన్ కాదు. మా ఇద్దరి పేర్లూ ఫలానా' అని ప్రకటిస్తాడు. అదే సమయంలో కొంత దూరంగా స్టేషనుకు మూలవైపు నుంచి పూల అలంకరణ కారు కనిపిస్తుంది. అందులోని లౌడ్‌స్పీకర్ నుంచి ఏం వినవచ్చిందన్నదే ఈ రచనలో కొసమెరుపు. కథ ఎత్తుగడ 'రైలు నెమ్మదిగా పోతోంది' ముగింపు 'క్షణంలో స్టేషన్ ఖాళీ అయింది'. ఆ రెండు సందర్భాల మధ్య కథను మలుపుతిప్పిన తీరు ఎంతో ఉత్సుకత కలిగిస్తుంది. ఇంతటి ఉత్సాహం, అక్షర సంబంధ సంచలనం పెంచిన రచయిత్రి పవని నిర్మల ప్రభావతి. సౌందర్య సామరస్యాలను రచనల్లో చిత్రీకరించిన ఆమె తదుపరి క్రమంలో ఆధ్యాత్మిక లహరి వైపు పయనించడమే అత్యంత విశేషం! తన సంస్మృతి ఈ నెల రెండో అర్ధ భాగంలో, ఇదే సందర్భాన – సరికొత్తగా ఇది... నాటి కథాంశాల ప్రత్యేక సమీక్ష.

# 'పవని' కథన కు

సరిగ్గా అర్ధ శతాబ్ది కిందటి రచన గురించి ఇప్పుడు సమీక్షించుకుందాం. మనస్తత్వాలు, పంజరకీరాలు పేర్లతో రెండు చిన్నపాటి నవలికలు ఆ పుస్తకంలో ఉన్నాయి. వీటిలో ముందుగా 'మనస్తత్వాలు' నవలా నాయిక రుక్మిణి గురించి విశేషంగా ప్రస్తావించాల్సిందే. తనలో సమయస్ఫూర్తి, గడుసుతనం రెండూ సమపాళ్లలో ఉంటాయి. 'ప్రేమలో విశ్వాసం లేకపోవడమేం? బోలెడంత ఉంది. ప్రేమనూ విశ్వసిస్తాను. అంతకంటే ఎక్కువగా సంప్రదాయాలనీ గౌరవిస్తాను' అంటుంది ఒక సందర్భంలో. అందుకే ఆమెను కుటుంబీకులు ఆత్మరక్షణ బాగా తెలిసిన పిల్లగా గుర్తిస్తారు. అవసరమైతే ఎంత సాహసమైనా చేయగల సబల అనీ నిర్ధారించుకుంటారు. పంజరకీరాలు నాయకురాలు ఊర్మిళ. తనది కూడా ప్రశ్నించే స్వభావమే. తనదైన లోకం తప్ప మరేదీ తెలియని భర్తను ఒక సమయంలో నిలదీస్తుంది. 'ఇక్కడ ఓ



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

పనిమనిషికున్న విలువ కూడా లేదు నాకు. పంజరంలోని చిలకకున్న స్వేచ్ఛ అయినా నాకు లేదు' అంటుంది గొంతు పెంచి. బాధ్యతారాహిత్యంగా జీవితం గడపటంలోనే నాకు ఆనందం ఉంది అంటున్న అతడిని సూటిగా, ధాటిగా అడుగుతుంది. ఏమని? 'మీకంటూ సొంత ఆలోచనలూ ఆశయాలూ పద్ధతులూ లేవా? ఈ పంజరపు బతుకే, ఓ విధమైన బానిసతత్వమే మీకు హాయిగా అనిపిస్తోందా?' అంటూ దులిపేస్తుంది. 'ఈ జీవితానికి నువ్వు ఏ పేరు పెట్టుకున్నా నాకు అభ్యంతరం లేద'న్న అతగాడి తీరుకు మొదట నివ్వెరపోతుంది. ఇంట్లో తన స్థానం ఏమిటని, విలువ ఎంతవరకు ఉంటుందని మధనపడుతుంది. మొత్తంమీద ఇంట్లో వాళ్లంతా అవకాశవాదులు. ఎవరి స్వార్థం వారిది. అందరూ కలిసి తన చుట్టూరా అందమైన చట్రం బిగించేశారని ధ్రువపరచుకుంటుంది. తనవైన అన్ని యోచనలూ పంజరంలో పక్షుల్లా మారాయని గ్రహించేస్తోంది. 'డియర్ ఊర్మిళా! ఎలా ఉన్నావ్? సంసార సాగరంలో మునిగి తేలుతున్నావా? నీ స్నేహితురాలు గుర్తుందా? ఒక్కసారి ఇక్కడికి రా. నా ఇంద్రధనుస్సు లాంటి జీవితాన్ని నీకు పరిచయం చేస్తా' అంటూ వచ్చిన ఉత్తరాన్ని అందుకుంటుంది. అటు తర్వాత కథ ఎన్నెన్ని మలుపులు తిరిగిందో రచయిత్రి కలానికే తెలుసు.

### అతివల మనోగతాలు

స్త్రీ, పాలఘాటు పిల్ల, మండోదరి మళ్లీ పుట్టింది, అనామిక, ఆశాకిరణం వంటి రచనలెన్నో పవని కలం నుంచి వెలువడి వనితల అంతరంగ తరంగాలకు అద్దం పట్టాయి. స్థితిగతుల ప్రభావం వల్లనే సమాజంలోని కొంతమంది అతివలు చైతన్య రాహిత్యతత్వాన్ని ఆశ్రయిస్తున్నారన్నది ఆమె పరిశీలన. సంఘం మారిందని, మారుతోందనీ అంటున్నాం. మరి ఇప్పుడు కూడా దుస్థితి తప్పడం లేదంటే, స్త్రీలకు అవే అనుభవాలు ఎదురుకాక తప్పనిస్థితి అంటే ఇంకేమనాలి? అందరూ ఆశిస్తున్న మార్పులకు అసలు అర్థం ఏమిటని తన నవలలో చర్చించారామె. 'చైతన్య రాహిత్యంలో స్త్రీ' అని పేరు పెట్టారు. ఇందులోని నాయికామణి కమల. పైకి ఎదగాలని, ఆకాశం అందుకోవాలనీ ఆశయంలేని బతుకుల్ని చూసి 'ఔరా' అనుకుంటుంది. చైతన్య వంతంగా సాగిపోవాలని ఊహసైతం రానివారిని చూసి నివ్వెరపోతుంటుంది. అటువంటి చేతనారహిత మనస్తత్వాలు తనకైతే బొత్తిగా నచ్చవు. 'మాకు తెలుసు మనుషుల విలువ. అందుకు మనం ఎంత త్యాగం చేయాలో కూడా బాగానే తెలుసు' అంటాడు భర్త. మరి నేను రుషినో, మరెవరినో అని నువ్వు నవ్వినా నాకేమీ బాధ ఉండదంటాడు. అప్పుడు అంటుంది కమల.

'ఈ మధ్య ఏవో ఊహలు తలలో పరిగెడు తున్నాయి. చిన్ని చిన్ని కథలు బుర్రలో మెదులు తున్నాయి. అవి

రాయాలనిపిస్తోంది. రాస్తాను. రాసి పత్రికలకు పంపిస్తాను. కలం పేరు 'అహల్య.'

రాసుకో, కానీ, పేరు మరేదైనా?

ఊహు, నాకు ఆ పేరే నచ్చింది.

అలా అని కాగితాల మీద అక్షరాలను పేరుస్తుందామె. అనంతరం ఆ కలమే కలల కథలు సృష్టిస్తుంది పరంపరగా. ఒకరోజున తనకో ఉత్తరం అందుతుంది. 'మీరు రచనలు చేయండి. కానీ...' అని ఉంటుంది అందులో. ఆ లేఖా రచయిత ఇచ్చిన సలహా ఏమిటన్నది పవని కల విన్యాసంతో ఆనాడే పలు విధాల కదం తొక్కింది.

**కరుణార్ద్ర హృదయిని**

స్త్రీ హృదయ ఆర్ద్రతకు దర్పణం 'అనాథ' కథ. తన బిడ్డకోసం అమ్మ ఏమైనా ఎంతైనా చేస్తుందన్నది సారాంశం. సర్వస్వాన్నీ సంతోషంతో త్యజించే మాతృహృదయాన్ని ఇందులో రచయిత్రి ఆవిష్కరించారు. అటువంటిది బిడ్డనే విడనాడాల్సిన పరిస్థితి కన్నతల్లికి ఏర్పడితే? అందుకు బలమైన కారణం ఉంటుందంటారామె. మరి, తల్లి విడిచిన బిడ్డ గతి ఏమిటన్నది ఆ అక్షరాలు ప్రతిఫలించాయి. ఉదాహరణను చూద్దాం.

'తుళ్లిపడ్డాను, మంచుకింద ఏదో చప్పుడైంది. తొంగి

# తూహాలం

చూశాను. ఎవరో పాప ఈ ఆస్పత్రిలో దోగాడుతూ మంచం దగ్గర తిరుగుతోంది. నా ఆలోచనల మత్తు వదిలి పోయింది. ఎవరీపాప? ఇక్కడికెలా వచ్చింది? ఈ వార్డులో అసలు బిడ్డల తల్లులు ఉండటానికే వీల్లేదు. మరి ఎక్కడిదీ అమ్మాయి?

మెల్లగా ఆ పాపను మంచం కింద నుంచి పైకి తీసుకున్నాను. సుమారు రెండేళ్లుంటాయి. భయంగా చూస్తోంది నావైపు. తనకు మాటలు కూడా రానట్లుంది. పాపనెత్తుకుని సిస్టర్ దగ్గరికెళ్లాను. 'ఈ పాప ఎవరో నా మంచం దగ్గరికొచ్చింది.'

'అదా! ఇంకా ఏమో అనుకున్నాను. దీనికి నిద్రరాదు. తెల్లవార్లూ ఇలాగే తిరుగుతుంటుంది. ఇలా తే... ఆయాలకు ఇచ్చి వస్తాను.' అంటూ విసురుగా నా చేతిలోంచి పాపను లాక్కెళ్లిపోయింది సిస్టర్!

మరోరోజు ఆస్పత్రిలోని నర్సుల్లో కొంతమంది కసిరేసరికి పాప ఏడుస్తుంటుంది.

అమ్మా! అంటోంది ఆ బిడ్డ. అమ్మలేని ఆ పాపకు అమ్మా అనడం ఒక్కటే తెలుసు. అమ్మెవరో ఏం తెలుసు?

తల్లికే బరువైన బిడ్డ. అందరికీ బరువే.

ఇంకెవరూ తనను చేరదీయరు. అనాథగా చూస్తారు.

తల్లిదండ్రులు లేని పిల్ల. తల్లికి పనికిరాని పిల్ల.

ఇలా కొనసాగుతున్నకొద్దీ, రచన మన గుండెల్ని పిండేస్తుంది. మెదడును గట్టిగా బిగబట్టి పట్టేస్తుంది. మదిని మూగవేదనలో ముంచేస్తుంది.










**రచయిత్రి అంతరంగ ఘోష**

అడుగడుగునా దయార్ద్రత. ఆలోచనల మథనం. ఒంగోలు ప్రాంతంలో పుట్టి, చిన్ననాటనే కలం చేపట్టి, పలు కథల సంపుటాలు, నవలలు తదితర రచనలు కొనసాగిస్తూ వచ్చారు పవని. అవి ఎదలో ముళ్లు నాటుతాయి. రాలిన పూలును కంటికి కనిపించేలా చేస్తాయి. శేష ప్రశ్నలుగా అనిపిస్తాయి. శిథిలాల నుంచి శిఖరాలకు చేరిన జీవితాలనూ మనకు చూపుతాయి. జీవిత సంధ్యా సమయాన్ని దర్శింప చేస్తాయి. నవ్వుతున్న నాగరితను, దృష్టిపథంలో నిలుపుతాయి. ఉదయకిరణాలు, సప్తవర్ణాలతోపాటు శాపగ్రస్తులను, శలభాలనూ ముందు నిలుపుతాయి. జరిగిన, జరుగుతున్న కథలే అవి.

'సమాంతర రేఖలు' రచన మరింత విభిన్నం. బట్టల షాపులో ఖరీదు చేస్తున్న లలితమ్మకు కొద్దిదూరంలో ఓ యువతి చిరునవ్వుతో కనిపించి. 'మేడమ్! నన్ను మీరు గుర్తు పట్టకున్నా, వెయ్యి మందిలో ఉన్నా మిమ్మల్ని గుర్తించ గలను. మెడమీద పడకుండా, మరీ మీదమీదకు కాకుండా, ఆరు పిన్నులతో అందంగా అమర్చి ఉండే మీ జుట్టుముడి మిమ్మల్ని పట్టిస్తుంది' అంటుంది.

మాటామంతీ అయ్యాక, కొన్ని పరిణామాలు గడిచాక, అదే మేడమ్ రాసిన ఉత్తరం ఎన్ని జ్ఞాపకాల తెరలను స్పర్శించిందో వెల్లడించారు రచయిత్రి. ఆ యువతి, సంబంధించిన వ్యక్తి గురించి ఆలోచనలు చేయడం కథను మరెంతో రక్తికట్టిస్తుంది. తనకు ఆ ఇద్దరూ రెండు కళ్లు. ఆ రెండు కళ్లకూ మధ్య ఉన్న తను ముక్కులాంటిది. ఈ ముక్కే మధ్యన లేకుంటే, రెండు కళ్లూ కలిసి ముఖాన్నే రూపుమార్చి ఉండేవని అనుకుంటుంది లలితమ్మ. రెండు సమాంతర రేఖలని ఎడంగా ఉండడమే మేలయిందని భావిస్తుంది. ఈ విధమైన భిన్న కథాంశాలు, వైవిధ్య ఇతివృత్తాలు తెలుగు సాహితీ రంగానికి గట్టిదన్నుగా నిలిచాయి. పవని నిర్మల ప్రభావతి కోవలోనే మరికొందరు రచయిత్రులు తీర్చిదిద్దిన పాత్రలు నాటికీ నేటికీ మనలో ఆలోచనల విస్తృతికి దోహదపడుతూనే ఉన్నాయి. ఆ రీత్యా చూసినప్పుడు, మహిళామణుల కలాలు ఎంత పదునుదేలి ఉన్నాయో మనకు ఇట్టే అవగత మవుతుంది. ★



# 'ది కేరళ స్టోరీ' కథ కాదు, వాస్తవం



రాజనాల బాలకృష్ణ

గత సంవత్సరం 'కశ్మీర్ ఫైల్స్' చిత్రం సంచలనం సృష్టించింది. జమ్ముకశ్మీర్‌లో కశ్మీరీ పండితులపై ఉగ్రవాద ముష్కర మూకలు సాగించిన మారణకాండను 'కశ్మీర్ ఫైల్స్' చిత్రం కళ్లకు కట్టినట్లు చూపించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు, జిహాదీ మూకలు, కుహన లౌకిక రాజకీయ శక్తుల అమానుష అకృత్యాలను ప్రపంచం ముందుంచింది. ఆ సినిమాను అడ్డుకునేందుకు సెక్యులర్ ముసుగులో కాంగ్రెస్, కమ్యూనిస్ట్, ప్రాంతీయ కుటుంబ పార్టీలు, జిహాదీ అనుకూల రాజకీయశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేశాయో వేరే చెప్పనక్కరలేదు. అలాగే కొన్ని మీడియా సంస్థలు, కొందరు 'మేధావులు' దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ ప్రయత్నిస్తున్నాయని విమర్శలతో విరుచుకుపడ్డారు. సినిమా రిలీజ్‌ను అడ్డుకునేందుకు అరాచక శక్తులన్నీ ఏకమయ్యాయి. కోర్టులను ఆశ్రయించాయి. బాలీవుడ్ దావూదులు, ఖాన్లు కత్తులు తీశారు. కుట్రలు చేశారు. అడ్డదారులన్నీ తొక్కారు. అంతిమంగా ధర్మం గెలిచింది. 'కశ్మీర్ ఫైల్స్' చిత్రం విడుదలైంది. కశ్మీర్ పండితుల యథార్థ వ్యథలను దేశం ముందుంచింది.

**మళ్లీ అదే కథ**

ఇప్పుడు మళ్లీ అదే కథ. కేరళలో మొదలై వేర్వేరు రాష్ట్రాలకు విస్తరిస్తున్నది. లవ్ జిహాద్ కథాంశంతో సుదీప్తో సేన్ దర్శకత్వంలో విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన 'ది కేరళ స్టోరీ' సినిమాను అడ్డుకునేందుకు ఉగ్రవాద అనుకూల శక్తులు అన్ని విఫల ప్రయత్నాలు చేశాయి. నిజానికి విడుదలకు ముందు నుంచే ఈ సినిమాకి వ్యతిరేకంగా విష ప్రచారం మొదలైంది. నల్లకోట్లు వేసుకున్న న్యాయవాదులు, జర్నలిస్టులు, కుహన లౌకికవాదులు, జిహాదీ అనుకూల వ్యక్తులు, శక్తులు కోర్టులను ఆశ్రయించాయి. కేరళ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఈ సినిమాను నిషేధించాలని ప్రజా 'హిత' వ్యాజ్యాలు దాఖలయ్యాయి. అయితే, పిల్ వేసిన పెద్దలకు చివరకు కోర్టు మొట్టికాయలు తప్ప ఇంకేమి మిగల్లేదు.

కేరళ హైకోర్టులో విచారణ జరుగుతుండగానే మద్రాస్ హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. మద్రాసు హైకోర్టు అడ్మిషన్ స్టేజీలోనే కేసును కొట్టేసింది. విడుదలకు సిద్ధమైన సినిమాపై చివరి గంటలో పిటిషన్ దాఖలు చేయడం ఏంటని కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. సినిమా చూడకుండానే కోర్టు మెట్లెక్కడం ఏంటని ప్రశ్నించింది. అలాగే, గంటకు కోటి రూపాయలు ఫీజుగా పుచ్చుకునే ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ ద్వారా నేరుగా సుప్రీంకోర్టు తలుపులు తట్టారు. అక్కడా చుక్కెదురైంది. ఈ సినిమాలో విద్వేష పూరిత ప్రసంగాలు, సన్నివేశాలు ఉన్నాయనీ, అందుకే విడుదల కాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే ఈ చిత్రం సెన్సార్ పూర్తయిందనీ, ఈ సమస్యను హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని జస్టిస్ జోసఫ్, జస్టిస్ నాగరత్న సూచించారు. ఇలా అవరోధాన్నిటినీ అధిగమించి, మే 5న 'ది కేరళ స్టోరీ' విడుదలైంది. విడుదలైన తొలి రోజునే ప్రకంపనలు సృష్టించింది.

**ఏంటీ కథ**

గతంలో ఆంఖేన్, వక్త్, నమస్తే లండన్ వంటి మల్టీస్టారర్ బాలీవుడ్ చిత్రాలకు దర్శకత్వం వహించి, సింగ్ ఈజ్ కింగ్ వంటి చిత్రాలను నిర్మించిన విపుల్ అమృతలాల్ షా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే, ఈ చిత్రానికి ఆయన సృజనాత్మక దర్శకునిగా, సహరచయిత కూడా వ్యవహరించారు. ఆయనే 'కేరళ స్టోరీ కథ కాదు. కల్పన అసలే కాదు. యథార్థ గాథల ఆధారంగా నిర్మించిన చిత్రం' అని స్పష్టమైన ప్రకటన చేశారు. అంతేకాదు, ఈ చిత్రంలో అసత్య సన్నివేశం ఏదైనా ఉంటే దాన్ని తొలగించేందుకు సిద్ధమని ప్రకటించారు. వాస్తవ కథ కావడంతో సెన్సార్ బోర్డు ప్రతిచిన్న అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే ప్రదర్శనకు అనుమతి ఇచ్చింది. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా పది కట్లు వేసిన తర్వాతనే సెన్సార్ బోర్డు 'ది కేరళ స్టోరీ'కి సర్టిఫికెట్ ఇచ్చింది. ఇదే విషయాన్ని న్యాయస్థానాలు కూడా ప్రస్తావించాయని చిత్ర దర్శకుడు పేర్కొన్నారు. అంతేకాదు, కేరళకు చెందిన ఓ యువతి ఐఎస్ఐఎస్‌లో చేరి, సిరియా వెళ్లి ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ జైల్లో మగ్గుతున్న తన కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన రికార్డెడ్ ప్రూఫ్స్ ఈ కథకు ఆధారమని స్పష్టం చేశారు. కేరళలో యువతులను బలవంతంగా మతమార్పిడి చేసి, ఐఎస్ఐఎస్‌లో చేర్చుకునే నేపథ్యంలో ఈ కథ సాగుతుందని వివరించారు. కేరళ నుంచి 32,000 మంది మహిళలు మతమార్పిడి పాలై అక్రమ రవాణాకు గురయ్యారని టీజర్‌లోనూ చూపించారు. ఈ చిత్రంలో ఆదాశర్మ కథానాయికగా నటించింది. ఇస్లాంలోకి మారి, వివాహం చేసుకుని, అక్రమ రవాణాకు గురైన షాలిని ఉన్నికృష్ణన్ పాత్రను ఆమె పోషించింది.

## హస్తం పార్టీ వైఖరి స్పష్టం



ది కేరళ స్టోరీ సినిమా గురించి ప్రధాని నరేంద్ర మోదీ సైతం ప్రస్తావించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ నిజరూపాన్ని ప్రజల ముందుంచేందుకు 'ది కేరళ స్టోరీ' విషయంలో ఆ పార్టీ వైఖరిని ఉదాహరణగా చూపారు. తీవ్రవాదం, ఉగ్రవాద ధోరణులపై తీసిన సినిమాను కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఓటుబ్యాంకు కోసం కాంగ్రెస్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఈ సినిమా విడుదల కాకుండానే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు.

## సెన్సార్ కత్తిరింపులు



దర్శకుడు సేన్

'ది కేరళ స్టోరీ' చిత్రం విషయంలో సెన్సార్ బోర్డు చాలా జాగ్రత్తలు తీసుకుంది. కథావస్తువు అత్యంత సున్నిత అంశం కావడంతో విభిన్న కోణాల్లో వడబోసి అభ్యంతరకరంగా ఉన్నాయని భావించిన పది సీన్లు తొలగించింది. సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్‌తో చేసిన ఇంటర్వ్యూ.. ఈ తొలగించిన సన్నివేశాల్లో ఒకటి. అలాగే మతోన్మాదులు హిందువుల దేవతల మీద చేసిన కొన్ని వ్యాఖ్యలు మనోభావాలను దెబ్బతీస్తాయంటూ సెన్సార్ కత్తెర వేసింది. ★


**కమ్యూనిస్టుల ఆందోళలు ఎందుకు?**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మొదలు కుహన లౌకికవాదశక్తులన్నీ ఈ సినిమా విడుదలైతే లౌకికవాదం మైలపడిపోతుందని గగ్గోలు పెట్టారు. భూతల స్వర్గంగా భావించే కేరళలో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు సంఘ పరివార్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయని ముఖ్యమంత్రి పినరయి.. తన పదవికే తలవంపులు తెచ్చేలా, నిరాధారమైన ఆరోపణలు చేశారు. విజయన్ పలుకులకు కాంగ్రెస్ పార్టీ వంత పాడింది. వాస్తవం ఏమంటే, పినరయి కంటే ముందు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్న అదే ఎర్రపార్టీ (సీపీఎం) సీనియర్ నాయకుడు, అచ్యుతానందన్ కేరళలో లవ్ జిహాద్ పేరిట మతమార్పిడి జరుగుతోందని, ముఖ్యమంత్రి హోదాలోనే రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు. అంతేకాదు, లవ్ జిహాద్ ఇలాగే మరో 20 ఏళ్లు కొనసాగితే కేరళ ఇస్లామిక్ స్టేట్‌గా మారిపోతుందని కూడా హెచ్చరించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ కూడా 'లవ్ జిహాద్' నిజమని ఒప్పుకున్నారు. అంతకంటే ముఖ్యంగా కేరళ హైకోర్టు రాష్ట్రంలో ఆరు వేలకు పైగా లవ్ జిహాదీ కేసులు తమ దృష్టికి వచ్చాయని స్పష్టం చేసింది. అయినా ఇంతవరకు వంతుల వారీగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఆ విషయాన్ని పట్టించుకోక పోగా లవ్ జిహాద్ ఉదంతాలను కథగా మలిచి తెరకెక్కిస్తే తప్పంటున్నారు అదే కాంగ్రెస్, కమ్యూనిస్ట్ నాయకులు.

ఈ చిత్రాన్ని ఎవరు నిర్మించారు? ఎందుకు నిర్మించారు? అనేది కాదు. బాధిత మహిళలు 32 వేల మందా? 33 వేల మందా అనేది కూడా ప్రశ్న కాదు. కేరళలో లవ్ జిహాద్ పేరిట మత మార్పిడులు జరుగుతున్నాయా? లేదా? కేరళ మహిళలు ఐఎస్ఐఎస్ వంటి ఉగ్రవాద సంస్థల్లో చేరి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారా లేదా? మానవబాంబులుగా మారి మరణిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించుకుంటే వారికే ఈ సినిమా నిజమా? కట్టుకథా తెలిసిపోతుంది. అయితే, కుహన లౌకికవాద ముసుగులో ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్ట్ నాయకుల నుంచి అంత నిజాయతీని ఆశించగలమా?

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**





# కేరళ స్టోరీకి షబానా మద్దతు




దేశమంతటా 'ది కేరళ స్టోరీ' సినిమాను నిషేధించాలని ఇప్పుడు చెప్పుకున్న వర్గాలన్నీ గగ్గోలు పెడుతున్న వేళ ఒక ఉదారవాద గళం 'అది తప్పు అనగలిగింది.' ఆ గళం షబానా ఆజ్మీది అంటే అంతా ఆశ్చర్య పోతారు కానీ, ఇది నిజం. ఈ సినిమాను నిషేధించాలనడం సరికాదు అని ఆమె ఒక ప్రకటన ఇచ్చారు. అయితే చిన్న మెలిక మాత్రం పెట్టారు. అలనాడు లాల్‌సింగ్ చద్దా (ఆమిర్ ఖాన్ సినిమా)ను నిషేధించమని కోరడం ఎంత తప్పిదమో, ఇవాళ ది కేరళ స్టోరీ సినిమాను నిషేధించమని కోరడం కూడా అంతే తప్పు అన్నారు షబానా. అప్పుడు లాల్‌సింగ్ చద్దా సినిమాను నిషేధించమని కొన్ని హిందూ సంఘాలు ఆందోళన చేశాయి. ఒక సినిమా విడుదలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చాక, ఆపై రాజ్యాంగేతర శక్తిగా మారే హక్కు ఎవరికీ ఉండదని కూడా ఆమె చెప్పారు. ఇతివృత్తాన్ని ధైర్యంగా చెప్పినందుకు అభినందనలు అంటూ షబానా ది కేరళ స్టోరీ దర్శకుడు సుదీప్తో సేన్‌ను అభినందించారు. ఈ వైఖరితో షబానా అభిమానులు కూడా చాలా సంతోషిస్తున్నారు. ఈ దేశంలో ఉదారవాదులు కూడా ప్రజాస్వామ్యంలో కళను నిషేధించమని అడుగుతుంటే మీరు నోరు విప్పడం చాలా అవసరం అని అభిప్రాయపడుతున్నారు. ఒక సినిమా బాగున్నదీ లేదా బాగుండలేదు అన్నంత వరకే సినీ అభిమానులు పరిమితం కావాలని అంతేకాని తమ పార్టీల సిద్ధాంతాలను బట్టి తీర్పులు ఇవ్వకూడదని కూడా షబానా అభిమానులు చెబుతున్నారు.

పురోగామి భావాలకి పేటెంట్ హక్కు ఉన్న ద్రవిడ పార్టీ డీఎంకే ఏలుబడిలో ఉన్న తమిళనాడులో ది కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశారు. ఎందుకంటే ఈ సినిమా వల్ల శాంతిభద్రతల సమస్య వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయట. దీనిని ఎలా ఊహించారంటే మే ఆరో తేదీన ఊరూ పేరూ లేని నామ్ తమిళార్ కచ్చి అనే సంస్థ ఈ సినిమాకు వ్యతిరేకంగా ధర్నా చేసిందట. అన్నట్టు ఈ ధర్నాకి తమిళ దర్శకుడు, నటుడు సీమన్ నాయకత్వం వహించాడట. కానీ ఈ సినిమా ప్రదర్శనను నిలిపివేయవలసిందని అధికార డీఎంకే మల్టిప్లెక్స్ థియేటర్ యజమానుల మీద వత్తిడి తెస్తున్నదని బీజేపీ ఆరోపిస్తున్నది. కాగా, బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సినిమాకు వినోద పన్ను తొలగించారు. కేరళ హైకోర్టు ఈ సినిమా నిషేధానికి అనుమతించలేమని చెప్పినా కొన్ని సంఘాలు నిషేధించాలంటూ రెండురోజులు గోల చేశాయి.

ఇక కాంగ్రెస్ పార్టీ రాజ్యమేలుతున్న రాజస్థాన్‌లో ఇంకొక ఉదంతం జరిగింది. ది కేరళ స్టోరీ మంచి సినిమా. దీనిని మహిళలంతా చూడండి అంటూ తన వాట్సాప్‌లో సమీక్ష పెట్టిన ఒక ఎస్సీ యువకుడిని పింటు, అమన్, అలీ అనేవాళ్లు చావగొట్టారు. అక్కడితో ఆగకుండా నీ ప్రాణాలు తీస్తామని కూడా హెచ్చరించారు. ఆ ఎస్సీ యువకుని పేరు అభిషేక్ సర్గారా. ఇతడు విశ్వహిందూ పరిషత్ సభ్యుడు. అసలు ఈ సినిమాను ప్రదర్శిస్తే ఆ థియేటర్లను భస్మీపటలం చేసేస్తానని జార్ఖండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీ హుంకరించాడు.

కాబట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది భారతదేశంలో రంగు రుచి వాసన ఏమీ లేని జడ పదార్థం. హిందూత్వను అవమానించే సినిమాలకు, రచనలకు భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలి. దానిని సమర్థిస్తూ లేదా వాస్తవాలే చెప్పినా కూడా అలాంటివారికి భావ ప్రకటనా స్వేచ్ఛను చచ్చినా వర్తింప చేయకూడదు. ★



**ఇందూరు**: ఆర్.ఎస్ఎస్. స్థాపకులు డాక్టర్జీ పూర్వికుల గ్రామమైన కందకుర్తి (ఇందూరు జిల్లా) లో మే 3న కేశవ శిశుమందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను కేశవ సేవాసమితి అధ్యక్షుడు చామకూర సుధాకర్‌రెడ్డి భూమి పూజతో ప్రారంభించారు. కార్యక్రమంలో కేశవ సేవాసమితి కార్యదర్శి అంకు మహేశ్, ప్రాంత సేవాభారతి అధ్యక్షుడు దుర్గారెడ్డి, జిల్లా కార్యదర్శి రచ్చ తిరుపతి, ప్రాంత సేవా ప్రముఖ్ వాసు, ఆర్.ఎస్.ఎస్. ప్రాంత సహకార్యవాహ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ★

## వార్తా విశేషాలు



**భాగ్యనగర్ :** ప్రముఖ జాతీయవాద సంస్థ ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో 7 మే 2023న హైదరాబాద్‌లోని ఎఫ్‌టిసిసిఐ సభాగృహంలో ఆర్థిక సమాఖ్యవాదం అనే అంశం పై సెమినార్ జరిగింది.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్, (ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ సెంట్రల్ ఎక్స్‌పెండిచర్, ఆంధ్ర, తెలంగాణ) సిహెచ్‌వి సాయిప్రసాద్ ప్రసంగిస్తూ, భారతదేశ ఆర్థికరంగంలో, కేంద్రం రాష్ట్రాలు కలిసి సమాఖ్యగా పనిచేస్తాయని, అయితే ఏయే అంశాలు కేంద్రీకృతమై ఉండాలి, ఏవి వికేంద్రీకరించాలి అనే విషయంలో లోతైన అవగాహన అవసరమని అన్నారు. ఈ ఆలోచన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకీ – ఏకీకృత, వికేంద్రీకృత, సమాఖ్య మొదలైన అన్ని పాలనా వ్యవస్థలకి వర్తిస్తుందని అన్నారు. ★

నైజాం విముక్త
స్వాతంత్ర్య
అమృతోత్సవాలు



# వీరాస్వామయ్య వీక్షించిన జంటనగరాలు

"హైదరాబాద్ నవాబు దగ్గరకి ఈస్ట్ ఇండియా కంపెనీవారు సుమారు నలభై సంవత్సరాల క్రితం స్నేహంగా ప్రవేశించి ఆరు సైనిక పటాలాలను వారి ఆధీనంలో సికింద్రాబాద్ వుంచి, ఆ పటాల జీతాలకు గానూ కడప, బళ్ళారి జిల్లాలను రెంటిని నవాబు వద్ద నుండి జాగీరుగా తీసుకొని అనుభవిస్తున్నారు. రాజ్యతంత్రంలో ఏ పని జరిపించాల్సి వచ్చినా రెసిడెంట్ అనుమతి తప్పనిసరి." తెలుగు సాహిత్యంలో ప్రఖ్యాతి గాంచిన యాత్రా కథనం 'కాశీయాత్ర చరిత్ర'లో కనిపించే వర్ణన ఇది. రచయిత ఏనుగుల వీరాస్వామయ్య. ఈ చరిత్ర, ఇందులో అలనాటి నిజాం సంస్థానం గురించి రాసిన మాటలు ఒక సామాజిక దృశ్యాన్ని మన ముందు ఉంచుతాయి. అవన్నీ చరిత్రకు దర్పణం పడతాయి.

**యా**త్రా చరిత్రలు ప్రత్యేక ప్రక్రియ. సృజనకారుడు తాను దర్శించిన స్థలాలను వివరిస్తూ, దానికి అనుభవాలనూ, అనుభూతులనూ పాఠకులను కదిలించే రీతిలో జోడిస్తాడు. తెలుగు సాహిత్యంలో ఏనుగుల వీరాస్వామయ్య 'కాశీ యాత్రా చరిత్ర' (1838) అలాంటిదే. ఆంగ్ల సాహిత్యంలో మొదటి కవిగా చెప్పే చాసర్ The Canterbury Tales పేర్కొనదగిన యాత్రా చరిత్ర, ఈ ప్లాట్‌ను "బెకాచియో" రాసిన "ది డి కామరూన్" నుండి గ్రహించాడు.




కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు


కాంటర్‌బరీలో కలుసుకున్న యాత్రికులు చెప్పుకునే కథలే ఇందులో సారాంశం. అవన్నీ ఎక్కడెక్కడివో గాథలు. కాశీయాత్రా చరిత్రలోనివి నిజాం సంస్థానంలోని వాస్తవాలు.

మానవుడు మొదట ఆహారం కోసం అన్వేషించాడు. ఆపై కొత్త విషయాల కోసం ఖండాలు దాటాడు. ఆధునికయుగంలో ఆనందం కోసం, వైవిధ్యం కోసం ప్రయాణించాడు. 4వ శతాబ్దంలో అలెగ్జాండర్ దండయాత్రలలో తన వెంట భూగోళ, ఖగోళశాస్త్రాలు తెలిసిన వారినీ, 'స్టెపర్స్' అనే ఉద్యోగులనూ తీసుకువెళ్లాడు. వీరు సైనికులు వేసిన అడుగులు లెక్కించి ఒక్కరోజులో సైన్యం ఎన్ని మైళ్లు సాగిందో చెప్పగలిగేవారు. దానికి పట్టే సమయం, కావలసిన ఆహారం గురించి కూడా లెక్క చెప్పగలరు.

గ్రీకు పురాణగాథ 'ఒడిస్సీ'లోని నాయకుడు యూలిసిస్ దేశాలన్నీ తిరుగుతూ, యుద్ధాలు చేస్తూ ఇరవై సంవత్సరాల తరువాత దేశానికొచ్చి పరిపాలన ప్రారంభిస్తాడు. కానీ కాలు నిలవక కొడుక్కి రాజ్యం అప్పజెప్పి (I cannot rest from travel) తిరిగి సముద్రయాత్రకు సిద్ధమవుతాడు. ఇది యాత్రలలోని నిషా.

థామస్ కుక్ (1808–1892)ను పర్యాటక పిత అనడం పరిపాటి. ఇతడు థామస్ కుక్ అండ్ సన్ అనే సంస్థను స్థాపించాడు. ఈయన కూడా వీరాస్వామయ్య తరువాతివాడే. కాశీ మజిలీ కథలు రాసిన మధిర సుబ్బన్నదీక్షితులు (1868 –1928) వీరస్వామయ్య యాత్ర పూర్తయిన 37 ఏళ్ల తరువాత జన్మించారు. రాహుల్ సాంకృత్యాయన్ కంటే వంద సంవత్సరాలు ముందువాడు వీరాస్వామయ్య. తెలుగువాడు.

"నేను 1780లో చెన్న పట్టణంలో జన్మించాను. మా నాన్నగారి పేరు సామయ మంత్రి. ఒంగోలుకు చెందిన వెన్నెలకంటి సుబ్బారావు పంతులుగారు, రాజమండ్రికి చెందిన కొచ్చర్లకోట వెంకటరాయని గారు మాకు చాలా దగ్గర బంధువులు" (పేజీ 012) అని రాసుకున్నారు.

తొమ్మిదో ఏట తండ్రి మరణించాడు. తల్లే పెంచింది. ఈస్ట్ ఇండియా కంపెనీలో వాలంటీర్‌గా, వేర్‌హౌస్‌లో బుక్ కీపర్‌గా పనిచేసి, 1819 సుప్రీంకోర్టు ఇంటర్ ప్రిటేటర్‌గా ప్రమోట్ అయ్యాడు. ప్రధాన న్యాయమూర్తి ఇచ్చే తీర్పులన్నీ ఈయన ఇచ్చిన నివేదికల మీదనే ఆధారపడి ఉండేవి. హిందూ ధర్మశాస్త్రాల్లో ఆయనకు ఉన్న పాండిత్యంతో న్యాయాధికారులు చాలా అభిమానించేవారు.

ఆయన బంధువు వెన్నెలకంటి సుబ్బారావు 1822–23 సంవత్సరాలలో కుటుంబ సమేతంగా కాశీయాత్ర చేసి పదమూడు నెలల తరువాత వచ్చారు. అంచెబళ్ల మీద, పల్లకీల మీద ఆయన చేసిన ప్రయాణం వీరాస్వామయ్యకు స్ఫూర్తినిచ్చింది. కానీ సుబ్బారావు తన పుస్తకాన్ని వీరాస్వామయ్య గ్రంథం ప్రచురణ అయిన తరువాత పూర్తిచేశాడు. రెగినాల్డ్ బిషప్ హెబర్ అనే ఈస్టిండియా కంపెనీ మతాధికారి 1824లో భారతదేశ యాత్ర చేసి The Bishop Herber's Jounal అనే పేరుతో మూడు

**నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు**

సంపుటాలు రాశాడు. అవి కూడా చదివారు వీరాస్వామయ్య.

"నా కాశీయాత్రకు పురోహితులు నిర్ణయించిన సమయం 1830వ సంవత్సరం మే నెల 18వ తేదీ మంగళవారం సాయంత్రం 9 గం॥లకు. 'సహృద యులు, దయాళువు అయిన మీతో ప్రయాణం చేయటమే మేము చేసుకున్న పుణ్యం' అంటూ చాలామంది చేరుకున్నారు. వాళ్ళందరికి తిండీ తిప్పలు, మా మూడు పల్లకీలు మోయడానికి అవసర మైన ఉప్పాడ బోయీలు, వంటవాళ్ళు, సామానులు మోసే కావడివాళ్ళు, నీళ్ళ కుండలు మోసేవారు, దారికోసం చెట్లు నరికేవారు, బంట్రోతులు, కాపలా మనుష్యులు అందర్నీ లెక్క వేసుకుంటే వందమంది అయ్యారు. అందరికీ సూత్రధారి వీరాస్వామి. అవసర మైనప్పుడు వైద్యం, దారిలో దొంగల భయం, అడవి జంతువుల భయం. కాబట్టి అందరూ నన్నే నమ్ము కున్నారు. నేను దైవం మీద భారంవేసి 'నేను ఒక నిమిత్త మాత్రుణ్ణి' అనుకుంటూ ప్రయాణం మొదలు పెట్టాము. కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళైకి మాట ఇచ్చినట్టుగానే నా కాశీయాత్ర గురించి ప్రతీవారం అనేక విషయాలతో చెన్నపట్నం ఉత్తరాలు రాస్తూండే వాడిని. నేను ఉత్తరం వైపు ప్రయాణం చేస్తూవుంటే నా వుత్తరాలు దక్షిణం వైపు పక్షుల్లా ఎగిరి వచ్చి మా పిళ్ళై చేతుల్లో పడేవి, దారిలో ఎన్నో బాధలు పడ్డాం, బ్రిటిష్ ఆఫీసర్ వద్ద అప్పుకూడా తీసుకున్నాం." అని రాసుకున్నారు. చివరకు యాత్ర ముగించి సెప్టెంబర్3, 1831న ఇంటికి చేరారు.

వీరాస్వామయ్య బ్రిటిష్ ఆఫీసర్ల వద్ద నుండి రక్షణ కోసం తీసుకున్న సర్టిఫికేట్లూ, సుప్రీంకోర్టు జడ్జిచే రాయించుకున్న ధృవీకరణ పత్రాలు, డాక్యుమెంట్లు, పాస్‌పోర్టుల్లా ఉపయోగపడే ఇతర పత్రాలూ, ఉత్తరాలు, ఆయుర్వేద మందులు పెట్టె, డబ్బు సంచులు ఇవన్నీ పల్లకీలో జాగ్రత్తగా పెట్టుకున్నాడు. వీటితోపాటు డైరీలు, ఉత్తరాలు. పల్లకీ మోస్తున్న ఉప్పాడ బోయీల 'ఒహోం ఒహోం భాయ్' రాగాల మధ్య, భుజాల మీద బరువును లయాత్మకమైన ఊతపదాలతో కరిగిస్తూ, కాగడాల వెలుతురులో ప్రయాణం సాగించారు. అణాలు, అర్ధణాల, పావలాలు, చెన్నపట్నం దుడ్లు కడప దాటిన తరువాత దొరకవు. వెండి నాణేలు మాత్రం పనికి వస్తున్నాయి. కృష్ణకు అవతలి పైసలు, కృష్ణకు ఇవతల పనికిరావు.

షాపురంను మూడు గంటలకు వదిలి పెట్టి రాత్రి ఎనిమిది గంటలకు 20 కిలోమీటర్ల దూరంలో హైదరాబాదు షహరుకు సమీపంగా వుండే బేగం బజారు అనే పేటలో ఒక తోట బంగళాకు చేరారు. వీరాస్వామి ఆ అనుభవాలను ఇలా నమోదు చేశారు. శంషాబాద్ మొదలు చిన్న తుప్పల దారి, దానికి రెండు పక్కల అగుపడుతూ వచ్చాయి. దగ్గర దగ్గర చిన్నగ్రామాలు ఉంటున్నాయి. అనేక మసీదులు చూస్తూ రావచ్చు. చిన్న చెరువులు కొన్ని ఉన్నాయి. వాటి కింద మామిడి తోపులు, వున్నాయి. ఆ దినం మొహరం ప్రారంభమై తొమ్మిదో దినం... ఆ రోజు 1830 జూన్ 29వ తేదీ మంగళవారం రాత్రి మొదలు జూలై 8వ తేదీ సాయంత్రం మంగళవారం వరకూ హైదరాబాదు షహరుతో కలిసిన బేగం




బజారులో వారు ఉన్నారు. ఆ రాత్రి మొదలు జూలై 19వ తేదీ సోమవారం వరకూ ఇంగ్లీషు వారి సైన్యం ఉండే సికింద్రాబాద్ అనే పేరు కలిగిన బస్తీకి దగ్గరగా ఉన్న కాకాగూడా బొమ్మదేవర నాగన్న తోట చావిడిలోఉన్నారు.

**గోలకొండ ప్రస్తావన:** మేము ఉన్న తోటకి 10 కి.మీ. దూరంలో గోలుకొండ అనే దుర్గ ప్రదేశం ఒకటి ఉంది. అక్కడ బలమైన కోట వుంది. అందులో నిజాం యొక్క అంతఃపుర స్త్రీలు, సంస్థానం యొక్క మూలధనంతో సహా అక్కడ వున్నారు. పెద్ద గృహాలున్నాయి. ఈ షహరులో పెద్ద మనుషులు ఆనందంగా వుండడానికి ఒక బగీచా అనే చిన్న తోట వుంది. దానిలో నీళ్ళు పైకిచిమ్మే ఫౌంటెన్ వుంచారు. ఇక్కడ పరిపాలన జరిగే క్రమం ఏమంటే పూర్వకాలమందు ఢిల్లీ పాదుషాకు సిపాయిలుగా సేవలు చేసి, సంతోషపెట్టి ఈ రాజ్యాన్ని జాగీరుగా పుచ్చుకున్న అసఫ్ జాహీ వంశస్థులు ఇప్పుడు రాజ్యం చేస్తూ వున్నారు. ఇంతకు మునుపు సాలార్‌జింగ్ అనే అతను మంత్రిగా పనిచేసి సంవత్సరం క్రితం చనిపోయాడు. అతని కుమారుల్లో ఒకడైన నసరుద్దౌలా అనేవాడు ఇప్పుడు కంపెనీ వారి సహాయంతో పట్టం కట్టుకొని ప్రభువు అనిపించుకొని వున్నాడు. ఈ నవాబు కింద ఒక దివాన్ జాగీరు అనుభవిస్తున్నాడు. అతని కింద ఓ పేష్కర్ సకల రాజ్యతంత్రం విచారిస్తూ వుంటాడు.

ఉన్న రాజ్యమంతా నౌకర్లు అయిన అమీరులు, ఉమరాలు, అనబడే పెద్ద మనుష్యులకు జాగీర్‌దార్లకు వంశపారం పర్యంగా ప్రభుత్వం చేసేవారికి జామీన్లుగా ఇచ్చి, జామీన్‌దార్ల మాత్రం సాలుకి ఇంత మాత్రమని రూపాయిలు వసూలు చేసుకుంటూ వుంటారు. ఆస్తిని కౌలుకు ఇవ్వకుండా ఉంచుకొన్నా, సొంతంగా నిర్వహించుకోవడం కూడా పూర్తిగా చేయడం లేదు. ఎవరి ఆధీనంలో వుండే భూమికి వారే పూర్తి స్వతంత్రులుగా వున్నారు... ఇలా సాగింది.

ఇంకా– కుంఫిణి వారు పన్నులు బకాయి పడి కట్టని, బలవంతులైన జమీందార్ల వద్ద సాలీనా పన్నులు వసూలు చేసుకొనేటట్టు, నవాబులు తమ రాజ్యాన్ని వారికి ధారాదత్తం చేశాడు. అటువంటి వారి వద్ద కుంఫినీ వారు రూకలు వసూలు చేసి నిజాంకు ముజరా (కమీషన్) ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం వున్న ఆరు పటాలాలు కాక మరో పన్నెండు పటాలను పూర్తిగా రెసిడెంట్ మూకలుగా ఇంగ్లీషు వారి ఖాయిదాలో అల్వాల్ మొదలైన స్థలాల్లో ఉంచి, నెలనెలకు వారి జీతం రెసిడెంట్ మూలకంగా ఈ నవాబు దివాన్ షేష్కర్ ఇస్తూ, రూపాయలు చెల్లించని జమీందార్ల మీదికి కావలసినప్పుడు కావలసినంత ఈ సైన్యాన్ని పంపిస్తూ వస్తున్నారు... అని రాశారాయన.

**కుంఫిణి (ఈస్టిండియా కంపెనీ) కాలంలో ఇక్కడి పరిస్థితి ఏమిటో ఇలా వివరించారు:** దివాన్ చందూలాల్ (దివాన్) ఈ అదనపు పటాలాల జీతానికిగాను నెలకు సుమారు మూడు లక్షల రూపాయిలు ఇస్తున్నాడు. ఇదికాక నవాబ్‌కు ఖర్చులకుగానూ నెలకి సుమారు మూడు లక్షల రూపయలు చెల్లిస్తున్నారు. ఈ ఖర్చులు చేయడానికి చందూలాల్‌కు రాజ్యంలో వచ్చే వసూలు చాలక డబ్బు అప్పు చేసేవాడు. ఈ నవాబు రాజ్యం అంతా కంపెనీ వారి వల్ల చాలా భయపడుతూ వుంది.

**పాలన వ్యవహారాలతో పాటు ఇతర అంశాలు కూడా రాసుకున్నారాయన:** అరటిపళ్ళు మినహా సకల విధములైన పండ్లు మంచివి దొరుకుతున్నాయి. కానీ చెన్నపట్నానికి మూడింతలు ధర వుంది. చోతా ఆరంజి పళ్ళు విస్తారంగా వున్నాయి. కూరగాయలు అదే ప్రకారం ధర ఎక్కువ అయినా మంచి రుచిక రంగా వున్నాయి. వస్త్రాలు, ఆభరణాలు సిపాయిలకు

సంబంధించినవే దొరుకుతున్నవి. అని రాశారు.

**కలిగి ఉన్నవారు ఎలా ఉండేవారు:** సాధారణ వ్యక్తుల్లో రత్నాలు కొనేపాటి ఉత్సాహం, ధైర్యం లేనందున వర్తకులు ఆభరణాలు వగైరా ఉంచుకొని విక్రయించే ఏర్పాటు లేదు. అవి కావలసిన గొప్పవారు వ్యాపారులనే వస్తువులతో సహా తమ ఇంటికే పిలిపించుకొని కొనుగోలు చేస్తున్నారు. అయితే వీరు తమ కాపలా కోసం కొంత సిబ్బందిని ఉంచుకుంటున్నారు. పై రాష్ట్రాల నుండి వచ్చినవారు ఇక్కడ భయపడుతూ తిరుగేవారు.

**ద్రవ్య మారకం ఎలా ఉండేదీ అంటే:** ఇక ద్రవ్యం విషయానికొస్తే హైదరాబాద్‌లో పిచ్చి రూపాయిలని ఒక రకం, గోవింద బఖీలు అని ఒక రకం చెలామణీలో వున్నాయి. ఈ రూపాయి ఒక చేతి నుండి మరో చేతికి వస్తే ఒకటి, రెండు పైసలు అదనపు రుసుమియ్యక మారవు. ప్రతీ రూపాయినీ పరీక్షచేసి ఏదో ఒక దోషం చూపుతారు. చెన్నపట్నం కుంఫిణీ రూపాయిలకు ఆ ఇబ్బంది లేదు. అయితే అవి ఇక్కడ దొరకవు. ఇక్కడ ఒక రూపాయికీ నలభై పైసలు.

**మూసీ, హిందూ ఆలయాల గురించి ఇలా రాశారు:** ముచ్కుంద నదిని వీరు మూసీ అని పిలుస్తారు. ఒక సంవత్సరం ముందు మూసీనదికి వరద వచ్చి ఇంగ్లీషు వారు కట్టిన వారధిని పగులగొట్టి ఈ షహరులో కొన్ని వీధుల్ని ముంచి వేసింది. షహరు చుట్టూ అనేక కొండలున్నాయి. ఆ కొండలుకు చివరిలో మసీదులు కట్టారు. హిందూ దేవాలయాలు లేవు. వున్నా వాటిని వృద్ధికి రానియ్యరు, షవారుకు ఇంగ్లీషు దండుకు మధ్య 6 కి.లో మీటర్ల దూరంలో హుస్సేన్ సాగర్ అనే చెరువు వుంది. ఆ కట్ట మీద ఇంగ్లీషు వారి గుర్రపు బండ్లు పోయే దానికి బాట వేశారు. మొగలాయి వాహనాలు, సాధారణ మనుష్యులు తిరిగి పాడు చేయకుండా వుండే దానికి



బాటకు ఇరుప్రక్కల తమ పహారా పెట్టారు. జాతుల వాళ్లను (విదేశీయులను) కాకుండా ఇతరులను ఆ కట్టపై అనుమంతిచరు. ఈ జాతుల వారు ఫిరంగులతో సహవాసం చేసేవారు. కనుక వారిని ఫిరంగి వారని ఆ దేశస్తులను పిలుస్తున్నారు.

**సికింద్రాబాద్ గురించి:** (సికింద్రాబాద్) కంపెనీ సైన్యం వుండే స్థలం హైదరాబాదు కన్నా త్వరగా అభివృద్ధి చెందుతున్నది. కట్టెల బళ్ళకు, విస్తరాకులకు, షహరులో రావడానికి నాలుగైదు రకాల సుంకాలు విధిస్తారు. పన్ను విధించేవారు ఎంతంటే అంత కట్టవలసిందే, కాదంటే వారు చంపినా అడిగే దిక్కు లేదు. ఇంగ్లీషు దండులో న్యాయ విచారణ కూడా కొత్వాల్ చావడిలో కమీషనరేట్ అసిస్టెంటు ద్వారా జరుగుతుంది. అందువల్ల ప్రజలు వర్తకులు ఈ దండులో నివసించడానికే ఇష్టపడుతున్నారుట.

**పేదల గురించి:** ఇక్కడి నేల గులక కలిసిన ఎర్ర రేగడి మట్టి మహాగట్టిగా వుంటుంది. షహరు చుట్టూ వుండే ప్రదేశం బహుసారవంతమైంది. ఏ వృక్షం అయినా శక్తిమంతంగా పెరుగుతుంది. అయితే తోటలపై ఎవరూ శ్రద్ధ పెట్టడం లేదు. కారణం, పేదవారు ఏ చెట్టువేసినా వాటి ఫలాలను మాత్రం "ఆయుధాలే ఆభరణాలుగా" వుంచుకొని, దర్పమ్ యశస్సుగా భావించేవారు అనుభవిస్తున్నారు. పేద ప్రజలను అనుభవించనీయరు.

హైదరాబాదు షహరు చుట్టూ బేగం బజార్ అనే బస్తీ, సాహుకార్ల కోఠీలు (పెద్ద భవనాలు) ఉన్నాయి. ఇక్కడకు సుమారు 3 కి.మీటర్ల దూరంలో కారువానా అనే బస్తీలో రత్నాలు అమ్మే వర్తకులుండేవారు. బేగం బజారును ఆనుకొని ఇంగ్లీషు రెసిడెంట్ సొంత ఖర్చుతో విశాలమైన హవేలీ చుట్టూ ప్రజలు, వర్తకులు ఇళ్ళు కట్టుకొని వుండటం చేత ఇది పెద్ద బస్తీ అయ్యింది. ఈ స్థలం పేరు చంద్రఘాట్ (చాదర్ ఘాట్) అంటున్నారు. దివాన్ పేష్కారు చందూలాల్ ఇక్కడ ఇల్లు కట్టుకొని కాపురం వుండేవాడు. నిజాం దేవిడీ ఈ షహరు మధ్యే వుంది. అనేకమైన పెద్ద మనుష్యులు, అమీర్లు, ఉమరాలు అని పేరు గల వార్లు, సాధారణ వర్తకులు, నిజాం వంశస్తులు షహరు మధ్యే కాపురం వున్నారు.

**ప్రేమ వ్యవహారాలు:** బ్రిటిష్ రెసిడెంట్‌గా పనిచేసిన జేమ్స్ కిర్క్ పాట్రిక్ హైదరాబాద్ రాకుమారినే పెళ్ళి చేసుకొని ఆమెతోనే కాపురం చేశాడు. షహరు లోపల షాలీబండ అనే పేరు గలిగిన ప్రాంతంలోనే భాగమతి వుండేదని అక్కడే సుల్తాన్ మహమ్మద్ కూలీకుతుబ్‌షా చూసి ప్రేమించి పెళ్ళి చేసుకొని ఆమె జ్ఞాపకార్థమే భాగ్యనగర్ (హైదరాబాద్) నిర్మాణం చేసినట్లు తెలుస్తుంది.

యాత్రా రచనలు కేవలం అనుభవాలను పంచడం మాత్రమే కాక సాహిత్యప్రక్రియలు చెప్పడం కూడా చూస్తాం. యాత్రాచరిత్రలు కూడా అన్ని సాహిత్యప్రక్రియల వలెనే గౌరవం పొందాలి. ★


**'జాగృతి' నిర్వహించిన ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**




ధారావాహికగా వచ్చేవారం మీ ముందుకు వస్తోంది...

రచన: పి. చంద్రశేఖర ఆజాద్

ఎన్నికలలో గెలవడం కంటే; హిందూత్వను, హిందూ దేవతలను, పురాణ పురుషులను, హిందువుల విశ్వాసాలను అవమానించడమే కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమని మరొకసారి రుజువైంది. ప్రతి ఎన్నికల ప్రచారాన్ని భారతీయతను కించపరచడానికే ఆ పార్టీ ఉపయోగించుకుంటున్నది. మే 2వ తేదీన ఆ పార్టీ కర్ణాటకలో ఎన్నికల ప్రణాళికను ప్రకటించింది. ఇందులో ఇచ్చిన ఒక హామీ దేశ వ్యాప్తంగా అగ్గి రాజేసింది. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో తమ పార్టీ గెలిస్తే బజ్రంగ్‌దళ్‌నూ, పీఎఫ్ఐ వంటి సంస్థలనూ నిషేధిస్తామని ఎన్నికల హామీ పేరుతో కాంగ్రెస్ ప్రకటించింది. హిందువులూ, క్రైస్తవులూ అన్న తేడా లేకుండా మతోన్మాదమే ధ్యేయంగా రక్తపాతం సృష్టించిన పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియానూ, జాతీయభావాలు కలిగిన బజ్రంగ్‌దళ్‌నూ ఒకే గాట కట్టేంత అవివేకం, అజ్ఞానం, తెంపరితనం కాంగ్రెస్ ఎందుకు ప్రదర్శించింది? ఇదంతా చూస్తుంటే కాంగ్రెస్ ఏనాడో కబోదిగా మారిపోయింది. అందుకు సమాధానం ఇదే. మే రెండవ తేదీ అంటే ఎన్నికల ప్రచారం ముగియడానికి సరిగ్గా ఏడు రోజులే మిగిలి ఉండగా కాంగ్రెస్ బజ్రంగ్‌దళ్‌ను నిషేధిస్తామన్న హామీని మోసుకొచ్చిన ఆ ప్రణాళికను విడుదల చేసింది. అది కూడా ఆంజనేయస్వామి (ఆయనే బజ్రంగ్) జన్మస్థలిగా భక్తులు విశ్వసించే కర్ణాటక గడ్డ మీద నుంచే. ఆయన పేరుతో ఉన్న సంస్థను నిషేధిస్తామని ప్రకటించింది. ఇదంతా హిందువుల మనోభావాలంటే ఆ పార్టీకి ఎంత చులకనో వెల్లడించడం లేదా? హిందువుల ఓట్లు వారి మనోభావాలు తమకు ఎప్పటికీ అవసరం లేదనీ, మైనారిటీలను బుజ్జగిస్తే చాలునన్నదే ఆ పార్టీ విధానంగా కనిపించడం లేదా? ఈ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు అవకాశాలు ఎక్కువని నాలుగు సర్వేలు చెబితేనే ఇంతగా విర్రవీగుతున్న కాంగ్రెస్ పార్టీ రేపు గెలిస్తే ఇంకెలా ఉంటుంది? హిందువులు ఇంకా ఎన్ని కష్టాలు ఎదుర్కోవాలో అన్న ప్రశ్న ఇప్పుడు వినిపిస్తున్నది. దమ్ముండి, నిషేధం ఎత్తివేసి పీఎఫ్ఐకి తిరిగి ప్రాణప్రతిష్ట చేస్తే రాష్ట్రం ఎలా ఉంటుంది?



# బ్యాలెట్ మా
# హిందూ

హనుమ జన్మస్థలిలోనే ఇలాంటి ప్రకటన చేసి, కర్ణాటక 2013 అసెంబ్లీ పోరులో తన గెలుపును కాంగ్రెస్ చేజేతులారా సందిగ్ధంలోకి నెట్టుకున్నదని రాజకీయ పండితులు విశ్లేషిస్తే విశ్లేషించవచ్చు. కానీ హిందువుల మనోభావాలను దారుణంగా గాయ పరిచిన ఇలాంటి హామీ, లేదా ఏదో ఒక పార్టీ చెప్పిన ఇలాంటి మాట–ఎన్నికలకు పరిమితమయ్యే విషయంగా పరిగణించడం సాధ్యం కానేకాదు. ఇది హిందువుల మనోభావాల మీద పథకం ప్రకారం వరసగా జరుగుతున్న దాడులలో భాగంగా భావించక తప్పదు. ఈ హామీ కాంగ్రెస్ హిందూత్వను అవమానించడానికి ఇంకా ఎంతదూరం వెళుతుందన్న ప్రశ్నను లేవనెత్తేదే. ఈ ధోరణి ఇంకెన్నాళ్లన్న ఆక్రోశానికి సంబంధించినది కూడా.

ఈ అంశాన్ని బీజేపీ ఎన్నికల ప్రచారంలోకి లాగకుండా ఉండడం సాధ్యం కాదని మొదట గుర్తించాలి. నిన్నటి వరకు అయోధ్య రామయ్యను బందిఖానాలో ఉంచిన కాంగ్రెస్ ఇప్పుడు, పురాణ ప్రసిద్ధమైన, హిందువులకు ఆరాధ్యదైవంగా ఉన్న రాములవారి ఆధ్యాత్మిక సఖుడు బజ్రంగీని హిందువులకు దూరం చేయడానికి పూనుకున్నదని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఒకేరోజు ఆయన పాల్గొన్న మూడు ఎన్నికల ప్రచార సభలలో ఈ విషయం ప్రస్తావించారు కూడా. తన ప్రచార సభలలో ఆయన తప్పనిసరిగా పలికే భారతమాతాకీ జై అన్న నినాదంతో పాటు జై బజ్రంగ్ బలి అన్న నినాదాన్ని కూడా ప్రయోగిస్తున్నారు. కాంగ్రెస్ ఇలాంటి ఒక నికృష్టపు ఎన్నికల హామీని పడేయడం గురించి ఆ కార్యకర్తలు, నాయకులలో కూడా ఏకాభిప్రాయం లేదు. తప్పదు కాబట్టి ఆపద్ధర్మంగా నష్ట నివారణ చర్యలు ఆరంభించారు.

బజ్రంగ్‌దళ్ నిషేధం గురించి కాంగ్రెస్

## బాబ్రీని పునర్నిర్మిస్తామని చెప్పలేదా?



రామాయణంలో పుడకల వేట అని ఒక సామెత. కన్నడ కాంగ్రెస్ బజ్రంగ్‌దళ్‌ను నిషేధిస్తామంటూ ఎన్నికల హామీ ఇవ్వడం గురించి ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందన తెలుసుకుని తీరవలసిందే. ఈ హామీ గురించి మీరు ఏమంటారు అని ఒక విలేకరి అడిగాడు. అందుకు ఒవైసీ, 'అయోధ్యలో బాబ్రీ మసీదును సంఘ పరివార్ కూల్చేసినపుడు, దానిని తిరిగి అదే చోట తాము పునర్ నిర్మిస్తామని ఒకానొక ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కానీ ఏం జరిగింది?' అని ఎదురు ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తీర్మానం కూడా చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో తాము బజ్రంగ్‌దళ్‌ను నిషేధిస్తామని చెబుతున్నారనీ, ఎన్నికలకు ముందు చాలా విషయాలు జరుగుతూ ఉంటాయనీ కూడా వ్యాఖ్యానించారు. ఇంకా, ఆర్ఎస్ఎస్‌తో ప్రజా జీవితం ఆరంభించిన జగదీశ్ షెత్తార్‌ను పార్టీలో చేర్చుకున్న సంగతేమిటని కూడా ఆయన ప్రశ్నించారు. ★




# ...టున
# ...త్వ మీదకి బులెట్లు

కాంగ్రెస్‌కు సవాలు చేస్తున్నాను. నన్ను అరెస్టు చేయండి' అని బీజేపీ ఎంపీ జాతీయ యువ మోర్చా అధ్యక్షుడు తేజస్వీ ప్రకటించారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేక, భారత ధార్మిక వ్యతిరేక ధోరణి మీద రెండువేల గ్రామాలలో పోస్టర్ల యుద్ధం చేయాలని బజ్రంగ్‌దళ్ మాతృసంస్థ విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చింది. రోట్లో తల దూర్చిన తరువాత రోకటి పోటుకి భయపడితే ఎలా? కొన్ని వాస్తవాలను జనం మరచిపోయినా, బీజేపీ నేతలు, వీహెచ్‌పీ, బజ్రంగ్‌దళ్ నేతలు ఎలా మరచిపోగలరు? వారు బాధితులాయె. ముస్లిం మతోన్మాదుల దాడులకు బలైనవారాయె. వ్యవహారం ఎంతవరకు వెళ్లిందంటే ఎన్నికల మేనిఫెస్టోలో అలా అనలేదని కాంగ్రెస్ వెంటనే నాలుక్కరుచుకుని చెప్పవలసి వచ్చింది. ఇదో పెద్ద అబద్ధం. అంటే సర్వేలు కల్పించిన భ్రమలతో, అధికార మదంతో పోలింగ్‌కు ముందే ఆడిన పెద్ద రాజకీయ అబద్ధం. 'ఈ మేనిఫెస్టో పూర్తిగా ముస్లిం మతోన్మాదపు మేనిఫెస్టో. జిన్నా బతికి ఉన్నా కూడా ఇంత దారుణమైన మేనిఫెస్టో ఇవ్వడు' అన్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ. మా కేంద్ర హోంమంత్రి ముస్లిం మతోన్మాద పీఎఫ్ఐని నిషేధిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ దేశభక్తి కలిగిన బజ్రంగ్‌దళ్‌ని నిషేధిస్తామని అంటోంది అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. నిజానికి ఇప్పటికే పీఎఫ్ఐని నిషేధించారు. కర్ణాటకలో పీఎఫ్ఐ వాళ్ల మీద పెట్టిన కేసులను అప్పటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎత్తేశారు. అంటే అర్థం– బీజేపీ పీఎఫ్ఐని నిషేధించింది కాబట్టి, ముస్లిం మతోన్మా దులను సంతృప్తి పరిచేందుకు కాంగ్రెస్ బజ్రంగ్‌దళ్‌ను నిషేధిస్తామని చెబుతోంది. ఈ హామీ వెనుక ఉన్న వాస్తవం ఇదే

ఆలోచించడం ఇదే తొలిసారి కాదు. 2008, సెప్టెంబర్‌లో ఆ పార్టీ బజ్రంగ్‌దళ్‌ను, మాతృసంస్థ విశ్వహిందూ పరిషత్‌ను కూడా నిషేధించాలని గగ్గోలు పెట్టింది. ఈ రెండూ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని శతాధిక వర్షాల పార్టీ అధికారి ప్రతినిధి మనీష్ తివారీ అనాడు ఆరోపించాడు. జాతి విద్రోహ కార్యకలాపాలు నిర్వహిస్తున్నదంటూ సిమి (స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్) మీద మాత్రమే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసిందనీ, దానితో పాటు బజ్రంగ్‌దళ్, వీహెచ్‌పీల మీద, ఇంకా సంఘవిద్రోహానికి పాల్పడుతున్న అన్ని సంస్థల మీద అలాంటి పత్రం విడుదల చేయాలనీ మరొక కాంగ్రెస్ అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్ నోరు పారేసుకున్నాడు. బజ్రంగ్‌దళ్‌ను తక్షణమే నిషేధించాలని కమ్యూనలిజమ్ కాంబాట్ అనే పౌర హక్కుల సంస్థ తరపున(గుజరాత్) తీస్తా సెతల్వాడ్, జావెద్ అహ్మద్ కూడా 2008 ఆగస్ట్‌లో హుంకరించారు. ఇదంతా కర్ణాటక తీర ప్రాంతంలో కొన్ని చర్చ్‌ల మీద దాడి ఘటనల తరువాతి పరిణామం. హిందూ తీవ్రవాదం అన్న మాటను అప్పుడే కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ దేశం మీద రుద్దే, ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం మొదలు పెట్టింది కూడా. చర్చ్‌ల మీద దాడుల గురించి పూర్వపరాలు తెలియకుండానే, వాటి కార్యకలాపాలు ఎలాంటివో అంచనా వేయకుండానే మాజీ ప్రధాని హెచ్ డీ దేవెగౌడ, కేంద్ర మాజీ మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ కూడా ఇలాంటి కోరికే కోరారు. ఇక కమ్యూనిస్టులు, ఉదారవాద బిరుదాంకితులు, మేధావులు చేసిన గోలకు అంతే లేదు. బజ్రంగ్‌దళ్ నిషేధం కోరికకు ఇంత నేపథ్యం ఉంది.


ఇప్పుడు ఏకంగా బజ్రంగ్‌దళ్ నిషేధాన్ని కాంగ్రెస్ ఎన్నికల అంశాన్ని చేసేసింది. ఫలితం– బీజేపీ నుంచి, ఆ పార్టీ నేతల నుంచి తీవ్ర ప్రతిఘటనే ఎదుర్కొంటున్నది. 'నేను బజరంగీని. అలాగే కన్నడిగుడిని. ఇది ఆంజనేయస్వామి జన్మస్థలి. నేను



# ఈ మట్టిని పూజించే సంస్థ బజ్రంగ్‌దళ్

సెక్యులరిజం పేరుతో హిందూత్వను అవమానించడం, హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించడం కాంగ్రెస్ పాలనలో మొత్తంలో కనిపిస్తుంది. ఈ ధోరణిని కాస్త ఆవేశంతో ప్రతిఘటించే హిందూ సంస్థ బజ్రంగ్‌దళ్. అది నుంచి మరొక మతం వారు ఈ దేశంలో ఉండరాదని అనడం లేదు. మా దేవుడే దేవుడు అని ప్రకటించడం లేదు. ఎవరి నాలుకలు కోస్తామని ప్రగల్భించలేదు. హిందువులకు ఈ దేశంలో హక్కులు ఉంటాయని సెక్యులర్ పార్టీలకు ఇది కాస్త గట్టిగానే చెబుతూనే ఉంటుంది. బలవంతపు మత మార్పిడులను ప్రతిఘటిస్తుంది.

అక్టోబర్ 1, 1984న ఉత్తరప్రదేశ్‌లో బజ్రంగ్‌దళ్ ఆవిర్భవించింది. ఇది విశ్వహిందూ పరిషత్ యువజన విభాగం. సేవ, సురక్ష, సంస్కారం ఈ సంస్థ నినాదాలు. సంస్థ నమ్మిన సిద్ధాంతం హిందూత్వం. దాని సంరక్షణ కూడా. 2010 నాటికి ఈ సంస్థ దేశమంతటా విస్తరించింది. సమాజం, సంస్కృతి పరిరక్షణ దీని ఆశయం. అయోధ్యలో రామమందిరం, మధురలో కృష్ణమందిరం, కాశీలో విశ్వేశ్వరుడి ఆలయ సముదాయాన్ని విస్తరించడం కూడా సంస్థ లక్ష్యాలే. వీటిలో కాశీ విశ్వేశ్వరుడి ఆలయం విస్తరణ పనులు పూర్తయ్యాయి. అయోధ్యలో రామజన్మ భూమిలో ఆలయ నిర్మాణం జరుగుతున్నది. ఇవన్నీ చట్టబద్ధంగా కొన్ని దశాబ్దాలపాటు న్యాయపోరాటం చేసి సాధించుకున్నవే తప్ప, బల ప్రదర్శనతో, రక్తపాతంతో సాగిస్తున్నవి కావు. దేశ జనాభాలో సమతౌల్యం ఉండాలని వీరు చెబుతారు. అలాగే క్రైస్తవులు చేసే మతాంతరీకరణలు, గోవధలను వ్యతిరేకిస్తారు. అక్రమ మతాంతరీకరణలు, గోవధ భారతదేశంలో రాజ్యాంగ విరుద్ధమే కూడా. కానీ కొన్ని రాజకీయ పార్టీల బుజ్జగింపు ధోరణివల్ల అవి అమలు కావడం లేదు. కాబట్టే బజ్రంగదళ్ తన పని తాను చేయవలసి వస్తున్నది. తాము ఏదో వర్గాన్ని ఏనాడూ లక్ష్యంగా చేసుకోబోమని బజ్రంగ్‌దళ్ కన్వీనర్ ప్రకాశ్ శర్మ చెబుతున్నారు. కానీ ఉగ్రవాదం కారణంగా భారతీయతకు, దేశానికి జరుగుతున్న చేటు గురించి తాము చైతన్యం కలిగిస్తామని ఆయన తెలియచేశారు. అందాల పోటీలను, ప్రేమికుల దినోత్సవాలను ఈ సంస్థ తీవ్రంగానే ప్రతిఘటిస్తుంది. లవ్ జిహాద్‌తో పాటు హిందువులు, ముస్లింల మధ్య వివాహాలను కూడా వ్యతిరేకిస్తుంది. అలా అని ఇది సనాతన్ సంస్థ, శ్రీరామ్‌సేనల మాదిరిగా మైనారిటీల మీద హింసను సమర్థించదు. అయినా సామాజిక మాధ్యమాలలో బజ్రంగ్‌దళ్‌ను కూడా తీవ్రవాద సంస్థగా కొందరు ఆరోపించడం చూస్తూ ఉంటాం. కొన్ని చర్చ్‌ల మీద జరిగిన దాడులలోను, హలాల్ వివాదాలలోను, గోవధ చేసే వారిపట్ల బజ్రంగ్‌దళ్ కార్యకర్తలు దూకుడుగా వ్యవహరించినట్టు వార్తలు ఉండవచ్చు. కానీ బజ్రంగ్‌దళ్ కార్యకర్తల మీద ఎన్ని దాడులు జరిగాయో, వారు ఎంతమంది చనిపోయారో మాత్రం ఏ సంస్థ వెల్లడించదు. ★





అన్నారు హిమంత బిశ్వశర్మ. ఇవన్నీ ఎందుకు అసలు ఈ మేనిఫెస్టోయే పీఎఫ్ఐ మేనిఫెస్టోలాగే ఉందని తేల్చారాయన. ఇంకా చిత్రం సిద్ధరామయ్య అనే ప్రబుద్ధుడు ముఖ్యమంత్రి ఉండగా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పీఎఫ్ఐ ఉగ్ర మూకల మీద ఉన్న187 కేసులను ఉపసంహరించాడు. ఇప్పుడు పీఎఫ్ఐని నిషేధిస్తామని చెప్పే ఎన్నికల ప్రణాళిక విడుదల కార్యక్రమంలో నిస్సిగ్గుగా పాల్గొన్నాడు. నిజానికి తీవ్ర స్థాయిలో ఉన్న ఈ నిరసనలో బీజేపీ ప్రధానంగా కనిపించినా, ఇది ఎవరో రెచ్చగొట్టినది కాదు. ఆ నీచ హామీ వెలువడిన కొన్ని గంటలలోనే బజ్రంగ్‌దళ్ కార్యకర్తలు స్పందించారు. హిందూ సమాజం కూడా వెంటనే కదిలింది. రెండుమూడు రోజుల పాటు హనుమాన్‌చాలీసా పఠనంతో బజ్రంగ్‌దళ్ కార్యకర్తల దేశమంతా హోరెత్తించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో కాంగ్రెస్ కార్యాలయం మీద దాడి చేశారు. హైదరాబాద్‌లో గాంధీభవన్ ఎదురుగా కూడా వారు రోడ్డు మీదే హనుమాన్ చాలీస్తా పఠన కార్యక్రమం నిర్వహించారు. హఠాత్తుగా తాము హిందువులమని గుర్తుకొచ్చిన కొందరు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా చాలీసాను పఠించారు.

గతంలో మాదిరిగా తాము ఎలా మాట్లాడినా, ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణిస్తున్నా హిందువులు మౌనంగా ఉంటారనే భ్రమ నుంచి కాంగ్రెస్ నేతలు బయటపడలేకపోతున్నారు. కానీ ఇలా చెంప చెళ్లుమనిపించే ఎదురుదెబ్బలు తగులుతున్నప్పుడు ఆ పార్టీ, నాయకత్వం ఉలిక్కిపడుతూ ఉంటుంది. ఇప్పుడూ అంతే. బజ్రంగ్‌దళ్ నిషేధం హామీ మీద ఒకటి రెండు రోజులలోనే వెనుకడుగు వేసింది. ఆ పార్టీ నాయకుడు వీరప్ప మొయిలీ పరుగెత్తుకు వచ్చి అసలు తమకు బజ్రంగ్‌దళ్‌ను నిషేధించాలన్న యోచనే లేదని ఉడిపిలో విలేకరుల సమావేశం పెట్టి ప్రకటించారు. ఉద్రేకపరిచే ప్రసంగాలు చేసేవారి మీద కేసులు పెట్టమని సుప్రీంకోర్టు ఈ మధ్యే చెప్పింది కాబట్టి, ఆ ఆదేశం మీద గౌరవంతో అలాంటి ప్రసంగాలు చేసేవారిని ఉపేక్షించబోమని చెప్పడమే తమ ఉద్దేశమని మొయిలీ ముక్తాయించారు. అసలు సంస్థల నిషేధం ఒక రాష్ట్రం చేతిలో ఉండదు కదా అంటూ స్వపక్షం వారికి పరోక్షంగా జ్ఞానబోధ కూడా చేశారు, ఈ ఆధునిక కన్నడ రామాయణ కర్త. అలాగే ఈ మధ్యే కాంగ్రెస్ గూటికి చేరిన జగదీశ్ శెత్తార్ ఆ మాట మరచిపోయారు కాబోలు, ఆయన కూడా ఒక సంస్థను రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నిషేధించగలవు అంటూ ప్రశ్నించారు.

ఇక ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఫ్లేట్ ఫిరాయించిన వైనం దిగ్భ్రాంతిగొలిపే విధంగా ఉంది. ఆ కళలో తానెంత నిపుణుడో రాష్ట్ర ప్రజలు తెలుసుకునే అవకాశం ఈ సందర్భంలో ఆయన ఇచ్చాడు. ఆయన పేరు డీకే శివకుమార్. అసలు తమకు బజ్రంగ్‌దళ్‌ను నిషేధించే యోచనే లేదని తడుముకోకుండా బొంకేశాడు. పైగా తమకు అధికారం కట్టబెడితే మొత్తం హనుమాన్ ఆలయాలన్నింటినీ ఉద్ధరిస్తామని ఆశువుగా మరొక హామీ పడేశారు. మేం ఏ సంస్థను ప్రత్యేకంగా ఎత్తి చూపడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు చెడగొట్టేవారిని ఉపేక్షించబోమని మాత్రమే చెప్పదలుచుకున్నామని మరొక కాంగ్రెస్ నాయకుడు, మేనిఫెస్టో రచనా సంఘం కన్వీనర్ జి. పరమేశ్వర వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కాబట్టి నిండా మునిగిపోతున్నా చావు తెలివితేటలకు మాత్రం శతాధిక వర్షాల కాంగ్రెస్‌లో లోటేమీ లేదని చెప్పుకోక తప్పదు. హనుమంతుడు వేరు, బజ్రంగ్‌దళ్ వేరు కదా అంటూ లా పాయింట్లు తీస్తున్నారు కొందరు. బజ్రంగదళ్‌తో హనుమను పోల్చి మోదీ మహాపచారం చేశారంటూ

# రక్తపిపాసి నిషిద్ధ పీఎఫ్ఐ




పీఎఫ్ఐని పరిచయం చేస్తున్నప్పుడు మహమ్మదీయ రాజకీయ సంస్థ అంటున్నారు. అదే బజ్రంగ్‌దళ్‌ను పరిచయం చేస్తున్నప్పుడు కనిపించే తొలి వాక్యం, అది ఒక హిందూ తీవ్రవాద సంస్థ అనే. పీఎఫ్ఐ తీవ్రవాద చర్యలలో పాల్గొంటుందని చెబుతూ కూడా రాజకీయ సంస్థ అంటున్నారు. అందుకే పీఎఫ్ఐ ఏం చేసిందో, దాని నేపథ్యం ఏమిటో కొంత తెలుసుకోవాలి. దీని లక్ష్యమే హిందూ సంస్థల ఎదుగుదలను నిరోధించడం. అంటే హిందువులు తమ హక్కుల గురించి నిలదీస్తే ఇది రంగంలోకి దిగుతుంది. తాము 2045 సంవత్సరానికల్లా భారతదేశంలో ముస్లిం రాజ్యం ఏర్పాటు చేస్తామని ప్రకటించిన సంస్థ ఇది. దీనిని కేంద్ర హోంశాఖ సెప్టెంబర్ 28, 2022లో నిషేధించింది. మళ్లీ నిషేధిస్తామంటూ కాంగ్రెస్ తన కర్ణాటక ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది దీని గురించే. ఇలాంటి సంస్థ పక్కన బజ్రంగ్‌దళ్‌ను నిలపడమే తాజా వివాదంలోని తీవ్రతకు కారణం.

నవంబర్ 22,2006లో ఆరంభమైన ఈ సంస్థ సిమి కొత్త అవతారమేనని సాక్షాత్తు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వమే ముద్ర వేసింది. అలాగే ఇది ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు అనుబంధంగా ఉందని కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. కేంద్ర హోంశాఖ కూడా ఇలాంటి లెక్కకు మించిన ఆరోపణలు పీఎఫ్ఐ మీద చేసింది. అవన్నీ బీజేపీ ప్రభుత్వం చేసింది కాబట్టి భారతదేశంలోని ఒక వర్గం మీడియా, అంతర్జాతీయ మేధావులు జీర్ణం చేసుకోలేరు. కానీ సీపీఎం ప్రభుత్వం చేసిన ఆరోపణలను కూడా రహస్యంగా ఉంచారు. కేరళతో పాటు, కర్ణాటకలో కూడా దీని ప్రభావం ఉంది. ఆర్ఎస్ఎస్ తమ శత్రువని, నిరోధిస్తామని అనేకసార్లు పీఎఫ్ఐ బాహాటంగానే ప్రకటించింది. బాంబులతో, మారణాయుధాలతో స్వయంసేవకుల మీద అనేక సార్లు దాడులకు దిగింది. అంతేకాదు, ఆ మధ్య జరిగిన ఢిల్లీ అల్లర్లు, రైతుల అల్లర్లు, షాహీన్‌బాగ్ కుట్రలన్నింటిలోను దీని పాత్ర సుస్పష్టం. తాలిబన్, అల్‌కాయిదా వంటి ఉగ్రవాద సంస్థలతో కూడా దీనికి సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటకలో హిజాబ్ రగడను లేవదీసిన క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా దీని అనుబంధ సంస్థ. దీనితో పాటు మరొక ఏడు అనుబంధ సంస్థలను కూడా కేంద్రం నిషేధించింది.

పీఎఫ్ఐకి 27 హత్య కేసులతో నేరుగా సంబంధం ఉందని కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం 2012లోనే రాష్ట్ర హైకోర్టుకు విన్నవించింది. దీని చేతిలో ఎక్కువగా చనిపోయినవారు సీపీఎం, ఆర్ఎస్ఎస్ వారేనని కూడా తేల్చింది. మరొక 27 మత కల్లోలాలలో కూడా ఇదే కీలకంగా ఉంది. ఇందుకు సంబంధించి 106 కేసులు ఉన్నాయి. 86 మంది మీద హత్యాయత్నం చేసింది. 2010లో ప్రవక్తను అవమానించే రీతిలో ప్రశ్న అడిగారన్న ఆరోపణ మీద ఆ సంస్థ కార్య కర్తలు ప్రొఫెసర్ టీజే జోసెఫ్ కాళ్లు నరికేశారు. ఏబీవీపీ నాయకుడు ఎన్. సచిన్‌గోపాల్‌ను జూలై 6, 2012న చంపేశారు. ఇది పీఎఫ్ఐ అనుబంధ క్యాంపస్ ఫ్రంట్ చేసిన పని. పీఎంకే సభ్యుడు రామలింగంను చంపినందుకు 2019లో ఒక పీఎఫ్ఐ కార్యకర్తను అరెస్టు చేశారు. ముస్లింలు చేస్తున్న మతాంతరీకరణల గురించి వారిద్దరి మధ్య వేడివాడి చర్చ జరిగిన తరువాత ఆ కార్యకర్త రామలింగంను చంపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే అంతే ఉండదు. ఇలాంటి సంస్థ పక్కనే బజ్రంగ్‌దళ్‌ను నిలబెట్టడం కాంగ్రెస్ దురంహకారానికీ, అజ్ఞానానికీ నిదర్శనం. ★

కొత్త పల్లవి అందు కున్నారు మరికొందరు. ఇందుకు ప్రధాని క్షమాపణలు చెప్పవలసిందేనని గాండ్రిస్తున్నారు. బజ్రంగ్‌దళ్, ఆంజనేయస్వామీ ఒక్కటే అన్నట్టు మోదీ చెప్పడం ఎంత సిగ్గుచేటు అన్నారు ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్‌ఖెరా. ఏమైతేనేం? పార్టీకి డ్యామేజీ జరిగితేనేం? బజ్రంగ్‌బలీని మోదీ భుజాన వేసుకోవడం వల్ల ఇక మైనారిటీల ఓట్లన్నీ మావే కదా అని ఒక కాంగ్రెస్ నాయకుడు అన్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా వ్యాఖ్యానించింది. కానీ దీనితో పోయే హిందూ ఓట్ల సంగతి వీళ్లకి అక్కరలేదు.

పవనసుతుని గురించి వాళ్లు ఆడిన అబద్ధాలు ఇంకా ఉన్నాయి. హనుమంతుని పేరుతో ఒక నిధిని ఏర్పాటుచేస్తారట. దానితో ఆయన దేవాలయాలను అభివృద్ధి చేస్తారట. ఇది కూడా శివకుమార్ మాటే. బజ్రంగ్‌దళ్ నిషేధం హామీతో వెల్లువెత్తిన రగడతో శివకుమార్ క్షణాల మీద మైసూరు చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అక్కడ ఉన్న మారుతికి మొక్కారు. ఆ ఫొటోలు వైరల్ అయ్యేటట్టు జాగ్రత్త పడ్డారు. మైసూరు-బెంగళూరు జాతీయ రహదారిలో 25



ఆంజనేయస్వామి దేవాలయాలు ఉన్నాయి. వీటి గురించి బీజేపీ వాళ్లు అసలు ఎప్పుడైనా పట్టించుకున్నారా అంటూ ఎదురుదాడికి దిగారు, అమ్మవారి సమక్షంలోనే. ఇంకో సరికొత్త రహస్యం కూడా శివకుమార్ బయటపెట్టారు.

అసలు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఆంజనేయస్వామి భక్తకోటిలో ఒకటిగానే ఉందట. కొప్పాల్ దగ్గర (ఇక్కడే అంజనాద్రి మీద ఆంజనేయస్వామి జన్మించాడని నమ్మకం) అంజనాద్రి అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసి ఆయన జన్మస్థలిని కూడా ప్రత్యేక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని శివకుమార్ హామీ ఇచ్చారు. కాస్త ఇబ్బందిగా, వికృతంగా ఉన్నా బజ్రంగ్‌బలిని వారు ఎంత రహస్యంగా ఆరాధిస్తున్నారో ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఇప్పుడు బయట పెడుతుంటే వినక తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రముఖుడు మనీష్ తివారీ చేసిన ప్రకటన ఇలాంటిదే. ఆయన రోజుకు రెండుసార్లు హనుమాన్ చాలీసా పఠిస్తే తప్ప నిద్రపోడట. బీజేపీ కూడా పఠిస్తుంది కానీ, దానికి రాజకీయ కోరికలు కోరుతూ పఠిస్తుందని తివారీ తేల్చారు.

క్రిస్టియన్ అధినాయకత్వం, విదేశీ భావాలు దండిగా ఉండే కింది స్థాయి నాయకత్వంలో ఉన్న పార్టీ అది. పైగా ముస్లిం బుజ్జగింపు ధోరణి అణువణువు నింపుకున్న పార్టీ. హిందువుల మనోభావాల మీద బోలెడు గౌరవం ఉందని అది చాటుకుంటే, అంత పెద్ద అబద్ధాన్ని నమ్మడానికి నిజమైన హిందువులు సిద్ధంగా లేరనే చెప్పాలి. ఆగమేఘాల మీద ఆంజనేయస్వామికి ఇంత వైభవం తెస్తామని చెబుతున్న ఈ పార్టీ మొదట ఇటీవల శోభాయాత్రల మీద జరిగిన ముస్లిం మతోన్మాదుల దాడులను ఒక్కసారైనా ఖండించి ఉంటే దేశ ప్రజలకు కొంచెమైనా నమ్మకం ఉండేది. ★

# అమృతకలశం శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్

## ఈ ఉపనిషత్తుపై తొలి ప్రత్యేక ప్రవచనంలో సామవేదం షణ్ముఖ శర్మ




మే 6న హైదరాబాద్ కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 'శ్రీవేంకటేశ తాపిన్యుపనిషత్ ' తెలుగు గ్రంథాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఇచ్చిన సందేశంలోని అంశాలు

"శ్రీనివాసుడి భక్తుల పాలిటి అమృతకలశం శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్. ఈ అంశం మీద నేను ప్రత్యేకంగా ప్రవచనం చెప్పటం ఇదే మొదటిసారి" అన్నారు ప్రముఖ ప్రవచనకర్త సామవేదం షణ్ముఖశర్మ. ఈ ఉపనిషత్ గురించి మరిన్ని అంశాలను ఆయన కార్యక్రమంలో ఆవిష్కరించారు.

ఇలాంటి ఉపనిషత్ ఒకటి ఉన్నది అన్న విషయం చాలామంది పండితులకు కూడా తెలియదు. కొంత కాలం క్రితం తిరుపతిలో నేను ప్రవచనాలు చెప్పినప్పుడు డాక్టర్ కె.వి.రాఘవా చార్య శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ద్వారా ప్రచురించిన 'శ్రీ వేంకటేశ్వర సాహిత్య సర్వస్వము' అనే బృహత్ గ్రంథాన్ని బహూక రించారు. దీనిని చాలాకాలం క్రితమే తిరుమల తిరుపతి దేవస్థానాల వారు ప్రచురించారు. ఆ గ్రంథం చివర్లో ఈ ఉపనిషత్ గురించి ప్రస్తావన ఉంది. నాటి ప్రవచనాలలో కూడా ఈ ఉపనిషత్ గురించి నేను ఉటంకించి చెప్పాను కూడా. ఆ తరువాత రోజుల్లో నాకు తెలిసిన విషయం ఏమిటంటే ఈ ఉపనిషత్ 1904 లోనే ఉత్తరాదిన దేవనాగరి లిపిలో ప్రచురితమై ఉంది. అధర్వణ వేద మంత్ర రహస్యాలే ఈ గ్రంథం, ఉపాసనకు ఉపకరించే గ్రంథం. అయితే ఈ ఉపనిషత్‌కు తెలుగులో అనువాదం కానీ, వ్యాఖ్య కానీ లేవు.

శ్రీ వేంకటేశ్వరుని ఉపాసనకి సంబంధించిన ఈ తాపిన్యుపనిషత్ గురించి విని, శ్రీనివాసుడి పరమభక్తుడైన పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ విద్యాసాగర రెడ్డి (హైదరాబాద్) దీని సంస్కృత మూలాన్ని సేకరించి, ఎంతో శ్రమ తీసుకొని తెలుగులోకి అనువదింపజేశారు. నన్ను కలిసినప్పుడు ఆయన ఈ ఉపనిషత్ పట్ల ఎంతో ఆరాటం, ఆరాధన వ్యక్తం చేశారు. ఈ గ్రంథాన్ని ఆయన ఎందరో మహా పండితులకు, పీఠాధిపతులకు చూపించి, వారి ఆశీర్వాదంతో ముద్రింపజేశారు. శ్రీవేంకటేశ్వరుడి భక్తులకు ఇది అమృతకలశం.



గుండు వల్లీశ్వర్
సీనియర్ జర్నలిస్ట్

విదేహరాజు జనక మహారాజు ఒక దశలో రాజ్యభారాన్ని తన తమ్ముళ్లకి అప్పగించి, తపో వనాలకి వెళ్లిపోయాడు. అక్కడ సూర్యకిరణాల శక్తిని మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ తపస్సు చేస్తున్న అనేకమంది మునుల మధ్య అపారమైన సూర్య తేజస్సుతో వెలిగిపోతున్న మహర్షి శాఖాయన్యుడు దర్శనమిచ్చారు. జనక మహా రాజు స్తుతితో సంతసించి, ఆయన ఏదైనా వరం కోరుకోమన్నాడు.

"కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యా లనే అరిషడ్వర్గాలకు బానిసైన ఈ శరీరంతో కామోపభోగాలు అనుభవించాలనే కోరిక లేదు. ద్యుమ్న, ప్రద్యుమ్న, ఉగ్రసేన, అంబరీష, ఇంద్రద్యుమ్న తదితర చక్రవర్తులే అన్ని భోగాలనూ వదిలేసి వెళ్లిపోయారు కదా! ఆ భోగాల మీద ఆసక్తి నాకూ లేదు. చీకటి నూతిలో కప్పలా సంసార బంధంలో కొట్టుమిట్టాడు తున్నాను. నన్ను ఈ బంధం నుంచి విముక్తుడిని చేయండి..." అని జనకుడు ప్రార్థించాడు.

ఇందుకు భగవద్భక్తి యోగం తప్ప మరో మార్గం లేదని అంటూ, శాఖాయన్యుడు అపార కరుణతో జనకుడికి బోధించిన భక్తిసాధనా మార్గమే శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్‌లోని సారం.

పూర్వ తాపిన్యుపనిషత్ గురించి శ్రీ షణ్ముఖ శర్మ సమగ్రంగా వివరించారు.

సర్వ సులభుడైన వేంకటేశుడుగా సగుణ బ్రహ్మమై వేంకటాచలంలో ఉన్నాడు. ఏది వైకుంఠమో అదే వేంకటాచలం. శిలారూపంలో దర్శనమిస్తున్న ఆ వేంకటేశుడే, ఆయనను బ్రహ్మ అన్న భావనతో ఉపాసిస్తే జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. ఇప్పుడే ఆయన్ని చూడాలి అన్నంత తపనతో, ఆర్తితో, ఆరాధనతో ఉపాసిస్తే ముక్తి లభిస్తుంది.

పుష్కరిణీ తీరంలో, వక్షస్థలంలో రమా సమే తుడై స్వయం వ్యక్తమైన స్వామి ఇవాళ కూడా మనకి కనుపిస్తున్నాడు. స్కంద, బ్రహ్మాండ, నృసింహ పురాణాలు ఇదే విషయం చెప్పాయి. ఉపాసనతో ఆయన భక్తులకు సర్వ సులభుడు. ఆ ఉపాసనా మంత్రాన్ని జనకుడికి శాఖాయన్య మహర్షి బోధించాడు. ఇక్కడివరకూ పూర్వ తాపిన్యుపనిషత్.

ఉత్తర తాపిన్యుపనిషత్ ఉపాసనా విధానాన్ని వివరిస్తుంది:

మొట్టమొదట 'వేంకటేశ' అన్న మంత్ర శబ్దం వెలువడగానే విన్నవాడు బ్రహ్మ. ఆతరువాత ఆయన విన్న శబ్దం 'శ్రీ'. స్కాంద పురాణం ఏం

చెబుతుందంటే – ఎవరి నోట భక్తిభావంతో ‘శ్రీ వేంకటేశ’ వినబడుతుందో వాళ్లకి దేవతలు నమస్కరిస్తారు. గురూపదేశంతో ఈ మంత్రాన్ని ఉపాసించాలి. ఈ ఉపాసనలో మంత్రం, యంత్రం, తంత్రం ఉన్నాయి. ‘వేంకటేశ’ అంటే పాపాలను దహించేవాడు.

‘శ్రీ’ని రమగా వక్షస్థలంలో ధరించేవాడు కనుక ‘శ్రీనివాసుడు’. వేదవేద్యుడు కనుక ‘గోవింద’.

గురు ముఖతః స్వీకరించిన మంత్రంతో ఉపాసన చేయగా చేయగా స్వామి సాక్షాత్కరిస్తాడు.

అలా మొట్టమొదట బ్రహ్మకి సాక్షాత్కరించినవాడు – వేయి శిరస్సులతో ప్రకాశించే విరాట్ పురుషుడు. ఆ మంత్ర జపం వల్ల బ్రహ్మకి సృష్టి చేసే శక్తి లభించింది. ఈ మంత్ర జపంతోనే – చతుర్భుజాలు, కటివరద శంఖ చక్ర హస్తాలతో పీతాంబరధారియైన వేంకటేశుడిని దర్శించాడు బ్రహ్మ. అలా వ్యక్తమైన స్వామే బ్రహ్మకి ఈ అష్టాక్షరి మంత్రాన్ని ‘శ్రీ వేంకటేశాయ నమః’ ఉపదేశించాడు.

ఉపాసనకి మహా చక్రవిధానాన్ని బోధించాడు. వృత్తాకారంలోని సుదర్శన చక్ర రూపంలో – నాభి స్థానం నుండి ఒక్కో చక్రంలో ఈ మంత్రాక్షరాలు ఎలా ఉంటాయంటే –షడక్షరాల దళాలు, అష్టాక్షర దళాలు, ద్వాదశాక్షర దళాలు, షోడశాక్షర దళాలు, చతుర్వింశాక్షర దళాలు, చివరగా 32 అక్షరాల దళాలు. బ్రహ్మ మొదట తెలుసుకొని వేంకటాచలంలో ఈ ఉపాసన చేశాడు.

ఎలా స్తోత్రం చేయాలో కూడా స్వామి బోధించాడు. ‘ఓం భూర్భువస్సువః ...’ భూనభోంతరాళాలు ఆవరించి ఉన్నవాడు. ఆయనే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు. ఆయనే లక్ష్మి, సరస్వతి, గౌరి. వేదములుగా, వేద శాఖలుగా, ఏకాదశ రుద్రులుగా, ద్వాదశ ఆదిత్యులుగా కనిపించే సర్వదేవతాత్మకుడైన ఆ నారాయణుడే ‘వేంకటేశుడు.’

నారాయణోపనిషత్‌లో మంత్రాలులాగా, ఈ ఉపనిషత్‌లో కూడా మంత్రాలు నిక్షిప్తమై ఉన్నాయి. ఈ తాపిన్యుప నిషత్తుని అధ్యయనం చేసి, ఈ ఉపాసనా విధానాన్ని సాధన చేస్తే, సూర్య, వాయు, చంద్రాదులు కూడా పొందలేని ‘మహోన్నత స్థితి’ని భక్తుడు పొందగలడు.

ఇలా శ్రీ తాపిన్యుపనిషత్ పూర్వ, ఉత్తర భాగాలపై భక్తిరసభరితమైన తొలి ప్రత్యేక ప్రవచనం చేయటమే కాక, ఈ మంత్రోపాసనా విధి ఒక గ్రంథంగా, పండితులందరి అభిప్రాయాలు మరో గ్రంథంగా శ్రోతలకు పరిచయం చేశారు సామవేదం షణ్ముఖశర్మ. వారిని ఈ గ్రంథాల వ్యాఖ్యాతని ముద్రాపకులు పూతలపట్టు అనసూయ, డాక్టర్ విద్యాసాగర రెడ్డి దంపతులు సత్కరించారు.

**(ఈ గ్రంథం ఉచితంగా లభిస్తుంది. ప్రతులకై svtp.anasuya@gmail.comను సంప్రదించగలరు)**

# అవసరం తీరాక ప్రాణాలు ఉండవు

ఖలిస్తాన్ అవశేషాలు అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కొన్ని గాండ్రిపుల రూపంలో వస్తున్నాయి. ఇంకొన్ని ‘అంతుచిక్కని’ హత్యల ఘటనలుగా వెలుగు చూస్తున్నాయి. ఇవి పాకిస్తాన్‌లో ఎక్కువ. ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ అధిపతి పరంజిత్ సింగ్ పంజ్వార్ ఇటీవల పాకిస్తాన్‌లో హత్యకు గురయ్యాడు. ఇదో అంతుచిక్కని హత్య.

పంజ్వార్‌కు మరికొన్ని పేర్లు కూడా ఉన్నాయి. అందులో ఒకటి మాలిక్ సర్దార్ సింగ్. భారతదేశానికి కావలసిన తీవ్రవాదుల జాబితాలో ఇతడి పేరు కూడా ఉంది. మే ఆరో తేదీన ఉదయ వ్యాహ్యాళికి వెళ్లి వస్తుండగా లాహోర్‌లోని జౌహర్ పట్టణంలో ఇతడిని గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. పంజాబ్‌లో ఖలిస్తానీ ఉగ్రవాదుల శైలిలోనే ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనం మీద వచ్చి కాల్చారు. తల మీద కాల్చడంతో ఆసుపత్రిలో చేర్చేలోపునే చనిపోయాడు. ఇంతకీ ఇతడిని చంపిన ప్రదేశానికి పాకిస్తాన్ పోలీసులు మీడియాను అనుమతించ లేదు. భారతదేశానికి బయట ఉగ్రవాద సంస్థల నేతలను ఏరివేతలో భాగంగా జరుగుతున్న వరస హత్యలలో ఇది మూడోది.

దీనికి ముందు ఖలిస్తాన్ లిబరేషన్ ఫోర్స్ నాయకుడు హర్మీత్ సింగ్ అనే హ్యాపీ పీహెచ్‌డీని లాహోర్‌లో 2020లో గుర్తు తెలియని వ్యక్తులు మట్టుపెట్టారు. తనకి తాను హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్‌ను అని చెప్పుకుంటున్న బషీర్ అహ్మద్ పీర్‌ను ఎవరో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రావల్పిండిలో కాల్చి చంపారు. ఈ ఫిబ్రవరిలోనే అల్ బదర్‌కే చెందిన సయిద్ ఖాలిద్ రజాను కూడా కరాచీలో కొందరు కాల్చి చంపారు. ఆ నెలలోనే హత్యకు గురైన సయిద్ అహ్మద్ అహంజర్ అల్ బదర్ ఉగ్రవాద సంస్థ నాయకుడు. ఇతడిని కరాచీలోని సొంత ఇంటి ముందే చంపారు. ఇతడు కశ్మీర్‌లో పుట్టాడు. ఐఎస్ఐఎస్‌లో పనిచేశాడు. మరొక ఖలిస్తాన్ తీవ్రవాది హర్విందర్‌సింగ్ రిండా గత ఏడాది లాహోర్‌లోనే ఒక ఆసుపత్రిలో చనిపోయాడు. ఎందుకూ అంటే మోతాదుకు మించి మందులు ఇవ్వడం వల్ల అని కారణం చెప్పారు. కానీ ఇతడు బతికే ఉన్నాడని, భారత ప్రభుత్వాన్ని గందరగోళంలో పడేయడానికి ఇలాంటి వార్త సృష్టించారన్న వాదన కూడా ఉంది. అలాగే ఈ సంవత్సరం మే నెలలో లాహోర్ కారాగారంలోనే సరబ్‌జిత్ సింగ్ చనిపోయాడు. ఎలా అంటే, సాటి ఖైదీలు కొట్టి చంపారు.



పరంజిత్ సింగ్ పంజ్వార్

ఈ వరస హత్యలు గురించి పంజాబ్ వ్యవహారాల నిపుణుడు మహ్మద్ ఖాలిద్ గమనించదగిన ఒక వాదనను ముందుకు తెచ్చాడు. ‘ఉపయోగించుకున్నంత కాలంలో ఉపయోగించుకుని, ఇక వ్యర్థమని నిర్ధారణ అయిన వ్యక్తులను ఇలా వదిలించుకోవడం (యూజ్ అండ్ త్రో) కోసమే ఇదంతా!’ అన్నాడాయన.

ఇటీవలనే హత్యకు గురైన పంజ్వార్ వయసు 63 సంవత్సరాలు. ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ పంజ్వార్ చీలిక విభాగానికి అధ్యక్షుడు. ఇతడి ప్రత్యేకత ఏమిటంటే, భారతీయ దొంగ కరెన్సీని పట్టుకొచ్చి మత్తుమందుల సరఫరా చేసే వారి ద్వారా చెలామణిలోకి తీసుకువస్తుండేవాడు. ఇటీవలి కాలంలో ఇతడే మత్తుమందుల సరఫరా మొదలు పెట్టి గుల్జార్‌సింగ్ పేరుతో అవన్నీ సాగిస్తున్నాడు. ఈ మధ్య ఇతడి ద్వారా మరొకసారి తీవ్రవాద కార్యకలాపాల వేగాన్ని పెంచాలని ఐఎస్ఐ కొన్ని ప్రయత్నాలు కూడా చేసింది.

పంజ్వార్ కాకుండా ఇంకా చాలా ఖలిస్తాన్ అవశేషాలు పాకిస్తాన్‌లో ఉన్నాయి. లఖ్బీర్ సింగ్ రోడె (భింద్రెన్‌వాలె సమీప బంధువు), వాధ్వాసింగ్, గజేందర్ సింగ్ అక్కడే ఉన్నారు. 1981లో ఇండియన్ ఎయిర్ లైనర్‌ను హైజాక్ చేసి లాహోర్‌కు తీసుకువెళ్లిన కేసులో గజేందర్ ఉన్నాడు. ★

కథ

"నిన్ను తలుచుకొని రోదించ కుండా ఉండటానికి చాలా ప్రయత్నం చేస్తున్నాను. నిన్ను, నా హృదయం నుంచి బయటకు పంపటం చేత కాదని నా ప్రతీ కన్నీటి బిందువు నాకు గుర్తు చేస్తున్నది".

ఆమె... ఆ చీకటి గదిలో బందీగా... ఒంటరిగా...

ఆమె... ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్... అమెరికాలో ఉద్యోగం... ఆరెంకెల జీతం... సౌకర్యవంతమైన జీవితం ఆమె 'కులం'... ఓ అణచబడిన వర్గానిది.. ఆమె మతం... కరుణను బోధించడం కోసం 'శిలువ'ను మోసింది... ప్రేమను పంచి... నమ్మి మోసపోయింది.. భగవంతుడికే తప్ప లేదు వెన్నుపోటు...

అదే ఆ వ్యథ... తన వారే, తనవాడిని... తన మతం కాదని... తన కులం కాదని... హత్య చేశారు.

ఆమె... ఒంటరిగా...

ఆరోజు... ఆమెకు బాగా గుర్తుంది...

పోలీసు స్టేషన్లో... ప్రత్యేక గదిలో... ఆమెనుంచారు. ఆమె భర్తను తన తల్లిదండ్రులు 'హత్య' చేశారు. తన భర్త ఉన్నత విద్యావంతుడు. విదేశంలో తనలాగానే మంచి ఉద్యోగంలో కుదురుకున్నవాడు. గ్రీన్ కార్డు ఉంది. ఆర్థికంగా, సామాజికంగా ఓ స్థాయి ఉన్న వ్యక్తి. తను ఆయనను వివాహం చేసుకోవడం వారికి ఇష్టం లేదు. ఆయన లేకుండా తన తల్లిదండ్రులింటికి వెళ్లడం నాకూ ఇష్టం లేదు. తల్లిదండ్రులు దైవంతో సమానమంటారు కానీ... పిల్లల వ్యక్తిత్వాలను గౌరవించలేని వారిని ఏమనాలి? అందరూ ఇలానే ఉంటారా? అని కొన్ని వందల గొంతులు ఆమెను ప్రశ్నించాయి. 'అంత మందీ ఇంత దారుణంగా ఆలోచిస్తారా' అని ఆమె కూడా లక్షల మందిని ప్రశ్నించింది. 'సమాజంపైన ఉమ్మేసింది...' పబ్లిక్ గానే. పత్రికల వారు, ఎలక్ట్రానిక్ మీడియా వారు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. స్త్రీకి సహాయం చేయడం కోసం వందల కలాలు, వందల చేతులు. వాటిలో ఎన్ని తన వంటి కుమార్తెలకు స్వేచ్ఛనిస్తాయి?

'పోలీసుల రక్షణలో మీకు బాగుందా' ఓ మహిళా విలేకరి ప్రశ్న..

"బాగుందా అంటే...?' ఆమె ప్రశ్న మళ్లీ తనే 'నేను ఘోరంగా నా వారి చేతనే మోసగింపబడ్డాను" అంటూ చేతులతో ముఖం దాచుకొని ఏడ్వసాగింది.

"ఏం జరిగిందో చెప్పగలరా" ఒకతను ప్రశ్నించాడు. అక్కడి దృశ్యాలను కెమెరాలు నిశ్శబ్దంగా చిత్రిస్తున్నాయి. చుట్టూ పోలీసులు మౌనంగా వింటున్నారు.

"నేను మా తల్లిదండ్రులకు రెండో కుమార్తెను, అక్క ఇంగ్లండ్లో తన కుటుంబంతో ఉంది. నేను అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. నా తల్లిదండ్రులు పదవీ విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు. మమ్మల్ని ఎటువంటి ఆంక్షలు లేకుండానే పెంచారు.

సమాజం పట్ల ఓ విశాల దృక్పథాన్ని బోధించారు. కానీ, ఆ బోధనలు కేవలం వారికి అపకారం జరగనంత వరకు... వారి కంఫర్టబుల్ జోన్ కదలనంత వరకేనని తరువాత తెలిసింది." ఆమె గొంతులో దుఃఖపు జీర... ఆగింది.

ఓ మహిళా కానిస్టేబుల్ ఆమెకు టీ అందించగా, తాగి గ్లాస్ క్రింద పెట్టి టీ ఇచ్చిన స్త్రీకి ధన్యవాదాలు తెలిపింది.

"మీ పేరు... పేపర్లో ప్రచురించటం కోసం పోలీసులు ఇప్పటకే ప్రకటించారు. అయినా ఓ లీడ్ కోసం విలేకరి ప్రశ్న.

"ఎందుకు నా పేరు...? ఈ దేశంలో కులం, మతం తెలియటం కోసం పేరు. కానీ, వాటి సహాయంతోనే మనుషులను చంపేస్తుంటే ఇంక పేర్లతో పనేముంది?" అంది ఆమె వేదనగా...

"కావచ్చు... కానీ... జరిగిన సంఘటనకు ఎన్నో రకాల వ్యాఖ్యానాలు... కథలు జతవుతున్నాయి కదా? వాటికి ఏదైనా మీ సమాధానం..." అంది ఓ విలేకరి.

"నేను... మీ వంటి ఆడదాన్నే, నా పేరు ఇప్పటికీ ఎఫ్.ఐ.ఆర్.లో రాశారు. పోలీసులు చెప్పారు. ప్రస్తుత కథ ఎవరికైనా పనికొస్తుందంటారా? లేదా? ఓ రెండు రోజుల కాలక్షేపం బతానికే అంటారా" అన్నది... కాస్త...చిరాకుగా...


ఇంతలో ఆమె న్యాయవాది ఆమె దగ్గరకు వచ్చి కొన్ని కాగితాలపైన సంతకాలు తీసుకున్నాడు. స్టేషన్ ఆఫీసర్ వచ్చి "మిత్రులారా! ఈమె భర్తను... ఈమె తల్లిదండ్రులు కిరాయిగూండాలతో



వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

# రాత్రిలో విత్తు

## భమిడిపాటి గౌరీశంకర్



చంపించేశారు. ప్రస్తుతం ఆమె మా సహాయం అవసరమంటున్నది. ఆమె భయాలు ఆమెవి. ఆమె క్షేమంగా ఆమెరికా వెళ్లిపోవాలనుకుంటున్నది. వీసా, పాస్‌పోర్టు వంటివి ఆమె తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నాయి. వాటిని మీరు తీసుకురావాలి. ఇక్కడ మీకు కూడా లాభం ఉంది". అని ఆగి... బాధితురాలి ముఖంలోకి చూసి... కాస్త ఆగాడు.

'లాభం' అనే మాటకు ఆమె ముఖంలో రంగులు మారటం అతను గమనించాడు. అతనికి తన మాటలలోని భావం అర్థమయింది. కానీ.. ఉద్యోగం చేసిన అలవాటు అంతే.

వారంతా ఆమె తల్లిదండ్రుల ఇంటికి వెళ్లబోయారు కానీ అంతలో వారికో అనుమానం. హంతకుడు దొరికాడు. కోర్టు రిమాండు విధించింది. మరి ఆ తల్లిదండ్రులను...

"దర్యాప్తు చేస్తున్నాం. గృహనిర్బంధంలో ఉంచాము" అన్నాడు స్టేషన్ ఆఫీసర్. 'సరే' అని అందరూ బయలుదేరారు.

బాధితురాలు... ఒంటరిగా మిగిలిపోయింది.

పోలీస్ స్టేషన్ తన దైనందిన కార్యక్రమాల్లో మునిగిపోయింది. ఆమెకు కావలసినవి మహిళా పోలీసు కానిస్టేబుల్స్ సమకూర్చుతున్నారు.

ఇంతలో స్టేషన్ బయట 'మత సంఘాల' వారు గోల చేయటం ఆరంభించారు. "హంతకులను హత్య చేయాలి"

''ఉరితీయండి... లేకుంటే మాకప్ప గించండి ... చంపేస్తాం"

"మా మతం మైనార్టీ కాదు... మెజార్టీనే. మేము ఓట్లు వేయందే ఎవరూ నాయకులు కారు... కాలేరు" అంటూ ప్లకార్డులు చేతబట్టి అరుస్తున్నారు. దగ్గరలోనే స్థానిక ఎన్నికలున్నాయి మరి. దీనినో ట్రంప్ కార్డుగా వాడుకోవాలనేది. వారి అభిమతం"...

బాధితురాలు విషాదంగా నవ్వుకుంది. తను ఇక్కడకు వచ్చి తప్పు చేశానా? అనుకుంది. లేదు... నాకు న్యాయం కావాలి... 'న్యాయం'... ఎలాంటిదై ఉండాలి? మరో ప్రశ్న. హంతకుడు జైలులో

ఉన్నాడు. తనెలాగూ ఉద్యోగరీత్యా అమెరికా వెళ్లిపోతుంది. మరి న్యాయం ఎవరి కోసం? ఎందుకు?

ఆమె ఆలోచనలను తుంచి వేస్తూ, తన కుల నాయకుడు, తన మత పెద్ద వచ్చారు ఆమె దగ్గరకు. "అమ్మా!" కుల పెద్ద అనవసర ఆప్యాయత.

'చెప్పండి' అన్నట్టుగా తను అతని వంక చూసింది

'అమ్మా... పెళ్లి మన కులాచారం ప్రకారం, లేదా మన మతాచారం ప్రకారం చేసుకొని ఉంటే బాగుండేది కదా!' అన్నాడు. ఆమె అతడిని చిరాకుగా, కోపంగా చూసింది.

నిజమే! తను, నాగేశ్వర్ వేరువేరు కులాలకు చెందినవారం, మా మతాలు కూడా వేరు. అందుకే రాజ్యాంగం మాకిచ్చిన హక్కుననుసరించి, ఇద్దరం మేజర్లం కనుక ఆర్యసమాజంలో వారి సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నాం. ఆర్థికంగా ఎవరి సహాయం అవసరంలేనివారం. ఉన్నత విద్యావంతులం. మనసులు ఒక్కటై మనుషులు ఒకటిగా బతకాలనుకోవటం తప్పా..? కాదంటే... రాజ్యాంగాన్ని పట్టపగలు... నడిరోడ్డు మీద దారుణంగా హత్య చేస్తారా? మేము ఏ కులాన్ని, మతాన్ని చిన్నబుచ్చలేదే. ఎవరిచ్చారు వారికి ప్రాణం తీసే హక్కు? అవతలి వారు నన్ను హత్య చేస్తే...! మేమేమి వారిని మోసం చేయలేదే. ఇరువర్గాల వారిని ఒప్పించాం. వారు కూడా అంగీకారం తెలిపినట్లు నటించారు. చివరకు మోసం చేశారు.

నష్టపోయింది ఎవరు?

ఎవరిది పరువు? ఏం మిగిల్చాయి కుల మతాలు? తుఫాన్‌లు, వరదలు, కరవు కాటకాలు వస్తే అందరూ ఒకే దగ్గర తలదాచుకుంటారు కదా! ఆ స్థలం... ఏ మతానికి చెందినది? పుష్పాలు ముడుచుకొనే తలకు మతం ఉంది. మరి పువ్వులదే

"ఆలోచించను. నా అనుభవం నాకు పాఠం. బంగారు వస్తువులు అందరూ ధరిస్తారు. కానీ.. ఆ బంగారానికి మతం లేదు. గాలి, నీరు, అగ్ని, వాయువు, చెట్లు...ఇలా దేనికి కులం, మతం లేవు. వాటికి పరువు హత్యల బాధలేదు. ఇవన్నీ మనకే. ఏది పరువు? ఏది మతం? ఏది కులం? ఎవరు దీనిని నిరంతరం మనకు గుర్తు చేస్తున్నారు... వారి నుంచి దూరంగా వెళ్లాలి. వెళ్తాను ఎంత దూర మయినా...!" అంది. ఆమె మాటల్లో ధృడత్వం...

మతం, కులం? తగలేస్తే... అమ్మో... నాయకుల గతి ఏం కావాలి... దేశం 'విశ్వం' అయితే... వారి ఉనికి...!?


ఆమె నవ్వుకుంది...

సాయింత్రమయింది.. "అమ్మా... రాత్రులు స్త్రీలు ఇక్కడ ఉండకూడదు... ఎక్కడ ఉంటారు? మీ అత్తగారు వాళ్లొచ్చారు. వారింటికి వెళతారా? భయం వద్దు. మీకు తోడుగా పోలీసులు ఉంటారు..." అన్నాడు స్టేషన్ అధికారి.

మళ్లీ తనే...'ప్రెస్ వారొచ్చారు. ఏవో అడుగుతారట. మీరు చదువుకొన్నవారు. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నవారు... జాగ్రత్తగా చెప్పండి..." అన్నాడు.

ఆమె సరేనంది... మొత్తం స్టేషన్ ఖర్చు ఈ రెండు రోజులుగా ఆమె పెట్టుకుంది. అది తన ధర్మమనుకుంది. అన్నట్లు 'ధర్మాని'ది ఏ కులం? ఏ మతం...?

బయట ఓ బండ మీద ఆమె కూర్చుంది. ఇటూ, అటూ ఇద్దరు మహిళా పోలీసులు నిల్చొని ఉన్నారు.




ప్రెస్ వాళ్లు ఆమెను గురించి అడిగారు.

"ఏమీ లేదు. నాది, నాగేశ్వర్‌ది కులాలు, మతాలు వేరువేరు. మేమిద్దరం ఒక దగ్గరే పని చేస్తున్నాం. ఆయన నాకు ఐదేళ్లు సీనియర్. ఒకరినొకరం ఇష్టపడ్డాం. రెండిళ్లలో చెప్పాం. వారు సరేనన్నారు. పెళ్లి చేశారు. కానీ... నాలుగో రోజే..." ఆమె దుఃఖితురాలైంది.అలా ఉండిపోయింది..

క్షణం తరువాత..."నేను ఏడవను. నా ఏడుపు వారికి ఆనందం కాకూడదు. నాకంటూ ఓ లక్ష్యం ఉంది. మా ఇద్దరి ఆస్తిపాస్తులు చట్టరీత్యా నావే. నాకు కులమతాలతో పని లేదు. వాటిని 'స్వార్థం' కోసం వాడుకొనే చోట నేనుండలేను. త్వరలోనే అమెరికా వెళ్ళిపోతాను..." అంది ఆవేశంగా...

"కానీ రేపు మీరు తల్లిగా మారాలనుకొని మరో వివాహం లేదా ఎవరినైనా దత్తత తెచ్చుకొని... పెంచి...పెద్ద చేసి... ఓ తల్లిగా ఆలోచిస్తే..." ఓ మహిళా విలేకరి ప్రశ్న...

"ఆలోచించను. నా అనుభవం నాకు పాఠం. బంగారు వస్తువులు అందరూ ధరిస్తారు. కానీ.. ఆ బంగారానికి మతం లేదు. గాలి, నీరు, అగ్ని, వాయువు, చెట్లు...ఇలా దేనికి కులం, మతం లేవు. వాటికి పరువు హత్యల బాధలేదు. ఇవన్నీ మనకే. ఏది పరువు? ఏది మతం? ఏది కులం? ఎవరు దీనిని నిరంతరం మనకు గుర్తు చేస్తున్నారు... వారి నుంచి దూరంగా వెళ్లాలి. వెళ్తాను ఎంత దూర మయినా...!" అంది. ఆమె మాటల్లో ధృడత్వం...

'నిజమే.. మీకు అన్నీ రకాలుగా ఆలంబన లున్నాయి. ఇవేవి లేని వారి పరిస్థితి ఏమిటి?" మరో విలేకరి ప్రశ్న.

"ఇకనుంచి నా పని అదే. నా జీవితం ఎటు వెళుతుందో నేను చెప్పలేకపోవచ్చు. కానీ, ఎలా వెళ్లాలో నేను మాత్రమే తేల్చుకోగలను. నాకు మీ సహాయం కావాలి. చేయగలరా? అడిగింది. మహిళా విలేకరులంతా ఆమె చేతిలో చేయివేసి హామీ ఇచ్చారు.

"ఓ హిందువు ముస్లింను చంపొచ్చు. ఓ ముస్లిం, హిందువును చంపొచ్చు. కానీ చనిపోయేది మనుషులు మాత్రమే. మతం కాదు, కులం కాదు. ఇదెందుకు జనం గ్రహించరని మీరు సమాజాన్ని ప్రశ్నించండి. ప్లీజ్..." అని బండ మీద నుంచి లేచింది.

ఆ బండకున్న చిన్న రంధ్రం నుంచి ఓ లేత మొక్క సన్నగా, చిన్నగా బయటకు వస్తున్నది. ఓ ప్రెస్ ఫోటో గ్రాఫర్ క్లిక్ మనిపించాడు.

ఇద్దరు పోలీసుల సహాయంతో 'ఆమె' తన ఇంటికి వె...ళు...తు... న్న..ది...

జ్ఞానం కన్నా ఊహ.. చరిత్ర కంటే కల్పన... వాస్తవాల కంటే కలలు.. అనుభవం కంటే ఆశ... మృత్యువు కంటే ప్రేమ శక్తిమంతమయినవి... ★



# మల్ల'యుద్ధ'మా? రాజకీయమా?

**అంతర్జాతీయ కుస్తీ పోటీలలో పాల్గొని దేశానికి పతకాలు సాధించి పెట్టిన, పెట్టాల్సిన విఖ్యాత మల్లయోధులు తమకు తల్లి, తండ్రి లాంటి కుస్తీ సంఘంతోనే కుస్తీ పడుతున్నారు. గత కొన్ని వారాలుగా న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేస్తున్న నిరసన దారి తప్పి రాజకీయంగా మారే ప్రమాదంలో పడింది.**

భారత పురుషుల, మహిళల విభాగాలలో అద్భుత విజయాలతో ఎన్నో పతకాలు అందించడం ద్వారా దేశమువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన ఘనత భారత వస్తాదులు బజరంగ్ పూనియా, వినేశ్ పోగట్, సాక్షి మాలిక్ లాంటి వారికే దక్కుతుంది. అయితే, త్వరలో జరిగే ఆసియా క్రీడల కోసం సన్నద్ధ కావటం పక్కన పెట్టి ఈ మల్లయోధులంతా రోడెక్కారు. నిరసన బాట పట్టారు. భారత కుస్తీ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ పైనే తిరుగుబాటు చేసినంత పని చేశారు.

అసలేం జరిగింది. కుస్తీ సమాఖ్య అధ్యక్షుడితో వస్తాదులు ఎందుకు పోరాడుతున్నారు? అన్న ప్రశ్న సగటు క్రీడాభిమానిలో తలెత్తడం సహజం. కుస్తీ సమాఖ్య అధ్యక్షుడిగా తిరుగులేని అధికారాలు చెలాయిస్తున్న బ్రిజ్ భూషణ్ ఉత్తరప్రదేశ్‌లోని కేసరిగంజ్ నియోజకవర్గం నుంచి దేశంలోని అధికార పార్టీ సభ్యుడిగా లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయనపై ఓ హత్యానేరంతో పాటు మొత్తం 47 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటికే నమోదయ్యాయి. వినేశ్ పోగట్‌తో సహా మొత్తం ఏడుగురు మహిళా వస్తాదులను బ్రిజ్ భూషణ్, ఆయన అనుచరులు, శిక్షకులు లైంగికంగా వేధించినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. కుస్తీ సమాఖ్య అధ్యక్షుడు తమ పట్ల అనుచితంగా ప్రవర్తించేవారని, తమ ఒంటి మీద, ప్రయివేటు భాగాల మీద చేయివేసి మాట్లాడేవారని, వారించడానికి ప్రయత్నిస్తే బెదిరించే వారని ఓ మైనర్ బాలికతో సహా మొత్తం ఏడుగురు వస్తాదులూ గతంలోనే ఫిర్యాదు చేశారు. ఈ విషయాలను కేంద్ర క్రీడల మంత్రితో సహా జాతీయ క్రీడా ప్రముఖులకు తాము గతంలోనే మొరపెట్టుకున్నామని ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకో లేదని బాధిత వస్తాదులు ఆరోపించారు. గత ఏడాదే వస్తాదుల నిరసన ప్రారంభమైనా కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నియమించిన విచారణ కమిటీ పని పూర్తికాకపోదంతో విసిగిపోయి కొద్దిరోజుల క్రితమే న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తిరిగి నిరసన దీక్షలు మొదలుపెట్టారు. అంతటితో ఆగకుండా తమకు న్యాయం చేయాలంటూ సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. మహిళా వస్తాదుల ఫిర్యాదులను ఎందుకు తీసుకోవడం లేదంటూ ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు నిలదీసింది. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కుస్తీ సంఘం అధ్యక్షుడిపై 24గంటల లోగా కేసులు నమోదు చేయాలంటూ ఆదేశించింది. దీంతో మల్లయోధుల నిరసనకు తెర పడుతుందను కుంటే ఇది ఆరంభమే. అంతం కాదన్నట్లుగా పరిస్థితి తయారైంది. ఢిల్లీ పోలీసులు తమ నుంచి వ్యక్తి గతంగా వాంగ్మూలం తీసుకొని కేసులు నమోదు చేయలేదని, బలహీనమైన సెక్షన్ల కింద బ్రిజ్‌భూషణ్‌పై కేసులు పెట్టి వీగిపోయేలే చేసేలా వ్యవహరిస్తు న్నారంటూ బాధిత వస్తాదులు మండిపడుతున్నారు.

మహిళా వస్తాదులు గత ఏడాదే తొలిసారిగా నిరసనకు దిగిన సమయంలో తాను వారితో 12 గంటల పాటు మాట్లాడి ఆరోపణలు శ్రద్ధగా ఆలకించానని కేంద్ర క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్ అంటున్నారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష నేతృత్వంలో ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేశామని, విచారణ సంఘం నివేదిక అందే వరకూ సంయమనం పాటించాలని సూచించామని చెప్పారు. దేశానికి పతకాలు సాధిస్తూ ఖ్యాతి తెస్తున్న వస్తాదులంటే తమకు ఎనలేని గౌరవమని క్రీడా మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్ల కాలంలో కేవలం కుస్తీ క్రీడ కోసమే వివిధ రూపాల్లో 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, నిరసన చేపట్టిన బజ్‌రంగ్ పూనియా కోసం 2 కోట్ల 58 లక్షలు, వినేశ్ పోగట్ కోసం 2 కోట్ల 16 లక్షల రూపాయలు వెచ్చించామని కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ ప్రకటించింది. మరోవైపు, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష మాత్రం సంయమనం పాటించకుండా నిరసన చేపట్టిన వస్తాదులను తప్పు పట్టారు. అంతర్జాతీయంగా భారత పరువు తీస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు.

### బ్రిజ్ భూషణ్ వాదన

ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ మాత్రం తాను నిరపరాధినని, తనకు ఏ పాపం తెలియదని, తాను తప్పు చేసినట్లు తేలితే బహిరంగంగా ఉరికి సిద్ధమంటూ సవాలు విసురు తున్నారు. ఆరోపణలకు భయపడి తాను పదవికి రాజీనామా చేస్తే నిజమేనని అపోహ పడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. మరోవైపు నిరసన చేపట్టిన వస్తాదుల పంచన చేరి రాజకీయ లబ్ధి పొందటానికి దేశంలోని ప్రతిపక్షాలు పార్టీలు పాకులాడు తున్నాయి. అదీ చాలదన్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా, పలు మహిళాసంఘాలు సైతం రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో ఇటు నిరసనకు దిగిన వస్తాదులు, అటు ఆరోపణలు ఎదుర్కొంటున్న కుస్తీ సంఘం అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ ఓ మెట్టు దిగి దేశహితం కోరి రాజీకి రావాలని, ప్రభుత్వం ఈ వివాదానికి తెరదించాలని కుస్తీ అభిమానులు, దేశంలోని కోట్లాదిమంది క్రీడాభిమానులు కోరుకుంటున్నారు. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# స్వలింగ సంపర్కం ఒక మానసిక వ్యాధి

## సంవర్ధినీ న్యాస్ సర్వేలో వైద్యుల వెల్లడి



స్వలింగ వివాహాల చట్టబద్ధత గురించి ఐదుగురు సభ్యుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తున్న సమయంలోనే ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేసే మహిళా విభాగం రాష్ట్ర సేవికా సమితి ఈ సర్వే నిర్వహించింది. సంవర్ధిని న్యాస్ నిర్వహించిన ఈ సర్వే ప్రకారం దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వైద్యులు, వైద్య శాఖలో పనిచేస్తున్నవారు కూడా స్వలింగ సంపర్కం ఒక వికృతిగానే పరిగణించారు. కాబట్టి స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పిస్తే ఈ వికృతి మరింత విస్తరిస్తుందని కూడా వారు హెచ్చరించారు. ఈ సర్వే గురించి పీటీఐ వెల్లడించిన పలు అంశాలు కలవరం కలిగించే రీతిలోనే ఉన్నాయి.

దేశవ్యాప్తంగా ఉన్న 318 వైద్యులు, ఆ రంగ నిపుణులతో సర్వే నిర్వహించారు. ఆధునిక వైద్య విధానాలతో పాటు ఆయుర్వేద వైద్యులు కూడా ఇందులో పాల్గొన్నారు. మొత్తం ఎనిమిది వైద్య విధానాల వారి అభిప్రాయాలుగా వీటిని చెప్పవచ్చు. స్వలింగ సంపర్కం అనేది ఒక వికృతి అని మాత్రమే కాకుండా, స్వలింగ వివాహాల వల్ల లైంగిక వ్యాధుల వ్యాప్తి తథ్యమని కూడా వారంతా ఏకాభిప్రాయంతో ఉన్నారు. కాబట్టి స్వలింగ వివాహాల గురించి ఏ నిర్ణయం తీసుకున్నా అందులో ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలిని సంవర్ధినీ న్యాస్ సూచించింది.

**1. స్వలింగ సంపర్కం ఒక మానసిక వ్యాధి:** ఔను– 60.69%. మాకు తెలియదు– 28.93%

**2. తల్లిదండ్రులుగా ఎలా గుర్తించగలరా?:** గుర్తించలేం– 67.61%. మాకు తెలియదు– 33%


ఎవరు తల్లి, ఎవరు తండ్రి తెలియని స్థితిలో పెంపకానికి తీసుకున్న పిల్లలను సరిగ్గా పెంచలేరని వైద్యుల అభిప్రాయం.

**3. ఇలాంటివి పెళ్లిళ్లు అనలేం:** ఔను–84.27%. చట్టబద్ధత ఇవ్వొచ్చు– 15.4%. మాకు తెలియదు: 3%

**4. ఇలాంటి కేసులు చూశారా:** చూశాం: 23.58% (వారు ఇప్పుడు అందరిలాగే సామాన్య జీవనం గడపగలుగుతున్నారని కూడా పేర్కొన్నారు.) ఎప్పుడూ చూడలేదు: 76.41%

**5. ఈ అంశంపై కోర్టులు జోక్యం చేసుకోవచ్చా?** సరికాదు: 57.23%. కోర్టులే తేల్చాలి– 42.76%

**6. ఈ వివాహాలతో లైంగికపరమైన వ్యాధులు వస్తాయా?** ఔను– 83% సంక్రమించవు– 14%



**ముగింపు**

1. స్వలింగ వివాహాల వల్ల సమాజంలో అస్థిరత నెలకొనే అవకాశం ఉంటుందని ఈ సర్వే ఆధారంగా భావించవచ్చు.

2 వీటితో సంక్రమించే లైంగికవ్యాధులు సమాజంలో ఆందోళన సృష్టించవచ్చు

3.ఇలాంటి మానసిక వ్యాధికి గురైన వారిని కౌన్సెలింగ్‌తో బాగుచేయడం మంచిది.

4. మహిళా భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది సామాజిక జీవనం ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది.

5. సుప్రీంకోర్టు కల్పించుకోవడమంటే హిందు వివాహ చట్టాన్ని వ్యతిరేకించడమే.

**– సుశ్రీ మాధురి మరాఠీ**

**ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంవర్ధిని న్యాస్**

స్వలింగ వివాహం గురించి అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యానికే అప్పజెప్పడం ముదావహం. ఇది ధర్మాసనం గొప్పదనానికి నిదర్శనం. భారతీయ సంస్కృతిలో వివాహానికి ఒక ప్రత్యేకత, విశిష్టత ఉన్నాయి. వివాహం దైవ నిర్ణయం అన్న భావన, అదో పవిత్రమైన బంధం అన్న నమ్మకం ఈనాటికి కల్యాణ మంటపాలు, మంగళతూర్యారావాలు, మంత్రోచ్ఛారణలు, చెప్పకనే చెబుతున్నాయి.

రుగ్వేదంలోని మొదటి మంత్రం "అగ్నిమీళే పురోహిత యజ్ఞస్య దేవమృత్విజమ్ హోతారం రత్నధాతయేమ్!" అగ్నిని స్తుతిస్తున్నది. యజ్ఞాలకు దేవతలను అగ్నితరలించుకుని రావాలని హోతలు ఆమంత్రించడం గమనించదగ్గ విశేషం. అగ్ని సాక్షిగానే వివాహం జరుగుతున్నది ఇప్పటికీ. రుషులు పంచభూతాలను, ప్రత్యేకించి అగ్నిహోత్రుడిని, స్తుతించడం, ప్రశంసించడం, ఆషామాషీ కాదు. అది పరమాత్మ చేతనా శక్తి అని పరమాత్మ కన్నా వేరుకాదని సూచించడమే!




స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించడం గురించి భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో వాదోపవాదాలు సాగుతుండగానే ఉగాండా పెద్ద ముందడుగు వేసింది. ఆ దేశ పార్లమెంట్ మే 2వ తేదీన ఎల్‌జీబీటీఐ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. ఒక్కరు తప్ప మిగిలిన ఎంపీలంతా(మొత్తం 398 మంది) స్వలింగ సంపర్కుల హక్కులు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ చట్టానికి వ్యతిరేకంగానే ఓటు వేశారు. ఈ పార్లమెంట్‌లో జరిగినదానికి మన సృష్టికర్త ఆ దైవం ఎంతో సంతోషిస్తాడు. భవిష్యత్తు చిన్నారుల కోసం ఈ బిల్లుకు నేను పూర్తి మద్దతు ఇస్తానని ఒక ఎంపీ

# కోర్టులు కాదు, సమాజం ఒప్పుకోవాలి



స్త్రీ పురుషుల మధ్య అనుబంధం ప్రవర్ధమానం కావడానికే వివాహమంత్రాలున్నాయి. కన్యాదాన సమయంలో, పురోహితుడు వరుడితో "మాంగల్యం తంతు'లో భాగం తన జీవనహేతువు అయిన వధువును గూడి నూరు శరత్తులు వర్ధిల్లేలా శపథం చేయిస్తాడు.

వివాహం కేవలం శారీరక సుఖం కోసం కాదని మానసిక బంధం ద్వారా ఆత్మానుబంధంగా మారాలని, మంత్రాల సారాంశం. అనురాగంలో భార్యాభర్తలు జీవనయానం చిరకాలం సాగాలని దేవతలు దిగివచ్చి ఆశీర్వదిస్తారన్న విశ్వాసంతో సాగే సామాజిక కార్యక్రమమది.

దాంపత్య ఫలంగా కలిగిన సంతానంతో రెండువంశాల గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. తల్లిదండ్రులు, తమ సంతానం ద్వారా అమృతత్వం పొందుతారు. నిజానికి ఒకే గోత్రం అయినా వివాహం జరపకూడదని శాస్త్రం. ఈ నేపథ్యంలో స్వలింగ వివాహాన్ని చట్టం ఒప్పుకున్నా దానిని సమాజం అంగీకరించకపోతే, తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి. హక్కులే కాదు, బాధ్యతలు ముఖ్యమే! జనవాక్యమే తుది పలుకు.

**– నిరామయ**



# పాశ్చాత్య సంస్కృతిని ఉగాండాలో చెల్లనివ్వం

డేవిడ్ బహాతి వ్యాఖ్యానించారు. ఇక దేశాధ్యక్షుడు యోవెరి మ్యూజీవేని సంతకం చేయవలసి ఉంది. ఎల్‌జీబీటీఐ హక్కుల కల్పన వ్యతిరేక బిల్లును వ్యతిరేకిస్తూ ఉగాండా పార్లమెంట్ స్పీకర్ అన్నెట్ అనీటా అమాంగ్ కీలక వ్యాఖ్య కూడా చేశారు. 'మనం కాపాడుకోవలసిన సంస్కృతి అంటూ ఒకటి ఉంది. పాశ్చాత్య సంస్కృతి ఉగాండాను పాలించదు' అన్నారు. అయితే కొంత వెసులుబాటు మాత్రం వారికి కల్పించారు. స్వలింగ సంపర్కం, అందుకు ప్రేరేపించడం ఈ చట్టం ప్రకారం నేరమవుతాయి. అలాంటి ధోరణి కలిగి ఉండడం మాత్రం నేరం కాదు. ఈ వెసులుబాటు దేశాధ్యక్షుని సూచన మేరకు కల్పించారు. ఒక వ్యక్తిని దేశంలో ఎల్‌జీటీబీక్యూ వర్గంగా గుర్తించడాన్ని నేరంగా పరిగణించాలని ఈ చట్టం చెబుతోంది. నిజానికి ఉగాండాలో గేల మీద, హోమోల మీద భౌతికదాడులు తీవ్రమైనాయి. ఎల్‌జీబీటీక్యూ సమూహాల పట్ల అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల విద్యార్థులను గే సంఘాలలో చేర్చుకోవడం మొదలు పెట్టిన తరువాత మతపెద్దలు, రాజకీయ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో అధికారులు తమ దాడులను తీవ్రం చేయవలసి వచ్చింది. ఈ మధ్యనే ఉగాండా తూర్పు ప్రాంతంలో జింజా అనేచోట ఒక ఉపాధ్యాయుడిని అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థినులను అసహజ లైంగిక కార్యకలాపాలకు ప్రోత్సహిస్తున్నాడని ఆరోపణలు వచ్చాయి. ఈ చట్టం వచ్చిన తరువాత తమ మీద దాడులు మరింత తీవ్రం కావచ్చునని స్వలింగ సంపర్కులు, గేలు భయపడుతున్నారు. చిత్రం ఏమిటంటే, ఈ బిల్లు, ఇందులోని మాటలు అస్పష్టంగా ఉన్నాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వ్యాఖ్యానించడం విశేషం. చాలా ఆఫ్రికా దేశాలు ఇప్పటికే సేమ్‌సెక్స్ మ్యారేజ్‌ను చట్టవ్యతిరేకమని ప్రకటించాయి. అయితే 34 దేశాలు ఇలాంటి వివాహాలను ఇంతవరకు చట్టబద్ధమైనవిగా గుర్తిస్తూ చట్టాలు చేసుకున్నాయి. ★

# కేంద్రం ఏం చెప్పింది?



☞ నవ్‌తేజ్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు స్వలింగ సంపర్కం నేరం కాదని మాత్రమే 2018లో చెప్పింది. అంతే తప్ప, వారి చర్యకు చట్టబద్ధత ఇవ్వలేదు. ఇంకా, స్వలింగ సంపర్కాన్ని నేరం కాదని తీర్పు ఇచ్చినప్పుడు స్వలింగ వివాహాలు జీవితం, ఆత్మ గౌరవాలను నిలబెట్టే ప్రాథమిక హక్కుగా (ఆర్టికల్ 21 కింద) పరిగణించలేదు.

☞ వివాహం సంప్రదాయాల మీద, సాంస్కృతిక విధానాల మీద సామాజిక విలువల మీద ఆధారపడి ఉంటుందని కేంద్రం వాదన. కాబట్టే స్వలింగ వివాహాలను సంప్రదాయక వివాహాలతో పోల్చలేం. సంప్రదాయక వివాహంలో స్త్రీ, పురుషుడు కలసి జీవిస్తూ, సంతానాన్ని కంటారు. ఇది స్వలింగ వివాహాలలో సాధ్యం కాదు.

☞ వివాహానికి సంబంధించి పార్లమెంట్ చట్టాలు, నిబంధనలు రూపొందించింది. అవి స్త్రీపురుషుల వివాహాలను మాత్రమే గుర్తిస్తాయి. స్వలింగ వివాహాల రిజిస్ట్రేషన్ అంటే ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను ఉల్లంఘించడమే.

☞ ఈ వ్యవస్థ నుంచి పక్కకు తప్పుకోవాలంటే అది చట్టంతో జరగాలి. ఆ చట్టాన్ని పార్లమెంట్ చేస్తుంది. సుప్రీంకోర్టుకు ఆ హక్కు లేదు.

☞ ఇప్పుడు దేశంలోని అత్యధికులు స్వలింగ వివాహాలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నప్పటికి కేంద్రం కఠినంగా వ్యవహరించలేకపోవడానికి కారణం అంతర్జాతీయ కట్టుబాట్లు. వ్యక్తుల స్వేచ్ఛను కాపాడే అంశం మీద పలు అంతర్జాతీయ ఒప్పందాల మీద భారత్ కూడా సంతకం చేసింది. ఆ క్రమంలోనే ఇప్పుడు స్వలింగ సంపర్కుల హక్కులను కాపాడాలని మద్దతుదారులు పట్టుపడుతున్నారు. ★



తెలుసుకుందాం

## పార్థసారథి దేవాలయం - చెన్నై



ప్రసిద్ధ వైష్ణవ ఆలయాల్లో ఇదీ ఒకటి. ఇది చెన్నై నగరంలో గల ట్రిప్లికేను (తిరువల్లిక్కేణి)లో ఉంది. ఇది ఎనిమిదవ శతాబ్దానికి చెందినది చరిత్రకారుల అంచనా. పార్థసారథి అంటే పార్థుడి (అర్జునుడు) రథసారథి శ్రీకృష్ణుడు అని అర్థం. సుమతి అనే మహారాజుకి ఇచ్చిన మాట ప్రకారం వేంకటేశ్వర స్వామి పార్థసారథిగా ఇక్కడ వెలిశాడని ప్రతీతి. బ్రహ్మాండ పురాణం ప్రకారం ఈ క్షేత్రానికి తిరువల్లిక్కేణి అని పేరు.

కథ

## తిప్పడి తెలివి



స్రవంతీపురం రాజు నాగవర్మకు తన కోరమీసాలంటే చాలా ఇష్టం.

రకరకాల అత్తర్లు పూస్తూ వాటిని అపురూపంగా చూసుకునేవాడు.

ఆయనకు గడ్డం చేస్తున్న తిప్పడు ఒకరోజు మాటల్లో పడి రాజుగారి మీసాన్ని ఒక పక్క గీసి పారేశాడు.

జరిగిన పొరపాటు గమనించిన తిప్పడు రాజుగారికి ఈ విషయం తెలిస్తే తనకు ఉరిశిక్ష తప్పదని భయపడ్డాడు.

వెంటనే ఒక ఉపాయం ఆలోచించాడు.

రాజుతో గారితో ‘ అయ్యా... ఎంతగొప్ప రాజైనా, చక్రవర్తి అయినా సరే ఏదైనా బలహీనతకు లోనైతే దాన్నుంచి ఒక పట్టాన బయటపడలేడు కదా’ అని అడిగాడు.

తిప్పడి మాటలకు పౌరుషం తెచ్చుకుని రాజు ‘నాకు అలాంటి బలహీనత ఏమీ లేదు.’ అన్నాడు.

‘లేదయ్యా.. మీకు కూడా ఒక బలహీనత ఉంది. అది ఏంటంటే మీకు మీ మీసాలంటే ప్రాణం. అవి లేనిదే మీరు ఒక్క క్షణం కూడా ఉండలేరు. పొరపాటున అవి

## పద్యము

**వినదగు నెవ్వరు సెప్పిన**
**వినినంతనె వేగపడక వివరింపదగున్**
**గని కల్ల నిజము దెలిసిన**
**మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!**

**భావం :** ఓ సుమతీ! ఎవరు చెప్పినా వినాలి. వినగానే తొందరపడక నిదానంగా ఆలోచించాలి. అలా ఆలోచించి సత్యమేదో, అసత్యమేదో తెలుసుకున్న వారే విచక్షణ కలిగినవారు అని భావం.

## శ్లోకము

**షడేతే మమ బాంధవాః**

**సత్యం మాతా పితా జ్ఞానం,**
**ధర్మో భ్రాతా దయా సఖా!**
**శాంతిః పత్నీ క్షమా పుత్రః**
**షడేతే మమ బాంధవాః!!**

**భావం :** సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు, శాంతియే భార్య, క్షమయే కుమారుడు. ఈ ఆరుగురు నా ఆప్తబంధువులు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| పక్షి | సంజ |
| పుస్తకం | పక్కి |
| మూలిక | జతనం |
| యత్నం | మొక్క |
| సంధ్య | పొత్తం |


**జవాబులు :** పక్షి-పక్కి, పుస్తకం-పొత్తం, మూలిక-మొక్క, యత్నం-జతనం, సంధ్య-సంజ.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు



### పాండురంగ్ సదాశివ్ సానే

రచయిత, సామాజిక కార్యకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని పాల్గాడ్ గ్రామంలో డిసెంబర్ 24, 1899న జన్మించారు. ఇతనిని అందరూ సానే గురూజీ అని పిలిచేవారు. 1930లో ఉపాధ్యాయ ఉద్యోగం వదిలేసి మరి శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. ఎప్పుడూ ఖాదీ వస్త్రాలనే ధరించేవాడు. జూన్ 11, 1950న మరణించారు.



తీయించుకున్నారో ఇక పరిస్థితి అంతే' అని సవాలు చేస్తున్నట్టు చెప్పాడు.

రాజు అహం దెబ్బతిన్నది. 'నేను అది ఒప్పుకోను. కావాలంటే నువ్వు నా మీసాలు తీసెయ్యి' అన్నాడాయన.

బతుకు జీవుడా.. అనుకుని తిప్పడు రాజుగారి మీసాలు గొరిగివేశాడు.

ఒకటి, రెండు క్షణాలు గడిచేసరికి తిప్పడన్నట్టు రాజుగారు మీసాలు దువ్వబోయి ఫక్కున నవ్వేశాడు.

తర్వాత ఆయన తిప్పడన్నది అక్షరసత్యం అని అర్థంచేసుకున్నాడు.

వాడికి మెడలోని హారాన్ని బహూకరించాడు. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
2. మేఘలయా రాష్ట్ర రాజధాని ఏది?
3. ప్రపంచ ఫోటోగ్రఫీ డే ఎప్పుడు జరుపుకుంటారు?

జవాబులు : 1. అజయ్ బంగా; 2. షిల్లాంగ్; 3. ఆగస్టు 19.

## మెదడుకు మేత

పిలవకుండానే వచ్చి మురిపిస్తాయి. ఎవరూ దొంగిలించకుండానే మాయమైపోతాయి?

జవాబు : కలలు

## మంచిమాట

ఆశ, భయం, కోపం.. ఈ మూడింటిని త్యజించినవాడే అసలైన స్వతంత్రుడు.




# వారఫలాలు

## 15-21 మే 2023




సింహంభట్ల సుబ్బారావు
6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

కష్టపడినా ఫలితం కనిపించని స్థితి. ఆలోచనలు స్థిరంగా ఉండవు. స్నేహితులతో కొన్ని విషయాలలో విభేదిస్తారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. స్థిరాస్తి వివాదాలు కొంత ఇబ్బంది కలిగిస్తాయి. కాంట్రాక్టులు చేజారతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు లాభాలు ఊరిస్తాయి. ఉద్యోగస్తులకు బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. కళాకారులు, రచయితలకు కొద్దిపాటి గందరగోళం. 16,17 తేదీల్లో శుభవార్తలు. గణేశాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలను అనుకున్న విధంగా పూర్తిచేస్తారు. ఆత్మీయులు మీకు చేదోడుగా నిలుస్తారు. సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. కాంట్రాక్టులు అనుకోని విధంగా దక్కుతాయి. వ్యాపారస్తులకు మరింతగా లాభాలు. కళాకారులు,పారిశ్రామికవేత్తలకు అంచనాలు నిజమయ్యే సమయం. క్రీడాకారులు, రచయితలకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 18,19 తేదీల్లో అనారోగ్యం. రాఘవేంద్రస్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలుంటాయి. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా కొనసాగుతాయి. బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆస్తుల వ్యవహారాలలో చికాకులు. వ్యాపారస్తులకు సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలు మీదపడి ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. 5,16 తేదీల్లో శుభవార్తలు. స్వల్ప ధనలబ్ధి. కీలక నిర్ణయాలు. శివాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొద్దిపాటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సమాజసేవలో పాల్గొంటారు. ఊహించని విధంగా డబ్బు సమకూరి అవసరాలు తీరతాయి. వాహనాలు, భూములు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు ఆశించినవిధంగా ్యలాభాలు. ఉద్యోగస్తులు ఇబ్బందుల నుంచి బయటపడతారు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 17,18 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. సూర్యారాధన మంచిది.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఎంతగా కష్టించినా ఫలితం కనిపించదు. ఆస్తుల వ్యవహారాలలో సోదరుల నుంచి ఒత్తిడులు. ముఖ్యమైన కార్యక్రమాలను వాయిదా వేసుకుంటారు. వ్యాపారులు ఆశించిన లాభాలు రాక నిరాశ చెందుతారు. ఉద్యోగులకు అదనపు పనిభారం ఉండవచ్చు. కళాకారులు, క్రీడాకారులు అవకాశాలు చేజార్చుకుంటారు. 20,21 తేదీల్లో వాహనయోగం. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తిచేస్తారు. ఆత్మీయులతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆదాయం పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారస్తుల విస్తరణ యత్నాలు కలసివస్తాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 17,18 తేదీల్లో ధనవ్యయం. కుటుంబంలో సమస్యలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఏ కార్యక్రమం చేపట్టినా ముందుకు సాగక నిరాశ చెందుతారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారస్తులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతల నుంచి విముక్తి. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులకు లేనిపోని చికాకులు. 15,16 తేదీల్లో ఆహ్వానాలు అందుతాయి. వాహనయోగం. లక్ష్మీనృసింహస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆత్మీయులు మరింత దగ్గరవుతారు. అదనపు ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. కుటుంబంలో శుభకార్యాల గురించి ప్రస్తావిస్తారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ళాకారులు, రాజకీయవేత్తలకు కొత్త అవకాశాలు. సంగీత కళాకారులు, క్రీడాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 16,17 తేదీల్లో దుబారా ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. గాయత్రీ ధ్యానం మంచిది.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొన్ని కార్యక్రమాలను మధ్యలో నిలిపివేస్తారు. కుటుంబసభ్యుల సహకారం కూడా అందక కొంత నిరాశ చెందుతారు. రాబడికి మించిన ఖర్చులు ఎదురై సవాలుగా మారతాయి. ఉద్యోగులు బాధ్యతలతో సతమతమవుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు లేనిపోని సమస్యలు. 19,21 తేదీల్లో కీలక నిర్ణయాలు. ఆప్తుల నుంచి శుభవార్తలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. ఆశయాల సాధనకు మరింత కష్టపడాల్సిన సమయం. విద్యార్థులకు ఒత్తిడులు తప్పకపోవచ్చు. వివాహాది వేడుకలు వాయిదా వేస్తారు. వ్యాపారస్తులకు లాభాలు అంతగా కనిపించవు. ఉద్యోగులు మరిన్ని బ్యాధ్యతలు చేపడతారు. 20,21 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. స్థిరాస్తి వృద్ధి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

కార్యక్రమాలు సజావుగా పూర్తి చేస్తారు. ఆలోచనలు తక్షణం అమలు చేస్తారు. ఆత్మీయుల నుంచి అందిన సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. అదనపు ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆదరణ పెరుగుతుంది. రచయితలు, క్రీడాకారులకు అన్నింటా విజయమే. 15,16 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త విషయాలు తెలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. అదనపు ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. జీవిత భాగస్వామితో వివాదాలు పరిష్కారం. శుభకార్యాలకు ప్రణాళిక రూపొందిస్తారు. వ్యాపారస్తులకు కాస్తఊరటలభిస్తుంది. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు యత్నాలు సఫలం. 18,19తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

# పదరసం-415

## ఆధారాలు

**అడ్డం**

1.బూడిద…భస్మం కప్పిన నిప్పు (3)
2.శకునిలో అక్షరం లోపిస్తే ఒక వారం (2)
5.చైతన్యం…మీ చేతిలోని పత్రిక (3)
7.కొత్త పాలతో తీపి పదార్థం (2)
8. యుద్ధం…(2)
13.ఆహ్వానం..పూజా ప్రక్రియలో…(4)
14. వంకర కత్తి (2)
15. భూమి…. (2)
17. దమయంతి పతి (3)
18 భీష్ముడి తండ్రిని సంబోంధించండి (3)
21. భార్యే…(2)
22. కూర్మం (3)
23. అక్క భర్త (2)
24. పండుకు ముందు దశ (2)
25. మహిళకు మరో పదం (3)
27.శ్రీరాముడిని నది దాటించినవాడు (3)
28. సంవత్సరం (2)

**నిలువు**

1. ఇది ప్రదానమంటారు (3)
2. సాక్ష్యం (3)
4. వేలిముద్ర (3)
5. ఈయన పదవ గ్రహమట (3)
6. అంధకారం (6)
9. వ్యాజ్యం…పిటిషన్ (2)
10. అందమె…., సంతోషం (3)
11 .మాద్రి పెద్ద కుమారుడు (4)
12. కన్ను…(2)
13.గగనం…శూన్యం (3)
14. పెద్ద కుండ (2)
16. నువ్వులు (3)
19. మూడవ తిథి (3)
20. ధనవంతుడైన దిక్పాలకుడు (4)
21. ఈవల కాదు….అటువైపు (3)
23. రేపటి పౌరులు…పిల్లలు (3)
24. శనిదేవుడి వాహనం, వాయసం (2)
26. నూతనమైనది (2)

> **గమనిక:** పదరసం 411లో 'ముస్లిం పర్వం' (నిలువు 20) ఆధారానికి 'రంజాన్' సరైన సమాధానం. పట్టికలోని గళ్లను బట్టి కొందరు పాఠకులు 'రంజాను' అని రాసినా దానిని ఇప్పటికి ఒప్పుగానే పరిగణిస్తున్నాం.

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | 4 | ✠ | 5 | | 6 |
| | ✠ | 7 | | ✠ | | ✠ | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | | ✠ | | ✠ | |
| ✠ | 9 | ✠ | 10 | ✠ | ✠ | 11 | ✠ | 12 | ✠ |
| 13 | | | | ✠ | 14 | | ✠ | 15 | 16 |
| | ✠ | ✠ | | ✠ | 17 | | | ✠ | |
| 18 | 19 | | ✠ | 20 | ✠ | | ✠ | 21 | |
| ✠ | | ✠ | 22 | | | ✠ | 23 | | ✠ |
| 24 | | ✠ | ✠ | | ✠ | ✠ | 25 | | 26 |
| | ✠ | 27 | | | ✠ | 28 | | ✠ | |

**పదరసం – 415**

పేరు : ………………………………………………………………………

చిరునామా:………………………………………………………………………

………………………………………………………………………………

పిన్‌కోడ్ : ……………… మొబైల్ : ……………………………………………

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 మే 29 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 411 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 భ | త్ర | 2 ప | తి | ✠ | 3 ప | 4 రి | ణా | 5 మం |
| 6 ప | ద్మ | ✠ | త | ✠ | 7 శి | ✠ | వా | ✠ | బి |
| ✠ | 8 తా | డ | నీ | ✠ | శు | ✠ | 9 జా | 10 లా | యి |
| 11 గం | ప | ✠ | 12 యు | జు | ర్వే | దం | ✠ | 13 జ | ల్లు |
| ✠ | 14 న | 15 గ | ము | ✠ | త్రి | ✠ | 16 వో | ము | ✠ |
| 17 అ | ✠ | గ్ధ | ✠ | 18 నా | ✠ | 19 ఊ | రు | ✠ | 20 రం |
| 21 వ | ర | ద | ✠ | 22 డా | 23 బా | ✠ | ✠ | 24 పం | జా |
| లో | ✠ | 25 స్వ | ర్గం | ✠ | 26 అ | హ | రి | ✠ | సు |
| 27 క | 28 బి | ర | ✠ | 29 రా | శి | ✠ | ✠ | 30 మో | ✠ |
| ✠ | 31 వి | ము | క్తి | ✠ | 32 క్ష | మా | ర్హ | ము | ✠ |

**విజేతలు:** కె.అరవింద్, కొన్నే ప్రశాంత్, జి.చంద్రము, కె.వి.ఎస్.ఎన్. గణేశ్‌కుమార్, కె.సత్యనారాయణ, జి.వెంకటేశ్వరమ్మ, మత్స్యరాజు విజయలక్ష్మి, కె.సత్య ప్రసాద్, యం.పాండురంగాచారి, టి.రామ లింగయ్య, టి.వెంకాయమ్మ,ముదిగొండ రాజశేఖర్, నేమాన సుభాష్ చంద్రబోస్, కమ్మర లోకేశ్వరచారి, జి.ఆదినారాయణ రెడ్డి, ఆర్.వి.సి.హెచ్. నాగేశ్వరరావు, రాయపెద్ది అప్పాశేష శాస్త్రి, డా. బి. ధన్వంతరి, భూతం పల్లవి, ఆర్.అంజనీ దేవి,

**ఈ వారం విజేత :**

**తప్పెడు రేవతి, యాదగిరిగుట్ట, తెలంగాణ**

అరుణ



# రొటీన్ పోలీస్ డ్రామా

**ప్రముఖ దర్శక నిర్మాత ఈవీవీ సత్యనారాయణ తనయుడు 'అల్లరి' నరేశ్ సినిమా రంగంలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటింది. మొదటి సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న ఆయన ఆ తర్వాత కాస్తంత భిన్నమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నించినా ప్రేక్షకుల ఆమోదం లభించలేదు. దాంతో రొటీన్ రూట్‌లోనే సాగిపోయాడు. అయితే ఈ మధ్యే కాస్తంత వైవిధ్యమైన కథలను, పాత్రలను ఎంపిక చేసుకుని మరోసారి జనాలను మెప్పించే ప్రయత్నంలో పడ్డాడు. అలా చేసిన 'నాంది' సినిమా చక్కని విజయాన్ని సాధించింది. 'మహర్షి'లోని పాత్ర మంచి పేరు తెచ్చిపెట్టింది. కానీ ఇటీవల వచ్చిన 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' మాత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించ లేదు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా 'నాంది' దర్శకుడు విజయ్ కనకమేడలతో కలిసి 'ఉగ్రం' మూవీ చేశాడు. ఈ సినిమా ఈనెల (మే) 5న జనం ముందుకు వచ్చింది.**

'ఉగ్రం' తమ గత చిత్రం 'నాంది' కంటే ఎన్నో రెట్లు ఇంటెన్సిటీతో ఉంటుందని, మేకింగ్ పరంగానూ కూడా భిన్నంగా ఉంటుందని హీరో, డైరెక్టర్ సినిమా విడుదలకు ముందు చెప్పారు. దాంతో సహజంగానే ఈ సినిమాపై కొద్దో గొప్పో అంచనాలు ఏర్పడ్డాయి. అవే ఈ సినిమాకు ప్రతి కూలాంశాలుగా మారాయనిపిస్తోంది. ఎందుకంటే 'ఉగ్రం' కథగా తీసుకుంటే కొత్తదనం ఏమీ లేదు. దానిని తెరకెక్కించడంలోనూ వైవిధ్యం లేదు. ఓ రెగ్యులర్ పోలీస్ డ్రామాను దర్శకుడు విజయ్ 'ఉగ్రం'గా తీశాడు. 'అల్లరి' నరేశ్‌కు ఇది కొత్త పాత్ర కావచ్చు కానీ తెలుగు ప్రేక్షకులకు మాత్రం కొత్త సినిమా కాదు!


కథ గురించి చెప్పుకోవాలంటే... ఇదో సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ స్టోరీ. సహజంగా ఎవరైనా పౌరులు తమకు సమస్య వస్తే పోలీసులను ఆశ్రయిస్తారు. అలాంటిది ఓ పోలీస్‌కే సమస్య వస్తే దానిని అతను ఎలా పరిష్కరించాడన్నదే ఈ సినిమా. శివకుమార్ (నరేశ్) పోలీస్ ట్రైనింగ్‌లో ఉన్న సమయంలోనే వరంగల్‌కు చెందిన అపర్ణ (మిర్నా మీనన్)ను ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. దొంగసారా వ్యాపారులతో సంబంధాలు ఉన్న అపర్ణ తండ్రి నరసింహారెడ్డి పటేల్ (శరత్ లోహితస్వ)కు ఈ పెళ్లి ఇష్టం ఉండదు. ఆ తర్వాత శివ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకునే అమ్మాయిలను ఏడిపిస్తున్న నలుగురిని చావబాది అరెస్ట్ చేస్తాడు. బెయిల్‌పై వచ్చిన వాళ్లు శివ ఇంట్లో లేని సమయంలో వెళ్లి అతని భార్య అపర్ణను అవమానిస్తారు. అది తెలిసి శివ ఆవేశంలో వారిలో ముగ్గురిని ఎన్‌కౌంటర్ చేస్తాడు. ఒకడు తప్పించుకుంటాడు. ఈ సంఘటన జరిగిన కొద్దిసేపటికే శివ భార్య, పాపతో ప్రయాణిస్తుండగా యాక్సిడెంట్ జరిగి, అతను గతాన్ని మరచిపోయి హాస్పిటల్‌లో చేరతాడు. ట్రీట్‌మెంట్ అయిన తర్వాత చూస్తే భార్య, పాప మిస్ అయినట్టు తెలుస్తుంది. వాళ్లను వెతికే క్రమంలో శివ ఎలాంటి అవరోధాలు ఎదుర్కొన్నాడు? అసలు శివ భార్య, పాపను ఎవరు, ఎందుకు కిడ్నాప్ చేశారనేది మిగతా కథ.


దేశంలో నిత్యం వందలాది మంది కిడ్నాప్‌నకు గురౌతున్నారు. వారిలో కొందరు పొరపాటున తప్పిపోతే చాలామందిని అసాంఘికశక్తులు అపహరిస్తున్నాయి. అలా ఓ వర్గం చేసే కిడ్నాప్‌లకు సంబంధించిన కథ ఇది. ఇవాళ మెడికల్ మాఫియా దేశ రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది. ఆ సంస్థలలో జరిగే ప్రయోగాలు గతంలో చట్టబద్ధంగా జరిగితే, ఇప్పుడు అనైతికంగా, చీకటి మాటున సాగుతున్నాయి. అలా కృత్రిమ రక్తం తయారు చేయాలనుకున్న ఓ డ్రగ్ కంపెనీకి సంబంధించిన దాని చుట్టూ ఈ సినిమా సాగింది. ఈ విషయాన్ని దాచిపెట్టి, ఇదో మిస్సింగ్ డ్రామా అని సినిమా విడుదలకు ముందు దర్శక నిర్మాతలు ప్రచారం చేయడంతో, ప్రేక్షకుల అదే భావనతో థియేటర్‌కు వస్తారు. కానీ మిస్ అయిన భార్య, పిల్లలను హీరో కనిపెట్టడానికి చేసే ప్రయత్నాలలో కొత్తదనం లేక డీలా పడతారు. పైగా హీరోకు అతని కుటుంబసభ్యులతో ఉండే అనుబంధాన్ని కూడా ఆకట్టుకునేలా దర్శకుడు తెరకెక్కించ లేకపోయాడు. దాంతో అక్కడ సెంటిమెంట్ పండలేదు. హీరో ప్రాణాలకు తెగించి, వారిని కాపాడినా కాస్తంత అతిగా అనిపించింది. నరేశ్ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా నటించడం తప్పితే, కొత్తదనం ఏమీ లేదు. పైగా 'ఉగ్రం' అనే టైటిల్‌కు జెస్టిఫికేషన్ అన్నట్టుగా ఓవర్ డోస్‌లో యాక్షన్ సీన్స్ పెట్టేశారు. హీరో గతాన్ని మర్చిపోవడం, వైద్యుల పర్యవేక్షణలో ఉండగానే మిస్ అయిన తన భార్య, పాపను కనుక్కోవడానికి అతగాడు ప్రయత్నించడం...ఇవన్నీ నాటకీయంగా ఉన్నాయి. నకిలీ హిజ్రాలను రంగంలోకి దించి, వారిని అడ్డం పెట్టుకుని హీరో అసలైన హిజ్రాల కష్టాలను గురించి క్లాస్ పీకడాన్ని భరించడం కష్టమే. ఈ సింపుల్ స్టోరీని ఇంత కాంప్లికేటెడ్‌గా దర్శకుడు ఎందుకు మలిచాడో అర్థం కాదు.


నటీనటుల విషయానికి వస్తే... నరేశ్ తన పాత్రకు చక్కని న్యాయం చేకూర్చాడు. కానీ అతని బాడీ లాంగ్వేజ్ మాత్రం పోలీస్ పాత్రకు అంతగా నప్పలేదు. దానికి తోడు డైలాగ్స్‌ను మరీ లౌడ్‌గా చెప్పాడు. దాంతో ప్రేక్షకులు చికాకు పడే ఆస్కారం ఉంది. మలయాళ నటి మిర్నా మీనన్ చక్కటి హావభావాలు పలికించింది. వారి కుమార్తెగా బేబీ ఊహ చక్కగా సెట్ అయ్యింది. మిగతా పాత్రధారులపై దర్శకుడు తగినంత శ్రద్ధ పెట్టలేదనిపిస్తోంది. మరీ ముఖ్యంగా శ్రీకాంత్ అయ్యంగార్ పాత్రను పేలవంగా మలిచాడు. ప్రతినాయకుడి రంగ ప్రవేశం ఆలస్యంగా జరిగింది. అప్పటి వరకూ కథ రకరకాల మలుపులు తిరిగి ఠక్కున ఒకచోట స్ట్రక్ అయిపోయినట్టయ్యింది. డాక్టర్‌గా ఇంద్రజ పాత్ర ఎఫెక్టివ్‌గా లేదు. శత్రును, శరత్ లోహితస్వను పెద ఉపయోగించుకోల సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ, శ్రీచరణ్ పాకాల రీ-రికార్డింగ్ చెప్పుకోదగ్గవిగా ఉన్నాయి. అబ్బూరి రవి సంభాషణలూ అంత గొప్పగా లేవు. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీసినా, అది సరైన పంథాలో సాగకపోవడంతో ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టినట్టయ్యింది. వైవిధ్యమైన కథలను ఎంపిక చేసుకోవడమే కాదు... వాటిని ఆసక్తికరంగా మలిచేలా చూసుకోవడం కూడా నరేశ్ బాధ్యతే! అది ఇందులో కనిపించలేదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు












వెల : ₹.220/- | వెల : ₹.200/- | వెల : ₹.390/- | వెల : ₹.300/- | వెల : ₹.200/-



















వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.250/- | వెల : ₹.250/-




వెల : ₹.599/- | వెల : ₹.695/- | వెల :₹.799/- | వెల : ₹.799/- | వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ – 2, దూరవాణి : 63035 41244

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 30

Estd : 1997



# G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

*AUTONOMOUS*

SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E

Shaikpet, Hyderabad - 500 104.
Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in

COURSES OFFERED

## B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

## M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

CHAIRMAN
**P. Subba Reddy**

TREASURER
**G. Raghava Reddy**

PRINCIPAL
**Dr. K. Ramesh Reddy**